# మనం

జనం కోసం అక్షర యజ్ఞం..

హైదరాబాద్ - శుక్రవారం 18 ఏప్రిల్ 2025 | సంపుటి: 9 | సంచిక: 111 | పేజీలు:12 | వెల రూ.5

HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM | GUNTUR | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA


## ఇక్రిసాట్‌లో చిరుత సంచారం



## జేఈఈ సెషన్-2 ఫైనల్ కీ విడుదల




2

### సోనియా గాంధీ, రాహుల్‌పై చార్జ్‌షీట్‌కు నిరసన...

# ఈడీ కార్యాలయం వద్ద కాంగ్రెస్ భారీ ధర్నా




## మోడీకి, ఈడీకి వ్యతిరేకంగా నినాదాలు, ప్లకార్డుల ప్రదర్శన

- స్వాతంత్రం తెచ్చిన కాంగ్రెస్ నేతలపై అక్రమ కేసులా ?
- గుజరాత్ ఎన్నికల్లో ఓటమి భయంతోనే కేసులు: మీనాక్షి నజరాజన్
- కులగణనను అడ్డుకోవడానికే: డిప్యూటీ సీఎం భట్టి
- వైఫల్యాల నుంచి దృష్టి మళ్లించేందుకే: మంత్రి శ్రీధర్‌బాబు

హైదరాబాద్, మనం బ్యూరో: నేషనల్ హెరాల్డ్ కేసులో ఏఐసీసీ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ పేర్లను చార్జ్‌షీట్‌లో చేర్చడాన్ని నిరసిస్తూ ఏఐసీసీ పిలుపు మేరకు కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు భారీ ధర్నా నిర్వహించారు. గురువారం ఉదయం బషీర్‌బాగ్‌లోని ఈడీ కార్యాలయం వద్ద ఆందోళనకు దిగారు. పీసీసీ అధ్యక్షుడు మహేశ్ గౌడ్ నేతృత్వంలో జరిగిన ఈ నిరసన కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్, కార్యదర్శి విశ్వనాథన్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు, కొండా సురేఖ, దామోదర రాజనర్సింహ్మాతో పాటు పలువురు ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ కార్యకర్తలు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి, ఈడీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. నేషనల్ హెరాల్డ్ పేరుతో బీజేపీ ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందంటూ రాసిన బ్యానర్లు, ప్లకార్డులు ప్రదర్శించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ మాట్లాడుతూ ...మిగతా 2లో

### పాపాలు కడిగేసుకునేందుకే మాపై బురద

కేంద్రంలోని బీజేపీ సర్కారు తమ సొంత పాపాలను కడిగేసుకునేందుకు కాంగ్రెస్ నేతలను లక్ష్యంగా చేసుకుని బురద జల్లుతోందని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆరోపించారు. ...మిగతా 9లో





# రూ.1000 కోట్లతో 'మారెబెనీ'



## జపాన్ పర్యటనలో సీఎం రేవంత్ బృందం తొలి రోజే కీలక ఒప్పందం

### రాష్ట్రంలో వ్యాపార దిగ్గజం మారుబెనీ కంపెనీ పెట్టుబడులు

### 30 వేల మందికి ఉపాధి అవకాశాలు : సీఎం రేవంత్

హైదరాబాద్, మనం బ్యూరో: సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ రైజింగ్ బృందం జపాన్ పర్యటనలో తొలి రోజే కీలకమైన పెట్టుబడుల ఒప్పందం కుదిరింది. గురువారం జపాన్‌కు చెందిన వ్యాపార దిగ్గజం మారుబెనీ కంపెనీ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చింది. హైదరాబాద్ ఫ్యూచర్ సిటీలో నెక్స్ట్ జనరేషన్ ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటు చేసేందుకు సంసిద్ధత తెలిపింది. టోక్యోలో ఆ కంపెనీ ప్రతినిధులు సీఎం రేవంత్ రెడ్డిని కలుసుకున్నారు. ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటుకు సంబంధించిన ప్రతిపాదనలు, పెట్టుబడులపై చర్చించారు. దాదాపు రూ.1000 కోట్ల ప్రారంభ పెట్టుబడితో మారెబెనీ కంపెనీ ఈ ప్రాజెక్టును చేపట్టనుంది. దశల వారీగా ఫ్యూచర్ సిటీలో 600 ఎకరాల్లో ప్రపంచ స్థాయి, నెక్స్ట్ జనరేషన్ ఇండస్ట్రియల్ పార్కును అభివృద్ధి చేసేందుకు ప్రతిపాదనలు తయారు చేసుకుంది. అందుకు సంబంధించిన లెటర్ ఆఫ్ ఇండెంట్‌పై ముఖ్యమంత్రి సమక్షంలో ప్రభుత్వ అధికారులు, ఆ కంపెనీ ప్రతినిధులు సంతకాలు చేశారు. జపాన్ కంపెనీలతో పాటు ఇతర మల్టీ నేషనల్ కంపెనీలు హైదరాబాద్‌ల తమ తయారీ ప్లాంట్లను ఏర్పాటు చేసేందుకు వీలుగా ఈ ఇండస్ట్రియల్ పార్కును ఏర్పాటు చేస్తారు. దీంతో ...మిగతా 2లో

### 'సోని'ని సందర్శించిన రేవంత్ బృందం

యానిమేషన్, గేమింగ్ రంగాల్లో అవకాశాలు, అనుకూలతలపై చర్చ



2

# వక్ఫ్ ఆదాయం పేద ముస్లింలకు....

### ఆ బోర్డు ఆస్తులన్నింటినీ డిజిటలైజేషన్ చేస్తాం: కిషన్ రెడ్డి



హైదరాబాద్,మనం బ్యూరో: వక్ఫ్ బోర్డు ద్వారా వచ్చే ఆదాయంలో లాభాన్ని పేద ముస్లింలకు పంచుతామని కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్ రెడ్డి తెలిపారు. ప్రధాని మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ బోర్డు ఆస్తులన్నింటినీ డిజిటలైజేషన్ చేస్తుందని వెల్లడించారు. గురువారం నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా ప్రతినిధుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వ క్ఫ్ బోర్డుకు సంబంధించి దేశవ్యాప్తంగా ...మిగతా 2లో

# నిధుల సమీకరణ వేటలో సీఎం రేవంత్ బృందం

- జపాన్ ఇంటర్నేషనల్ కో-ఆపరేషన్ ఏజెన్సీ యాజమాన్యంతో భేటీ
- తెలంగాణలో పెట్టుబడిదారులను ఆకర్శించే ప్రణాళికపై చర్చ
- మెట్రో రైల్, మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టుకు రుణం ఇవ్వాలని విజ్ఞప్తి
- తెలంగాణతో ఎన్నో ఏళ్ల అనుబంధం: జైకా షోహెయ్

హైదరాబాద్,మనం బ్యూరో: జపాన్‌లో పర్యటిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం గురువారం జపాన్ ఇంటరే్నషనల్ కో-ఆపరేషన్ ఏజెన్సీ (జైకా) ఉన్నత స్థాయి యాజమాన్యంతో ...మిగతా 2లో



# మద్యానికి రెక్కలు

### పెరగనున్న లిక్కర్ ధరలు!

ఇప్పటికే బీర్ల ధరలను పెంచిన ప్రభుత్వం

ఫుల్ బాటిల్‌పై కనీసం రూ. 50 పెంపు



2

# 'టైమ్'లో లేని భారత్

### 'టైమ్' ప్రభావశీలుర జాబితాలో ట్రంప్, యూనస్.. భారతీయులకు దక్కని చోటు



న్యూయార్క్, ఏప్రిల్ 17: ఈ ఏడాది టైమ్ అత్యంత ప్రభావశీలుర జాబితాలో భారత్ నుంచి ఏ ఒక్కరికీ చోటు దక్కకపోవడం గమనార్హం. తాము ఎంచుకున్న మార్గంలో నలుగురికీ మార్గనిర్దేశనం చేస్తూ సమాజానికి ఆదర్శంగా నిలుస్తుంటారు కొంతమంది వ్యక్తులు. ప్రపంచవ్యాప్తంగా అలాంటి ప్రభావశీలురను గుర్తించి జాబితా రూపొందిస్తుంది ప్రముఖ మ్యాగజైన్ 'టైమ్'. ఈ ఏడాది కూడా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్, బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వ సారథి మహమ్మద్ యూనస్ వంటి ప్రముఖులను ప్రభావవంతమైన వ్యక్తులుగా ప్రకటించింది. అయితే, ఈ సారి జాబితాలో భారత్కు చెందిన ఏ ఒక్కరికీ చోటు దక్కకపోవడం ఆశ్చర్యకరంగా మారింది.

2025 సంవత్సరానికి గానూ అత్యంత ప్రభావవంతమైన 100 మంది వ్యక్తుల జాబితాను టైమ్ తాజాగా వెల్లడించింది. లీడర్స్, ఐకాన్స్, టైటాన్స్, ఆర్టిస్ట్స్, ఇన్నోవేటర్స్ ఇలా పలు కేటగిరీలుగా విభజించి ...మిగతా 2లో




# రేవంత్ ప్రభుత్వాన్ని మేమెందుకు పడగొడ్తాం

- బంగ్లాదేశ్ తరహాలో ప్రజలే పడగొడతారు
- నియంతలకు గుణపాఠం చెప్పిన చరిత్ర తెలంగాణది
- ప్రజలు..నీ పాలన గురించి ఏమనుకుంటుండ్రో? తెలుసుకో: కేటీఆర్ ద్వజం

హైదరాబాద్, మనం ప్రతినిధి: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని తాము కూల్చాల్సిన అవసరం లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. బంగ్లాదేశ్ తరహాలోనే ప్రజలే స్వయంగా రోడ్లపైకి వచ్చి ఈ ప్రభుత్వాన్ని గద్దె దింపుతారని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఎందరో నియంతలకు ప్రజలు తగిన గుణపాఠం చెప్పారని ఆయన గుర్తు చేశారు. సుప్రీంకోర్టు ...మిగతా 2లో

### పోలీసులు ప్రైవేట్ సైన్యంలా పనిజేస్తుండ్రు?

పోలీసులు ఊచలు లెక్కిస్తరు? జాగ్రత్త వహించాల్సి వస్తుంది

రేవంత్ మూలంగా సీఎస్, అధికారులు బలవుతుండ్రు?

ఇతర అధికారులు జాగ్రత్తగా ఉండాలే: కేటీఆర్ మండిపాటు

హైదరాబాద్, మనం ప్రతినిధి: సీఎం రేవంత్ రెడ్డిపై.. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోసారి విమర్శలు గుప్పించారు. ముఖ్యమంత్రి కారణంగా చీఫ్ సెక్రటరీ, ఇతర ...మిగతా 2లో

# రాష్ట్రపతికి గడువు

### స్పందించిన ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్

ఢిల్లీ, ఏప్రిల్ 17: రాష్ట్రపతికి ఇటీవల సుప్రీం గడువు విధించిన నేపథ్యంలో ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ స్పందించారు. శాసనసభలు ఆమోదించిన బిల్లులపై రాష్ట్రపతికి గడువు విధిస్తూ ఇటీవల సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు చర్చనీయాంశమైన సంగతి తెలిసిందే. దీనిపై తాజాగా ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ స్పందించారు. న్యాయస్థానాలు రాష్ట్రపతికి ఆదేశాలు ఇచ్చే పరిస్థితి ఉండకూడదని వ్యాఖ్యానించారు.



శాసనసభలు ఒకటికి రెండు సార్లు ఆమోదించిన బిల్లులను గవర్నర్లు ఆమోదం తెలపకుండా కాలయాపన చేయడం, రాష్ట్రపతి పరిశీలనలో ఉన్నవీ తీవ్ర జాప్యానికి గురికావడంపై ఇటీవల సుప్రీంకోర్టు సంచలన నిర్ణయం తీసుకుంది. గతంలో ఎన్నడూ లేనివిధంగా ఈ అంశంలో గవర్నర్‌తో పాటు రాష్ట్రపతికీ గడువు విధించింది. గరిష్ఠంగా మూడు నెలల్లోగా ఆ బిల్లులను ఆమోదించడమో, తిప్పి పంపించడమో చేయాలని నిర్దేశించింది. కేసు విచారణ సందర్భంగా కేంద్ర హోంశాఖ సూచించిన 3 నెలల వ్యవధిని.. పరిశీలన నిమిత్తం గవర్నర్లు పంపించిన రాష్ట్రాల బిల్లులపై రాష్ట్రపతి నిర్ణయం తీసుకోవడానికి గడువుగా విధించడం సముచితమని భావించినట్లు ధర్మాసనం తెలిపింది.

# చైనాపై 245 శాతానికి సుంకాలు

### ముదురుతున్న వాణిజ్య వైరం



వాషింగ్టన్, ఏప్రిల్ 17: ప్రపంచంలోని రెండు అతి పెద్ద ఆర్థిక వ్యవస్థల మధ్య వాణిజ్య యుద్ధం తారస్థాయికి చేరింది. చైనా ఎగుమతులపై ఏకంగా 245 శాతం సుంకాలను అమెరికా విధించింది. అమెరికాకు చెందిన బోయింగ్ కంపెనీ విమానాల ఆర్డర్లను తీసుకోవద్దని తమ కంపెనీలను చైనా ఆదేశించడంతోపాటు కీలకమైన ఖనిజాల ఎగుమతిని ...మిగతా 2లో

# వక్ఫ్ చట్టం చట్టబద్ధతపై విచారణ..

### వారం గడువు కోరిన కేంద్రం



ఢిల్లీ, ఏప్రిల్ 17: వక్ఫ్ (సవరణ) చట్టం-2025 రాజ్యాంగబద్ధతను సవాలు చేస్తూ దాఖలైన 72 పిటిషన్లపై సుప్రీం కోర్టులో విచారణ జరిగింది. ఈ సందర్భంగా వక్ఫ్‌పై సమాధానం ఇచ్చేందుకు కేంద్రం వారం గడువు కోరగా.. న్యాయస్థానం అందుకు అంగీకరించింది. తదుపరి విచారణ వరకు వక్ఫ్ ఆస్తులను డీనోటీఫై చేయబోమని కేంద్రం తెలిపింది. అయితే, అప్పటివరకు వక్ఫ్ కౌన్సిల్లో ముస్లిమేతరులను సభ్యులుగా నియమించవద్దని సుప్రీం కోర్టు స్పష్టం చేసింది. తదుపరి విచారణను సుప్రీంకోర్టు మే 5కు వాయిదా వేసింది. ఇవే పిటిషన్లపై బుధవారం సుప్రీంకోర్టులో వాదనలు జరిగాయి. ఈ సందర్భంగా వక్ఫ్‌పై న్యాయస్థానాలు ప్రకటించిన ఆస్తులను ప్రస్తుతానికి ...మిగతా 2లో

# ఈడీ కార్యాలయం వద్ద కాంగ్రెస్ భారీ ధర్నా

(మొదటి పేజీ తరువాయి)

పార్లమెంట్ సాక్షిగా గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీని ఓడిస్తామని రాహుల్ గాంధీ మోడీకి సవాల్ విసిరారనీ, అందుకే నేషనల్ హెరాల్డ్ పేరుతో మోడీ సోనియా గాంధీ, రాహుల్ గాంధీపై ఈడీతో చార్జ్‌షీట్ నమోదు చేయించారని విమర్శించారు. అప్పటి నుండే నోటీసు ఇస్తూ మోడీ ప్రభుత్వం కక్ష రాజకీయాలకు పాల్పడు తోందన్నారు. పేద ప్రజల పక్షాన కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీస్తే ఈడీ కేసులు, విచారణ పేరుతో వేధింపులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. దేశంలోనే తెలంగాణ రాష్ట్రంలో కులగణన, ఎస్సీ వర్గీకరణ చేసిందనీ, ఇదే దేశం మొత్తం జరగాలని రాహుల్ గాంధీ కోరుతున్నారని పేర్కొన్నారు. నేషనల్ హెరాల్డ్ కేసులో డబ్బు లావాదేవీలే జరగలేదనీ అలాంటప్పుడు మనీ ల్యాండరింగ్ ఎలా జరుగుతుందని ప్రశ్నించారు. నేషనల్ హెరాల్డ్ అనేది లాభాపేక్ష లేని సంస్థ అనీ, ఆర్థిక లావాదేవీలు జరుపవద్దని సంస్థ బైలాస్‌లోనే ఉందని స్పష్టం చేశారు.

**దేశంలో కులగణనను అడ్డుకోవడానికే : డిప్యూటీ సీఎం భట్టి**

దేశంలో కులగణనను అడ్డుకోవడానికే సోనియా గాంధీ, రాహుల్‌పై కేంద్ర ప్రభుత్వ అక్రమ కేసులు బనాయిస్తున్నదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క విమర్శించారు. రాహుల్‌ను చూసి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం భయపడుతున్నదని వ్యాఖ్యానించారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవడానికి ప్రజలు కాంగ్రెస్‌ను గెలిపించుకుంటారనీ, దేశం కోసం త్యాగాలు చేసిన గాంధీ కుటుంబానికి దేశ ప్రజలు అండగా ఉంటారని స్పష్టం చేశారు. తెలంగాణలో జరిగిన కుల సర్వే దేశవ్యాప్తంగా చేయాలంటే ప్రధాని మోడీ సన్నిహితులైన అంబానీ, ఆదానీలకు దోచి పెడుతున్న దేశ సంపద, వనరులు ఇక ముందు అణగారిన వర్గాలకు చెందిన దేశ ప్రజలందరికీ పంచాల్సి వస్తుందేమోనన్న భయంతో బీజేపీ దేశంలో కులగణనను అడ్డుకోవడానికి అక్రమ కేసులు పెట్టారని విమర్శించారు. నేషనల్ హెరాల్డ్ పత్రికలో పనిచేస్తున్న వారికి జీతాలు ఇవ్వాలనీ, కరెంటు బిల్లులు కట్టాలని రూపాయిరూపాయి పోగేసి చందాలు వేసుకుని ఇస్తే కేసులు పెట్టడం న్యాయమా ? అని ప్రశ్నించారు. జర్నలిస్టులకు అండగా నిలబడ్డ కాంగ్రెస్ అగ్రనేతలపై ఈడీ పెట్టిన అక్రమ కేసులను కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మనోధైర్యంతో ఎదుర్కొని తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు.





**వైఫల్యాల నుంచి దృష్టి మళ్లించేందుకే : మంత్రి శ్రీధర్‌బాబు**

తమ వైఫల్యాల నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకే బీజేపీ కక్షపూరిత రాజకీయాలకు పాల్పడుతోందని మంత్రి శ్రీధర్‌బాబు ఆరోపించారు. 12 ఏళ్ల కిందటి కేసును ఇప్పుడు తెరపైకి తీసుకురావడమేంటని ప్రశ్నించారు. దేశంలో ప్రజలు ఎదుర్కొంటున్న ధరల పెరుగుదల, తగ్గుతున్న రూపాయి విలువ, నిరుద్యోగం తదితర సమస్యలపై నిలదీస్తున్నందుకే కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలను బీజేపీ టార్గెట్ చేసిందని ఆరోపించారు. స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను ఫణంగా పెట్టిన గాంధీ కుటుంబంపై రాజకీయ దురుద్దేశంతోనే తప్పుడు కేసులు పెట్టారనీ, పార్టీ ఆత్మ స్థైర్యం దెబ్బతినేలా రాజకీయ ప్రతీకార చర్యలకు పాల్పడుతున్నారని విమర్శించారు.

## వక్ఫ్ చట్టం చట్టబద్ధతపై విచారణ..

(మొదటి పేజీ తరువాయి)

వక్ఫ్ జాబితా నుంచి తొలగించకూడదని కేంద్ర ప్రభుత్వానికి సుప్రీంకోర్టు ప్రతిపాదించింది. వక్ఫ్ బోర్డులు, కేంద్ర వక్ఫ్ మండలిలో.. ఎక్స్-అఫీషియో సభ్యులు మినహా మిగతా సభ్యులంతా కచ్చితంగా ముస్లింలే అయ్యుండాలనీ సూచించింది. మతంతో సంబంధం లేకుండా ఎక్స్-అఫీషియో సభ్యులను నియమించొచ్చని పేర్కొంది. ఈ మేరకు వక్ఫ్(సవరణ) చట్టంలోని కొన్ని కీలక నిబంధనలపై స్టే విధించేందుకు ప్రతిపాదనలు చేసింది.

## జేఈఈ సెషన్-2 ఫైనల్ కీ విడుదల

**ఢిల్లీ, ఏప్రిల్ 17:** జేఈఈ మెయిన్ సెషన్ 2 ఫైనల్ 'కీ'ని ఎన్టీఏ విడుదల చేసింది. ఈ మేరకు ఫైనల్ 'కీ'ని https://jeemain.nta.nic.in/ లో అందుబాటులో ఉంచినట్లు జాతీయ పరీక్షల సంస్థ (ఎన్‌టీఏ) ప్రకటించింది. రెండో విడత పరీక్షలను ఏప్రిల్ 2 నుంచి 9 వరకు ఎన్టీఏ నిర్వహించిన సంగతి తెలిసిందే. గత జనవరి, ఇటీవల జరిగిన రెండు విడతల పరీక్షల్లోని ఉత్తమ స్కోర్‌ను పరిగణనలోకి తీసుకొని ర్యాంకులు కేటాయిస్తారు. అయితే, జేఈఈ-మెయిన్ పరీక్ష సమాధానాల్లో పలు తప్పిదాలు ఉన్నాయని ఫిర్యాదులు వస్తుండడంపై ఇటీవల స్పందించిన ఎన్‌టీఏ. తుది 'కీ' వచ్చేవరకు విద్యార్థులు వేచి చూడాలని సూచించింది. తుది 'కీ' మాత్రమే స్కోరును నిర్ణయిస్తుందని, ప్రాథమిక 'కీ'ల ఆధారంగా విద్యార్థులు ఓ నిర్ణయానికి రాకూడదని తెలిపింది.

## మద్యానికి రెక్కలు

**హైదరాబాద్,** మనం ప్రతినిధి: తెలంగాణలో మందుబాబులు మరో చేదు వార్త వినక తప్పదు మరి. ఇది వారికి బ్యాడ్ న్యూస్ అనే చెప్పాలి. ఇప్పటికే బీర్ల ధరలను రేవంత్ ప్రభుత్వం పెంచింది. ఇప్పుడు లిక్కర్ వంతు వచ్చింది. మందు బాటిళ్ల ధరలను పెంచేందుకు ప్రభుత్వం సిద్ధమవుతున్నట్టు అధికార వర్గాల ద్వారా సమాచారం. చీప్ లిక్కర్ మినహా అన్ని రకాల లిక్కర్ బాటిళ్లపై కనీసం 10 శాతం ధరలను ప్రభుత్వం పెంచబోతున్నది. ఇదే జరిగితే ఫుల్ బాటిల్ ధర ప్రస్తుత ధరను బట్టి కనీసం రూ. 50 వరకు పెరగనుంది. బాటిల్ ధర రూ. 500 కంటే ఎక్కువ ఉన్న మద్యం రేట్లన్నీ పెరగనున్నాయి.

## 'సోని'ని సందర్శించిన రేవంత్ బృందం

**హైదరాబాద్,** మనం బ్యూరో: జపాన్ పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం అధికారిక పర్యటనలో భాగంగా గురువారం సోనీ ప్రధాన కార్యాలయాన్ని సందర్శించింది. సోని కంపెనీకి చెందిన యానిమేషన్ అనుబంధ సంస్థ క్రంచైరోల్ బృందాన్ని కలుసుకుంది. ఈ సందర్భంగా సోని కార్పొరేషన్ తయారు చేస్తున్న కొత్త ఉత్పత్తులు, చేపడుతున్న కార్యక్రమాలను ఆ కంపెనీ ప్రతినిధులు ప్రదర్శించారు. ఉత్పత్తులతో పాటు వాటి పనితీరును ముఖ్యమంత్రికి వివరించారు. ఈ సందర్భంగా సోని కంపెనీ యానిమేషన్ అనుబంధ సంస్థ క్రంచైరోల్‌పై వివరణాత్మక చర్చలు జరిపింది. యానిమేషన్, వీఎఫ్ఐ, గే మింగ్ రంగాలలో హైదరాబాద్‌లో ఉన్న అవకాశాలు, అనుకూలతలను తెలంగాణ బృందం కంపెనీ ప్రతినిధులకు వివరించింది. ఎండ్-టు-ఎండ్ ప్రొడక్షన్ సామర్థ్యాన్ని కలిగి ఉండే అత్యాధునిక ఫిల్మ్ సిటీ ఏర్పాటు చేయాలనే తన భవిష్యత్తు విజన్‌ను ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వారితో పంచుకున్నారు.

## రూ.1000 కోట్లతో 'మారెబెనీ'

(మొదటి పేజీ తరువాయి)

దాదాపు రూ.5000 కోట్లకు పైగా పెట్టుబడులను ఆకర్శించే అంచనాలున్నాయి. మారుబెని ఇండస్ట్రియల్ పార్కు ప్రధానంగా ఎలక్ట్రానిక్స్, గ్రీన్ ఫార్మా, ప్రెసిషన్ ఇంజనీరింగ్, ఏరోస్పేస్, డిఫెన్స్ రంగాలపై దృష్టి పెడుతుంది. అధునాత తయారీ రంగాల్లో విదేశీ పెట్టుబడులను ఆకర్శించడంతో పాటు నైపుణ్యం కలిగిన ఉపాధి అవకాశాలను సృష్టించాలనే తెలంగాణ లక్ష్యాలకు అనుగుణంగా ఈ ప్రాజెక్టులుంటాయి. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ హైదరాబాద్‌లో కొత్తగా అభివృద్ధి చేస్తున్న ఫ్యూచర్ సిటీకి మారుబేనికి స్వాగతం పలికారు. ఫ్యూచర్ సిటీలో అభివృద్ధి చేసే మొట్టమొదటి పార్కు ఇదేనని వెల్లడించారు. దీంతో రాష్ట్రంలో దాదాపు 30 వేల ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి, ఉద్యోగ అవకాశాలు అందుబాటులోకి వస్తాయనీ, జీవనోపాధి మెరుగుపడుతుందని పేర్కొన్నారు. తెలంగాణ, హైదరాబాద్‌ను అభివృద్ధి చేసేందుకు సీఎం రేవంత్ ఎంచుకున్న దార్శనికతకు మారుబేని నెక్స్ట్ జనరేషన్ బిజినెస్ ఈడీ దైసకాకురా అభినందించారు.

## నిధుల సమీకరణ వేటలో సీఎం రేవంత్ బృందం

(మొదటి పేజీ తరువాయి)

సమావేశమైంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మెట్రో రైలు రెండో దశ, మూసీ పునరుజ్జీవం, రీజనల్ రింగ్ రోడ్డు నుంచి అవుటర్ రింగు రోడ్డుకు అనుసంధానించే రేడియల్ రోడ్లు, ఇతర మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు ఆర్థిక సాయం అందించాలని జైకాను కోరింది. పెట్టుబడిదారులను ఆకర్శించేలా ప్రభుత్వం అమలు చేస్తున్న సానుకూల విధానాలు, ప్రపంచ పెట్టుబడుల గమ్యస్థానంగా హైదరాబాద్‌ను అత్యంత ఆకర్షణీయమైన నగరంగా అభివృద్ధి చేసేందుకు చేపట్టిన మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల గురించి ముఖ్యమంత్రి ఈ సమావేశంలో వివరించారు. కేంద్ర ప్రభుత్వంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం సంయుక్తంగా రూ.24,269 వేల కోట్ల అంచనాతో చేపట్టనున్న మెట్రో రైలు రెండో దశ ప్రతిపాదనలు ఇప్పటికే కేంద్రం తుది పరిశీలనలో ఉన్నాయని జైకా బృందానికి వివరించారు. ఈ ప్రాజెక్టుకు అవసరమయ్యే వ్యయంలో 48 శాతం అంటే రూ.11, 693 కోట్లు రుణం అందించి మద్దతివ్వాలని కోరారు. హైదరాబాద్ నగరాన్ని టోక్యో, న్యూయార్క్ వంటి ప్రపంచ నగరాలకు సరితూగే విధంగా అభివృద్ధి చేయాలనే కోరికను ముఖ్యమంత్రి వారితో పంచుకున్నారు. కాగా, ముఖ్యమంత్రి రేవంత్ ప్రతిపాదనలకు సానుకూలంగా స్పందించిన జైకా సీనియర్ వైస్ ప్రెసిడెంట్ షోహెయ్ హరా తెలంగాణతో జైకాకు ఎళ్లకేళ్లుగా సంబంధాలున్నాయని తెలిపారు. మెట్రో రైలు విస్తరణతో పాటు అర్హతలున్న ఇతర అభివృద్ధి ప్రాజెక్టులకు జైకా నుంచి ఆర్థిక సాయం పొందేందుకు కేంద్ర ప్రభుత్వాన్ని సంప్రదించాలని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు.



## 'టైమ్'లో లేని భారత్

(మొదటి పేజీ తరువాయి)

ఈ వార్షిక జాబితాను రూపొందించింది. లీడర్ల కేటగిరీలో అమెరికా అధ్యక్షుడు డొనాల్ ట్రంప్, యూకే ప్రధాని కీర్ స్టార్మర్, డోజ్ అధినేత ఎలాన్ మస్క్, బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వ సారథి మహమ్మద్ యూనస్, అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ తదితరులు ఉన్నారు.

సాధారణంగా ఏటా టైమ్ ప్రకటించే ప్రభావశీలుర జాబితాలో భారతీయులకు స్థానం ఉండేది. గతేడాది బాలీవుడ్ నటి అలియా భట్, ఒలింపిక్ పతక విజేత, రెజ్లర్ సాక్షి మలిక్కు చోటు దక్కింది. అంతకుముందు 2023లో ప్రముఖ తెలుగు దర్శకుడు రాజమౌళి, బాలీవుడ్ నటుడు షారుక్ ఖాన్ వంటివారు ప్రభావవంతమైన వ్యక్తులు నిలిచారు. ఈసారి జాబితాలో భారత్ నుంచి ఏ ఒక్కరికీ చోటు దక్కకపోవడం విస్మయానికి గురిచేస్తోంది.

**భారతసంతతి నాయకురాలికి చోటు..**

అయితే, భారత సంతతికి చెందిన రేష్మ కెవల్రామణి టైమ్ జాబితాలో ఉన్నారు. ఈమె వర్టెక్స్ ఫార్మా సీఈఓగా వ్యవహరిస్తున్నారు. 11 ఏళ్ల వయసులోనే రేష్మ కుటుంబం అమెరికాకు వలస వెళ్లి అక్కడే స్థిరపడింది. ఫార్మా రంగంలో రాణించిన రేష్మ.. అమెరికా అతిపెద్ద బయోటెక్నాలజీకి తొలి మహిళా సీఈఓగా అరుదైన ఘనత అందుకున్నారు.

## వక్ఫ్ ఆదాయం పేద ముస్లింలకు....





(మొదటి పేజీ తరువాయి)

ఉన్న రూ.వేల కోట్ల ఆస్తులు ఎన్నో ఏళ్లుగా ఆక్రమణలకు గురయ్యాయని పేర్కొన్నారు. దేశ వ్యాప్తంగా లక్షల ఎకరాల భూమి కబ్జాకు గురైందన్న విషయాన్ని ముస్లిం సమాజం గుర్తించాలని సూచించారు. వక్ఫ్ బోర్డుపై జిల్లాల్లో నిర్వహించే సమావేశాలకు అన్ని వర్గాల వారిని ఆహ్వానించాలని పార్టీ నేతలను కోరారు. వక్ఫ్ బోర్డు చట్ట సవరణలోని అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ముస్లిం సామాజిక వర్గంలోని కొందరు నేతలు తమ రాజకీయ స్వార్థంకోసం వక్ఫ్ బోర్డు చట్ట సవరణపై అనవసర రాద్ధాంతం చేస్తున్నారనీ, ఇన్నాళ్లు పేద ముస్లింలకు అవాస్తవాలను ప్రచారం చేసి బీజేపీపై, కేంద్ర ప్రభుత్వంపై ఉసిగొల్పుతున్నారని విమర్శించారు. ఇప్పటికైనా పార్టీలకు అతీతంగా ముస్లిం నేతలు వక్ఫ్ బోర్డు సవరణ చట్టాన్ని సమర్థించాలని ఈ సందర్భంగా కిషన్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

## రేవంత్ ప్రభుత్వాన్నిమేమెందుకు పడగొడ్తాం

(మొదటి పేజీ తరువాయి)

చేసిన వ్యాఖ్యలతో మరొక ముఖ్యమంత్రి అయితే కంచ గచ్చిబౌలి భూముల విషయంలో రాజీనామా చేసేవారని అన్నారు. రేవంత్ రెడ్డికి దమ్మంటే భద్రత లేకుండా తెలంగాణలోని ఏ ఊరికైనా రావొచ్చని సవాల్ విసిరారు. ప్రజలు ఈ పాలన గురించి ఏమనుకుంటున్నారో తెలుసుకోవాలని సూచించారు. రేవంత్ రెడ్డి విదేశాల్లో విలాసయాత్రలు చేస్తుంటే ప్రజలు తప్పకుండా ఆగ్రహిస్తారన్నారు. ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నాడని దర్శనం వెంకటయ్య అనే దళితుడిని అక్రమంగా జైలుకు పంపారని ఆయన ముఖ్యమంత్రిపై మండిపడ్డారు.

హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం (హెచ్‌సీయూ)కు సంబంధించి రేవంత్ రెడ్డి ప్రభుత్వం రూ. 10 వేల కోట్ల కుంభకోణానికి పాల్పడిందని కేటీఆర్ పునరుద్ఘాటించారు. ఈ కుంభకోణం వెలుగులోకి రావాలంటే ఆర్‌బీఐ కూడా విచారణ జరపాలని విజ్ఞప్తి చేశారు. సీబీసీ, సీబీఐ కూడా జోక్యం చేసుకోవాలని కోరారు. కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆవేదనను తాను విన్నానని, వారి ఆవేదన నిజమే అయితే తెలంగాణలోని ఆర్థిక దోపిడీపై విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఫార్ములా ఈ-రేసింగ్ కేసులో తనపై నిరాధార ఆరోపణలు చేసినప్పుడు, తాను విధానపరమైన నిర్ణయం తీసుకున్నానని స్పష్టంగా చెప్పానని, కానీ, అధికారులను బలిపశువులను చేయలేదని అన్నారు. ఈ విషయంలో విధానపరమైన నిర్ణయానికి బాధ్యత తనదేనని అన్నారు.

### పోలీసులు ప్రైవేట్ సైన్యంలా పనిజేస్తుండ్రు?

(మొదటి పేజీ తరువాయి)

అధికారులు బలవుతున్నారని అన్నారు. ఇప్పటి వరకు ఐఏఎస్, అటవీశాఖ అధికారుల వంతు అయిపోయిందని... ఇతర అధికారులు కూడా జాగ్రత్తగా ఉండాలని చెప్పారు. ఈ సందర్భంగా కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ.. కొందరు పోలీసులు రేవంత్ రెడ్డికి ప్రైవేటు సైన్యంలా వ్యవహరిస్తున్నారని ఆయన విమర్శించారు. ఇష్టానుసారం కేసులు పెడుతున్నారని... అలాంటి అధికారులపై సుప్రీంకోర్టును ఆశ్రయిస్తామని చెప్పారు. రేవంత్ రెడ్డికి ప్రైవేటు సైన్యంలా ఊడిగం చేసే పోలీసులు ఊచలు లెక్కించాల్సి వస్తుందని కేటీఆర్ హెచ్చరించారు. కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంలో కాంగ్రెస్ ప్రభుత్వ తీరును సుప్రీంకోర్టు ఎండగట్టిందని తెలిపారు.

## చైనాపై 245 శాతానికి సుంకాలు

(మొదటి పేజీ తరువాయి)

నిలిపేయడమే దీనికి కారణమని తెలుస్తోంది. 'అత్యంత కీలకమైన, అరుదైన ఖనిజాల ఎగుమతిని చైనా నిలిపేయడంవల్ల జాతీయ భద్రతకు ఎదురయ్యే సవాళ్లపై పరిశోధన జరపడానికి ఉద్దేశించిన కార్యనిర్వాహక ఉత్తర్వుపై అధ్యక్షుడు డొనాల్ ట్రంప్ సంతకం చేశారు. అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన తొలి రోజు నుంచే 'అమెరికా ఫస్ట్ ట్రేడ్ పాలసీ'కి అనుగుణంగా 'మేక్ అమెరికా ఎకానమీ గ్రేట్ ఎగైన్' కోసం ఆయన పని చేస్తున్నారు. 75కు పైగా దేశాలు కొత్త వాణిజ్య ఒప్పందాల కోసం ఇప్పటికే మమ్మల్ని సంప్రదించాయి. అందుకే సుంకాలను ప్రస్తుతానికి నిలిపేశాం. ఒక్క చైనాపై తప్ప' అని మంగళవారం శ్వేతసౌధం విడుదల చేసిన వాస్తవ పత్రం వెల్లడించింది. అమెరికాకు ఎగుమతి చేసే ఉత్పత్తులపై చైనా ప్రస్తుతం 245 శాతం సుంకాలను ఎదుర్కోవాల్సి ఉంటుందని ఆ పత్రం వివరించింది. గతంలో అమెరికా ఉత్పత్తులపై 84 శాతం సుంకాలను విధించిన చైనా.. శుక్రవారం వాటిని 125 శాతానికి పెంచింది.

## గ్రూప్-1 పరీక్షల్లో అవకతవకలు

- ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలు ఇవ్వొద్దు
- సర్టిఫికెట్ వెరిఫికేషన్ ప్రక్రియ కొనసాగించవచ్చు
- నియామకాలపై తెలంగాణ హైకోర్టు స్పష్టీకరణ

**హైదరాబాద్,** మనం ప్రతినిధి: తెలంగాణ రాష్ట్రంలో నిర్వహించిన గ్రూప్-1 నియామక ప్రక్రియపై హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. గ్రూప్-1 నియామక ప్రక్రియపై విచారణ పూర్తయ్యే వరకు ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలను ఇవ్వవద్దని ఆదేశించింది. అయితే వారి సర్టిఫికెట్ వెరిఫికేషన్ ప్రక్రియను మాత్రం కొనసాగించవచ్చని స్పష్టం చేసింది. గ్రూప్-1 ఫలితాలు రాజకీయ దుమారం రేపిన విషయం తెలిసిందే. రెండు సెంటర్లలోనే 74 మందికి ర్యాంకులు వచ్చాయని బీఆర్ఎస్ నేతలు ఆరోపించారు.

## భూ భారతితో అక్రమార్కుల భరతం పడతాం

**ధరణితో బీఆర్ఎస్ నేతలు దోచిన భూములను పేదలకు పంచుతాం**

**రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి**

**హైదరాబాద్,** మనం బ్యూరో: భూ సమస్యలు శాశ్వతంగా తీర్చాలన్న లక్ష్యంగా రాష్ట్రంలో భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. ఈ చట్టంతో పేదల భూములను లాక్కున్న అక్రమార్కుల భరతం పడతామని స్పష్టం చేశారు. గురువారం నారాయణపేట జిల్లా మద్దూరు మండలం ఖాజీపూర్‌లో భూ భారతి చట్టంపై ఏర్పాటు చేసిన తొలి రెవెన్యూ సదస్సును మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధరణిలో తమ భూమి నమోదు కాలేదని బీఆర్ఎస్ నేతలే చెబుతున్నారని పేర్కొన్నారు. ధరణి లోపాలను సరిదిద్దాలని మాజీ మంత్రులు కోరుతున్నారు. వివరాలు తప్పుగా నమోదయ్యాయని చెబుతున్నారు. ఈ బిల్లును అసెంబ్లీలో పెడితే మాత్రం అడ్డుకునే ప్రయత్నం చేశారని విమర్శించారు. పేదలకు అండగా ఉండేందుకే ఈ చట్టం తీసుకొచ్చాం. భూ భారతి చట్టం దేశంలోనే రోల్ మోడల్ కాబోతోంది. ధరణి అమలులో ఉన్నప్పుడు అధికారుల వద్దకే ప్రజలు వెళ్లాల్సి వచ్చేది. ఇప్పుడు ప్రజల వద్దకే అధికారులు వస్తున్నారని పేర్కొన్నారు. ఒక్క రూపాయి కూడా లేకుండా దరఖాస్తు చేసే అవకాశం వచ్చింది. పేదలకు చెందిన వేల ఎకరాలను గత ప్రభుత్వం కొల్లగొట్టింది. గతంలో కొల్లగొట్టిన భూములపై ఆడిట్ చేసి పేదలకు పంచుతామని మంత్రి స్పష్టం చేశారు. అసైన్డ్ భూముల్లో సాగు చేసుకుంటున్న అర్హులైన పేదలకు బీఆర్ఎస్ నేతలు కొట్టేసిన భూములను పంచుతామనీ, కోర్టులో లేని భూముల సమస్యలను భూ భారతి ద్వారా శాశ్వతంగా పరిష్కరిస్తామని చెప్పారు. గతంలో పాసు పుస్తకం ప్రకారం కాకుండా భూమి ఎక్కువో లేదా తక్కువో ఉండేదనీ, ఇప్పుడా పరిస్థితి ఉండదని ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు.



## అవిశ్రాంతంగా శ్రమించినం

- సహాయక చర్యలు కష్టతరంగా మారినయ్
- ఎస్ఎల్‌బీసీ ప్రమాదం ఘటనపై ఫైనల్ రిపోర్ట్ సిద్ధం..
- నేడో రేపో.. టన్నెల్ ప్రమాదంపై కీలక ప్రకటన చేయనున్న ప్రభుత్వం...?

**హైదరాబాద్,** మనం ప్రతినిధి: నాగర్ కర్నూల్ జిల్లా దోమలపెంట వద్ద శ్రీశైలం ఎడమగట్టు కాలువ (ఎస్ఎల్‌బీసీ) సొరంగంలో సుమారు రెండు నెలల క్రితం జరిగిన ఘోర ప్రమాదానికి సంబంధించిన సహాయక చర్యలు తుది దశకు చేరుకున్నాయి. సొరంగం పైకప్పు కూలిన ఘటనలో గల్లంతైన ఆరుగురు కార్మికుల ఆచూకీ ఇంకా లభ్యం కాలేదు. రానున్న మూడు, నాలుగు రోజుల్లో మిగిలిన శిథిలాల తొలగింపు పూర్తయ్యాక కూడా వారి జాడ తెలియకపోతే, వారిని చట్టప్రకారం మరణించినట్లుగా ప్రకటించే అవకాశాలున్నాయని తెలుస్తోంది. ఫిబ్రవరి 22న జరిగిన ఈ దుర్ఘటనలో మొత్తం ఎనిమిది మంది కార్మికులు గల్లంతయ్యారు. వీరిలో ఇద్దరి మృతదేహాలను సహాయక బృందాలు ఇప్పటికే వెలికితీశాయి. అప్పటి నుంచి, గల్లంతైన మిగిలిన ఆరుగురి కోసం ఎన్‌డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్, సింగరేణి, రైల్వే, హైడ్రా వంటి 11 సంస్థల బృందాలు గత రెండు నెలలుగా అవిశ్రాంతంగా శ్రమిస్తున్నాయి. ఇక అక్కడ ఎలాంటి ఆపరేషన్ చేయడం సాధ్యం కాదు. ఆ ప్రాంతంలో యంత్రాలతో పనులు చేపడితే సహాయక సిబ్బందికే ముప్పు వాటిల్లుతుందని నిపుణులు హెచ్చరించారు.. అని ఎస్ఎల్‌బీసీ ప్రత్యేక అధికారి లోతేటి శివశంకర్ మీడియాకు వివరించారు. ఇదిలా ఉండగా, క్లిష్టమైన చివరి 50 మీటర్ల భాగంలో (క్రిటికల్ జోన్) సాంకేతిక సాధ్యాసాధ్యాలను పరిశీలించి, మృతదేహాలను వెలికితీసే మార్గాలను అన్వేషించేందుకు తెలంగాణ ప్రభుత్వం 11 మంది సభ్యులతో కూడిన ఒక సాంకేతిక నిపుణుల కమిటీని నియమిస్తూ జీవో జారీ చేసింది. ఒకవేళ అన్ని ప్రయత్నాలు విఫలమై, కార్మికుల ఆచూకీ లభించని పక్షంలో, చట్టపరమైన ప్రక్రియలను పూర్తి చేసి, వారిని 'మరణించినట్లుగా భావించి' ప్రకటించడమే ప్రభుత్వానికి మిగిలిన మార్గమని సంబంధిత వర్గాలు అంటున్నాయి.

## పాఠశాల వంట పాత్రల్లో విషం

**హైదరాబాద్,** మనం ప్రతినిధి: కుటుంబ సభ్యులు తనను నిర్లక్ష్యం చేస్తున్నారన్న ఆక్రోశంతో ఓ యువకుడు దారుణానికి ఒడిగట్టాడు. ఏకంగా పాఠశాల విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడేందుకు ప్రయత్నించాడు. మధ్యాహ్న భోజనం వండే పాత్రలపై పురుగుల మందు చల్లాడు. ఈ దారుణ ఘటన ఆదిలాబాద్ జిల్లా ఇచోడ మండలం ధర్మపురి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చోటుచేసుకుంది. అప్రమత్తమైన ప్రిన్సిపాల్ ఫిర్యాదుతో విషయం వెలుగులోకి రాగా, పోలీసులు నిందితుడిని అరెస్ట్ చేశారు. వివరాల్లోకి వెళితే.. ధర్మపురి గ్రామానికి చెందిన సోయం కిష్టు (27) అనే గిరిజన యువకుడు నిరుద్యోగి... కుటుంబ సభ్యులు తనను పట్టించుకోవడం లేదని, ఏ పనిలోనూ తనకు సహకరించడం లేదని కొంతకాలంగా అతను అసంతృప్తితో ఉన్నాడు. ఈ క్రమంలో వారి దృష్టిని ఆకర్షించేందుకు ఏదైనా సంచలనాత్మకమైన పని చేయాలని నిర్ణయించుకున్నాడు. ఇందులో భాగంగానే ఓ పాఠశాల వంటగదిలోకి చొరబడ్డాడు. పాఠశాల ప్రిన్సిపాల్ ప్రతిభ తెలిపిన వివరాల ప్రకారం.. మంగళవారం ఉదయం వంటగది తలుపు గడియ విరిగి ఉండటం, గదిలో ఘాటైన వాసన రావడాన్ని ఆమె గమనించారు.

# గుర్తింపు సంఘం ప్రతినిధులతో ఏరియా స్థాయి నిర్మాణాత్మక సమావేశం



రామగిరి ఏప్రిల్ 17 మనం న్యూస్: రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలో గుర్తింపు సంఘం అయినటువంటి సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ప్రతినిధులతో గురువారం జి.యం. కార్యాలయంలో ఏరియా స్థాయి నిర్మాణాత్మక సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ఏరియాకు సంబంధించిన పలు అంశాలపై రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు లతో గుర్తింపు సంఘం బ్రాంచ్ కార్యదర్శి ఎం.రామచంద్రారెడ్డి, ఇతర సభ్యులు చర్చించారు. ఈ సమావేశంలో భాగంగా ఓసిపి-2 ఇ.పి.ఆపరేటర్స్ ఉద్యోగులకు విశ్రాంతి గది నిర్మించడం, ఓసిపి-2 నందు నూతన మరుగుదొడ్లు, సెప్టిక్ ట్యాంకు నిర్మించడం, ఓసిపి-1, ఓసి పి-2 ఉపరితల గనులలో భారీ యంత్రాల ఎ.సి.లు మరమ్మతు చేయించడం, ఎస్.ఎం.ఎస్. ప్లాంట్ నుండి ఓసిపి-1 లారీ చెక్ పోస్ట్ వరకు గల రోడ్డు వెడల్పు చేయడం, ఓసిపి-1 లోని ఫేస్-2 కార్యాలయాన్ని వాడుకలోకి తీసుకురావడం, అడ్రియాల లాంగ్ వాల్ గని నందు విధులు నిర్వహిస్తూ అండర్ గ్రౌండ్ అన్ ఫిట్ అయినా ఉద్యోగులకు సర్ఫేస్ కి ట్రాన్స్ఫర్ చేయడం, ఉపరితల గనులలో చలువ పందిళ్లు వేయడం, అడ్రియాల లాంగ్ వాల్ గని 3(ఎ) సీమ్ కు వెళ్లే లైట్ వెహికిల్ వాహనాలకు దారిని ఏర్పాటు చేయడం, సెక్యూరిటీ గార్డులు విధులు నిర్వహించే పోస్టులకు షెల్టర్ ఏర్పాటు చేయడం, బెల్ట్ సైడ్ పని స్థలాలలో లైటింగ్ ఏర్పాటు చేయడం, సెంటినరీ కాలనీ ఉద్యోగుల నివాస గృహాలకు రోజూ నీటి సరఫరా చేయడం, రాంనగర్ వైపు రుద్రమదేవి క్రీడా ప్రాంగణంనకు నిర్మించిన ప్రహరీ గోడ వెంబడి డ్రైనేజీ కాలువ నిర్మించడం లాంటి పదకొండు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా జి.యం.లు మాట్లాడుతూ ఏరియా పరిధిలో ఉన్న సమస్యలను సంబంధిత అధికారుల ద్వారా వివరాలను సేకరించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. అదేవిధంగా కార్పోరేట్ కార్యాలయ పరిధిలో ఉన్న సమస్యలను సంబంధిత ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. ఈ సమావేశంలో స్ట్రక్చరల్ కమిటీ సభ్యులు జూపాక రాంచందర్, డి.తిరుపతి రావు, ఎస్.విజయ్ రాఘవ, ఇంచార్జ్ ఎస్వోటుజిఎం బి.వి. సత్యనారాయణ, ప్రాజెక్ట్ ఆఫీసర్లు జె.రాజశేఖర్, ప్రవీణ్.వి.ఫాంటింగ్, విభాగాధిపతులు కె.చంద్రశేఖర్, కాశీ విశ్వేశ్వర రావు, బి.సుదర్శనం, బి.రాజేంద్రకుమార్, కె.వి.రామారావు,ఉదయభాస్కర్, అధికారులు మతీన్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# అయ్యా ఇటిక్యాల చెరువును పరిరక్షించరా

- చెరువు పరిరక్షణ కమిటీ కన్వీనర్ సప్ప రవి



లక్షెట్టిపేట, ఏప్రిల్ 17(మనం న్యూస్) : ఇటిక్యాల చెరువు ఎఫ్ టీ ఎల్, బఫర్ జోన్ ల హద్దులు నిర్ణయించి చెరువును పరిరక్షించాలని గురువారం మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్ కు చెరువు పరిరక్షణ కమిటీ కన్వీనర్ సప్ప రవి ఆధ్వర్యంలో బాధిత కుటుంబ సభ్యులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా చెరువు పరిరక్షణ కమిటీ కన్వీనర్ సప్ప రవి మాట్లాడుతూ.. ఈ చెరువుపై సుమారుగా 500 కుటుంబాలు ఆధారపడి ఉన్నాయని, ఇప్పటికీ 4గురు కలెక్టర్లు మారిన మాకు న్యాయం చేయలేక పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రోజులు గడిచే కొద్ది చెరువు మాయమయ్యేలా ఉందని తమరైన మాకు న్యాయం జరిగేలా చూడాలి అంటూ ప్రాధేయపడ్డాడు. కలెక్టర్ స్పందిస్తూ.. చాలా రోజులుగా మా నోటీసులో ఉంది. ఈ విషయమై స్థానిక ఎమ్మార్వో తో కూడా చర్చించి వివరాలు అడిగి తెలుసుకున్నాను. సాధ్యమైనంత వరకు అన్ని విధాలా మీకు న్యాయం జరిగేలా చూస్తాను. సంబంధిత అధికారులతో మాట్లాడి త్వరలోనే ఎఫ్ టీ ఎల్ హద్దులు ఏర్పాటుకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఎఫ్ టీ ఎల్ బఫ్ఫర్ జోన్ విషయంలో కలెక్టర్ ని ప్రశ్నించగా.. అది తమ పరిధిలో లేదని ఇరిగేషన్ శాఖ వారు నిర్ణయిస్తారని సమాధానం దాటవేయడం కొసమెరుపు.

# ప్రభుత్వం ఏర్పాటు చేసిన భూ భారతి చట్టంపై అవగాహన కల్పించాలి




- జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్

ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 17 ( మనం న్యూస్): ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేసిన భూభారతి చట్టంపై జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ అవగాహన కల్పించారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన. అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.భూభారతి చట్టం రైతుల చుట్టం అని భూ హక్కుల భద్రం, భూ సమస్యల పరిష్కారం ప్రజా పాలనలో మార్పు అని అన్నారు. అనంతరం ఎమ్మార్వో జి ప్రసాద్ భూభారతి చట్టంలోని కీలక అంశాలను వివరించారు. ఇబ్రహీంపట్నం మండల పరిధిలో 1900 సాదా బైనమాల క్రమబద్ధీకరణకు, వారసత్వంగా వచ్చిన భూములకు మోటివేషన్ కు 30 రోజుల కాల వ్యవధి ఉంటుందని దీనిపై ఆపిల్ వ్యవస్థ చట్టం తీసుకువచ్చిందని వివరించాడు. ఇకనుండి వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్లకి మ్యాప్ జారీ చేయనున్నట్లు తెలిపారు. రికార్డుల్లో తప్పులు సవరణ గురించి సవివరంగా రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో రైతులు ప్రజాప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ పరిధి బిజెపి పార్టీ ఆధ్వర్యంలో కమిషనర్ అమరేందర్ రెడ్డి కి వినతి పత్రం



తుర్కయంజాల్, ఏప్రిల్ 17( మనం న్యూస్): మున్సిపాలిటీ పరిధి కోహెడ గ్రామ బిజెపి నాయకులు, హనుమాన్ జయంతి వేడుకలకు, వేసిన తోరణాలను, డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకల, విగ్రహానికి వేసిన తోరణాలను, తొలగించవద్దని, గురువారం కమిషనర్ అమరేందర్ రెడ్డి కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ బీజేపీ అధ్యక్షుడు నరసింహారెడ్డి సీనియర్ నాయకులు కంధాల బలదేవ రెడ్డి, బిక్షపతి, యూసుఫ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# భీంగల్ పోలీస్ స్టేషను పర్యవేక్షించిన పోలీస్ కమిషనర్




భీంగల్, ఏప్రిల్ 17 (మనంన్యూస్): నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య భీంగల్ పోలీస్ స్టేషన్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ మొత్తం కలియ తిరిగి పోలీస్ స్టేషన్ పనితీరును క్షుణ్ణంగా పరిశీలించారు. రిసెప్షన్ సెంటర్ పనితీరును , కంప్యూటర్ సిబ్బంది పనితీరును క్షుణ్ణంగా అడిగి తెలుసుకున్నారు. 5ఎస్ విధానం అమలు చేస్తున్నారా లేదా అడిగి తెలుసుకొని మొత్తం చూసారు. వాహనాల పార్కింగ్ చూసారు. రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవల్సిన జాగ్రత్తలు తెలియజేశారు. ప్రధానంగా ఎక్కువ ప్రమాదాలుద్విచక్రవాహనాదారులకు జరుగుతున్నందున, తప్పనిసరి హెల్మెట్ ధరించి ప్రయాణం చేయాలని సూచించారు. గంజాయి నిర్మూలనకు అధికారులకు ఆదేశాలు జారీచేయడం జరిగిందని, ఎవరయిన గంజాయికి బానిస అవుతే వారికి కౌన్సిలింగ్ చేయాలని తెలిపారు , దాని నిర్మూలనకు పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు. సైబర్ మోసగాండ్ల నుండి ప్రజలు మోసపోకుండా ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. గెమింగ్ అప్ ల పట్ల ప్రజలు మోసపోకుండా ఎప్పటికప్పుడు వారికీ అవగాహనా కార్యక్రమాలు నిర్వహిాచాలని అన్నారు. సిబ్బంది సాధక బాధలు ప్రతీ ఒక్కరిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆర్మూర్ ఏ.సి.పి వెంకటేశ్వర్లు, ఆర్మూర్ రూరల్ సి.ఐ. శ్రీధర్ రెడ్డి, భీంగల్ సి.ఐ. సత్యనారాయణ, భీంగల్ ఎస్.ఐ జి.మహేష్, కమ్మర్పల్లి ఎస్.ఐ జి.అనిల్ కుమార్ ,ఎర్గట్ల ఎస్.ఐ రాము, మోర్తాడు ఎస్.ఐ విక్రమ్. మరియు పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలి



చేవెళ్ల , ఏప్రిల్ (మనం న్యూస్): ఈనెల 27న వరంగల్ లో మండల కేంద్రంలో జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ వేడుకలకు మండలం నుండి భారీగా తరలి వెళ్లి సభను విజయవంతం చేయాలని డి సి ఎం ఎస్ చైర్మన్ పి.కృష్ణా రెడ్డి పేర్కొన్నారు. గురువారం బిఆర్ఎస్ నాయకులు చలో వరంగల్ వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ... మండలంలోని గ్రామాల్లోసన్నాహక సమావేశాలు ఏర్పాటు చేసి కార్యకర్తలను అత్యధికంగా తరలించాలని క్లస్టర్ ఇన్చార్జీలకు సూచించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రైతులు యాజమాన్య పద్ధతులు పాటించాలి




చిలుకూరు, ఏప్రిల్ 17 (మనం న్యూస్): సాగులో రైతులు యాజమాన్య పద్ధతులు పాటించాలని సింజంట తెలంగాణ డివిజన్ టెక్నికల్ డెవలప్మెంట్ మేనేజర్ డాక్టర్ అబ్దుల్ రషీద్ అన్నారు. గురువారం చిలుకూరులో సింజంట కంపెనీ వారి ఆధ్వర్యంలో వరిలో సుడిదోమ నివారణకు వెస్టోరియా ప్రో అనే నూతన ఆవిష్కరణ వల్ల పంట దిగుబడులు పెరిగాయని అన్నారు. ఈ సందర్భంగా రైతులకు పంట క్షేత్ర ప్రదర్శన నిర్వహించి, వరిలో వచ్చే ప్రధాన సమస్యలు, పరిష్కార మార్గాలు వివరించారు. అదిక దిగుబడులు ఏలా సాదించాలో తెలిపారు. ఈ కార్య క్రమంలో హైదరాబాద్ డివిజన్ బిజినెస్ మేనేజర్లు నవీన్ రెడ్డి,కళ్యాణ్ ,టెరిటరీ మేనేజర్ సంతోష్ రెడ్డి ,టీఎండీఈ రామకృష్ణ, ఎండిఓ స్ గుండు డు .రామకోటి కె జగదీష్ ఏ మహేష్ ఎస్ వెంకటేష్ కె రమేష్ వెంకటేష్ ఫెర్టిలైజర్ షాప్ యజమానులు రైతులు పాల్గొన్నారు.

# ఎల్.ఆర్. ఎస్. రుసుము చెల్లింపు ప్రక్రియ వేగవంతం చేయాలి

- రాష్ట్ర పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి దాన కిషోర్




నస్పూర్, ఏప్రిల్ 17(మనంన్యూస్): ఎల్.ఆర్.ఎస్.-2020 పథకంలో భాగంగా లే-అవుట్ లేని భూముల క్రమబద్ధీకరణ కోసం అందిన దరఖాస్తులకు సంబంధించి అర్హులైన లబ్ధిదారుల నుండి రుసుము వసూలు ప్రక్రియ వేగవంతం చేయాలని రాష్ట్ర పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి దాన కిషోర్ అన్నారు. గురువారం హైదరాబాద్ నుండి ఇతర ఉన్నత అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, మున్సిపల్ కమిషనర్లు, పంచాయతీ అధికారులతో ఎల్.ఆర్. ఎస్. రుసుము వసూలు ప్రక్రియపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి మాట్లాడుతూ ఎల్.ఆర్.ఎస్.-2020 పథకంలో దరఖాస్తు చేసుకున్న వారిలో అర్హులైన లబ్ధిదారులు ఈ నెల 30వ తేదీ లోగా చెల్లించేలా చర్యలు తీసుకోవాలని, రుసుము చెల్లించిన వారికి ప్రొసీడింగ్స్ అందజేయాలని తెలిపారు. ప్రక్రియ నిర్వహణలో ఏమైనా సాంకేతిక సమస్యలు ఉన్నట్లయితే తమ దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. అధికారులు రుసుము వసూలుపై ప్రత్యేక దృష్టి సారించి ప్రజలందరికీ తెలిసే విధంగా విస్తృత ప్రచారం నిర్వహించాలని తెలిపారు.జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎల్.ఆర్.ఎస్.-2020 పథకంలో భాగంగా దరఖాస్తు చేసుకున్న వారిలో అర్హులైన లబ్దిదారుల నుండి ఎల్.ఆర్.ఎస్. రుసుము వసూలుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ నెల 30వ తేదీ వరకు రుసుము పూర్తి స్థాయిలో చెల్లించే విధంగా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని, రుసుము వసూలు ప్రక్రియను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్రావు, మున్సిపల్ కమీషనర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి కలిగి ఉన్న వ్యక్తి అరెస్టు



గంగాధర, ఏప్రిల్ 17 (మనం న్యూస్): నిషేధిత గంజాయి కలిగి ఉన్న ముకేష్ అనే వ్యక్తిని గురువారం పోలీసులు అరెస్ట్ చేసినట్లు స్థానిక ఎస్సై బి. వంశీకృష్ణ పేర్కొన్నారు. గంగాధర మండలంలోని గట్టుభూత్కూర్ గ్రామ శివారులో గల రైస్ మిల్లులో పని చేస్తున్న బీహార్ రాష్ట్రానికి చెందిన ముకేష్ అనే వ్యక్తి గంజాయి కలిగి ఉన్నాడని పక్కా సమాచారం మేరకు ఎస్ఐ సాయంత్రం నిందితుని పట్టుకొని అరెస్ట్ చేసి అతని దగ్గర నుండి 68 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు వారు పేర్కొన్నారు. నిందితుడు ముకేష్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. గంజాయి నిర్మూలనకు పోలీస్ శాఖ పటిష్ట చర్యలు చేపట్టిందని, యువత మత్తు పదార్థాలకు అలవాటు పడి జీవితాన్ని నాశనం చేసుకోవద్దని సూచించారు. తల్లిదండ్రులు తమ పిల్లలపై మత్తు పదార్థాలకు బానిస కాకుండా దృష్టి సారించాలని కోరారు. నిషేధిత గంజాయి ఎవరైనా సేవించిన, విక్రయించిన, కొన్నా కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ హెచ్చరించారు.

# ధరణి పోర్టల్‌కు భూభారతి పోర్టల్‌కు చాలా తేడా

- నూతన చట్టంలో మరో 14 అంశాలను చేర్చిన ప్రభుత్వం
- పూర్తి వివరాలను సేకరించిన అనంతరమే రిజిస్ట్రేషన్లు
- జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్



ములుగు, ఏప్రిల్ 17(మనం ప్రతినిధి): రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన భూ భారతి పోర్టల్ కు గతంలోని ధరణి పోర్టల్ కు చాలా తేడా ఉందని, భూముల విషయంలో ప్రజలకు ఇబ్బందులు కలగవద్దని ఉద్దేశంతో ప్రభుత్వం మరో 14 అంశాలను పొందుపరిచిందని జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్. అన్నారు. బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చట్టం, దాని పద్ధతులు అనే రెండు అంశాలను ప్రభుత్వం ఆధారంగా తీసుకొని భూమాతను ఏర్పాటు చేయడం జరిగిందని, భూముల విషయంలో ఎలాంటి సమస్యలు ఏర్పడిన సంవత్సర కాలంలో పరిష్కరించుకోవడానికి అవకాశం కల్పించిందని వివరించారు. భూ సమస్యలపై గతంలో కోర్టులను ఆశ్రయించే వారని నేడు కోర్టులను ఆశ్రయించకుండానే షెడ్యూల్ (ఎ) ను ఏర్పాటు చేసి భూమి విలువ 5 లక్షల లోపు ఉన్నపక్షంలో ఆర్డీవో స్థాయి, 5 లక్షలకు పైగా ఉన్న పక్షంలో కలెక్టర్ స్థాయి అధికారులు సమస్యను పరిష్కరించడానికి అవకాశం కల్పించారని తెలిపారు. భూమి విషయంలో దరఖాస్తు చేసుకున్న వ్యక్తి ఆరోజు నుండి సంవత్సరకాలం లోపు సమస్యను పరిష్కరించడం జరుగుతుందని, కలెక్టర్ స్థాయిలో సమస్య పరిష్కారం కాని పక్షంలో సీసీఎల్ఏ కు ఫిర్యాదు చేసుకోవచ్చని సూచించారు. ప్రభుత్వ, దేవాదాయ, వక్ఫ్ బోర్డు భూములను ఎవరైనా ఆక్రమించి పట్టాలు చేసుకున్న పక్షంలో కేసులను నమోదు చేయడం జరుగుతుందని, గుడ్డిగా రిజిస్ట్రేషన్ చేసే అవకాశాలు ఏ మాత్రం ఉండవని అన్నారు. జిల్లాలో వెంకటాపూర్ మండలాన్ని పైలెట్ ప్రాజెక్టుగా తీసుకొని ఆ మండలంలోని అన్ని గ్రామాలలో రెవిన్యూ సదస్సులు నిర్వహించడానికి చర్యలు తీసుకుంటున్నామని, మే ఒకటి నుండి 31 వరకు పరిశీలన చేసిన అనంతరం జూన్ 2వ తేదీన పట్టాలు అందజేయడం జరుగుతుందని అన్నారు. జిల్లా లోని మిగతా మండల కేంద్రాల్లో అవగాహన సదస్సులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఒక గ్రామ పరిధిలోని భూముల వివరాలు పూర్తిగా తహసిల్దార్, ఆర్డీఓ, కలెక్టరేట్, ఖజానా కార్యాలయంలో పొందుపరచడం జరుగుతుందని, జమాబంధు తరహాలో భూభారతిపోర్టల్ కొనసాగుతుందని అన్నారు. అన్ని సమస్యలను దశలవారీగా పరిష్కరించడానికి జిల్లా యంత్రాంగం కృషి చేస్తుందని కలెక్టర్ తెలిపారు.

# పశువులకు టీకాలు వేసేందుకు ప్రణాళికలు సిద్ధం



చిలుకూరు, ఏప్రిల్ 17 (మనం న్యూస్): వచ్చే నెల 14 వ తేదీలోపు జిల్లా లో వంద శాతం పశువులకు గాలికుంట వ్యాధి నివారణ టీకాలు వేసేందుకు పూర్తి స్థాయిలో ప్రణాళికలు సిద్ధం చేసినట్లుగా జిల్లా ఇన్చార్జి పశువైధ్యాధికారి రవి ప్రసాద్ తెలిపారు. గురువారం చిలుకూరు పశువైద్యశాలలో గాలి కుంట నివారణ టీకాల కార్యక్రమంను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తమ పశువులకు తప్పని సరిగా గాలి కుంట నివారణ టీకాలు వేయించాలని సూచించారు. పశువులు వ్యాధి భారీన పడకుండా ప్రభుత్వం ఉచితంగా అందించే గాలి కుంట టీకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. జిల్లాలోని ప్రతి పశువుకు టీకా వేసి ఆన్లైన్ నమోదు చేయనున్నట్లుగా తెలిపారు. అనంతరం చిలుకూరు పశువైద్య సహాయకులుగా పని చేస్తూ పశు సంపద సహాయకులుగా పదోన్నతి పోందిన పి. శ్రీవాణిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కోదాడ ప్రాంతీయ పశు వైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ పెంటయ్య, పశువైధ్యాధికారులు వీరారెడ్డి, శ్రీనివాస్, సురేందర్, సిబ్బంది. రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులు ఐకెపి కేంద్రాల్లోనే ధాన్యం అమ్ముకోవాలి

- సన్నవడ్ల కు ప్రభుత్వం ఇచ్చే 500 బోనస్ పొందండి
- ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి రైతు సుభిక్షంగా ఉండాలి
- ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్



కురవి, ఏప్రిల్ 17(మనం న్యూస్): ఆరుగాలం కష్టపడి ఎండనక వాననక పండించిన పంటకు గిట్టుబాటు ధర రాక పోతే రైతు వేదన రైతు ప్రభుత్వానికి తెలుసు కాబట్టే సన్న వడ్లకు 500 బోనస్ ఇచ్చి ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నామని డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్ అన్నారు. గురువారం కురవి, సిరోలు మండలాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. అయ్యగారి పల్లి గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యం అంటే రైతు ప్రభుత్వం అని రైతు ప్రభుత్వంలో రైతులకు న్యాయం చేస్తున్నామని అన్నారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని ఉద్దేశంతోటే 500 రూపాయలు బోనస్ సన్న వడ్లకు ఇస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రభుత్వాన్ని కూల్చేద్దాం అంటున్నారు అని అన్నారు. 10 సంవత్సరాలు టిఆర్ఎస్ పార్టీ పాలించి ప్రజల సొమ్ము దోచుకో తిని రుచి మరిగిన కుక్కలాగా ప్రవర్తిస్తున్నారని అన్నారు. టిఆర్ఎస్ నాయకత్వం కాంగ్రెస్ పడగొడితే ప్రజలు చూస్తూ ఊరుకోరని కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు అభిమానులు నిప్పు రవ్వలై కనికలై ఉద్యమిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం సత్యనారాయణ. మండల పార్టీ అధ్యక్షుడు అంబటి వీరభద్రం. మాజీ జెడ్పీటిసి బండి వెంకటరెడ్డి. పిఎసిఎస్ చైర్మన్ గార్లపాటి వెంకటరెడ్డి. వీరభద్ర స్వామి ఆలయ చైర్మన్ కోర్ని రవీందర్ రెడ్డి. వీరభద్ర స్వామి ఆలయ మాజీ చైర్మన్ బండి లక్ష్మారెడ్డి. జిల్లా సీనియర్ నాయకులు బండి శ్రీనివాస్ రెడ్డి. మండల నాయకులు తవణం సుఖేందర్ రెడ్డి. గ్రామ పార్టీ అధ్యక్షుడు దొంగలు జనార్ధన్ రెడ్డి. కార్యదర్శి జక్కుల నాగన్న. మండల నాయకులు తవణం సుఖేందర్ రెడ్డి. పాల్గొన్నారు.

మనం Manam



## ప్రకృతి - వికృతి

మల్లెకు సుగంధం పూసిందెవరు
కోయిలకు తీపి రాగం నేర్పిందెవరు
కుక్కకు విశ్వాసం నేర్పిందెవరు
నెమలికి నాట్య శిక్షణ ఇచ్చిందెవరు
మబ్బులను వానగా పడమన్నదెవరు
చెట్లకు పండ్లను కాయమన్నదెవరు
చిట్టి చేపకు ఈతను నేర్పిందవరు
పిట్టకు గూడు కట్టడం చెప్పిందెవరు
సాలె పురుగుకు గూడు కట్టిందెవరు
ఆకుకు గాలి శుద్ధి చేయమన్నదెవరు
మట్టికి గింజకు చుట్టరికం కలిపిందెవరు
భూమాతకు హరిత చీర కట్టిందెవరు
నూతిలోకి నీటి ఊటను తెచ్చిందెవరు
ఇవన్నీ అడగకనే ప్రకృతి మాత..
కురిపిస్తున్న అమూల్య వరాలే కదా !
పూల పరిమళ నవ్వుల్ని చిదిమేదెవరు
భూమాత హరిత చీరకు చిల్లులు పెట్టెదెవరు
శుద్ధ గాలికి గబ్బు గరళం కలిపిందెవరు
మట్టి మర్యాదను మట్టికరిపించిందెవరు
తేట జలానికి మురికి కలిపిందెవరు
ఒంటి నిండా ఈర్ష్య నింపికున్నదెవరు
ఒళ్లంతా కుళ్లు ఆలోచనలు చేస్తున్నదెవరు
మాటలో మతలబులను కూర్చిందెవరు
భూస్వర్గాన్ని నరకంగా మార్చుతున్నదెవరు
నమ్మినోళ్లను వెన్నుపోటు పొడిచేదెవరు
నవ్వుల వెనుక కుట్రలు చేసేదెవరు
మానవీయతను హత్య చేస్తున్నదెవరు
నేతిబీరలో నెయ్యి చూపుతున్నదెవరు
ఇవన్నీ ఒల్లంతా విషం నింపుకున్న..
వికృత నరపుంగవుడే కాబోలు !

**- మధుపాళీ**
9949700037

ఎడిట్ పేజీ కోసం మీ సామాజిక విశ్లేషణలు, సాహిత్య వ్యాసాలు
**manamlekhalu@gmail.com**
మెయిల్ అడ్రస్‌కు పంపగలరు.
- ఎడిటర్

# నిరుద్యోగ నిర్మూలన పగటి కలేనా?



ఏడు దశాబ్దాల స్వాతంత్ర్య భారతదేశ ప్రణాళికలు శాస్త్ర సాంకేతిక రంగాలలో సాధించిన గణనీయమైన అభివృద్ధి దేశాన్ని ప్రపంచంలో ఐదవ ఆర్థికశక్తిగా నిలిపినప్పటికీ పేదరికం, నిరుగ్యోగ నిర్మూలన ఒక నినాదంగానే మిగిలిపోయింది. భారత దేశం సుసంపన్నమైందే కాని భారతీయులు పేదవారు అన్నట్లు సంపన్నత లేకుండా పేదరికమే ఈ ఆర్థిక వ్యవస్థలో ప్రతిబింబించడం శోచనీయం. పేదరికం,నిరుద్యోగం పరస్పర ప్రభావిత అంశాలు. పేదరికం నిరుద్యోగితకు దారితీస్తే నిరుద్యోగం పేదరికాన్ని విస్తృత పరుస్తుంది . నిరుద్యోగ సమస్య సామాజిక ఆర్థిక సమస్యగా పరిణమించింది. పనిచేయాలన్న ఆసక్తి అర్హతలు ఉన్నప్పటికీ పని లభించని స్థితిని నిరుద్యోగం అంటారు.

నిరుద్యోగ యువతలో అభద్రత, అసహనం ఆందోళన పెరిగి సామాజిక అశాంతికి దారితీయడంశోచనీయం. దేశ యువత నిరాశ నిస్పృహలతో ఆత్మ హత్యలకు పాల్పడుతున్నారు . పెరుగుతున్న నిరుద్యోగ సమస్య ప్రజాస్వామ్య విధానాల ఉనికికి ప్రమాదకరంగా మారుతుంది .నిరుద్యోగం సామాజిక ఆర్థిక సమస్యలు ఏ సమాజంలో అయితే నిరుద్యోగం పెరుగుతుందో ఆ సమాజంలో దారిద్ర్యం, అరాచకం, అవినీతి అక్రమాలు సామాజిక ఆర్థిక సంక్షోభాలతో సతమతమతమవుతూ అభివృద్ధికి నోచుకోదు. నిరుద్యోగులు తమ జీవితాలను అనేకఇబ్బందులతో అతి తక్కువ వేతనాలవద్ద అల్ప ఆదాయంతో గడపవలసిన గడ్డు పరిస్థితులు ఎదుర్కోవడం గమనార్హం. ఆహార భద్రత, సామాజిక భద్రత లేకపోవడం పేదరికం లాంటి కారణాలతో చాలామంది కూడు,గూడు, గుడ్డ లేని స్థితిలో జీవితాలు గడుపుతున్నారు . అల్పపౌష్ఠికాహారం, అనారోగ్యం ఆహార కొరత అల్ప కొనుగోలు శక్తి అల్ప జీవన ప్రమాణాలతో జీవితాలను వెలిబుచ్చుతున్నారు. కనీస అవసరాలు తీర్చుకోడానికి కావలసిన ఆదాయం పొందడం లేదు.

దేశంలో దాదాపు 80 శాతం మంది కార్మికులు కనీస ప్రమాణాలు పాటించని అసంఘటిత రంగంలో తక్కువ వేతనాలకు పనిచేస్తున్నారు. దేశంలో కేవలం ఏడు శాతం మంది మాత్రమే ఆర్థిక ఉద్యోగ, భద్రత ఉన్న పరిశ్రమల్లో పనిచేస్తున్నారు.

భారత ఆర్థిక వ్యవస్థలో 7శాతం వార్షిక వృద్ధి జరిగినప్పటికి ఉద్యోగాల కల్పనలో వెనుకబడి వున్నాం. ఉద్యోగాల కోసం ఎదిరి చూసే వారి సంఖ్య రోజు రోజుకు పెరుగుతోంది. 1972-73 సంవత్సరాల తర్వాత నిరుద్యోగిత రేటు పెరుగుతుందనిఅనేక అధ్యయనాల్లో తేలింది. 2004-05 నుంచి2011-12 సంవత్సరాల మధ్య చదువుకున్న గ్రామీణ ప్రాంత మహిళల్లో నిరుద్యోగిత శాతం7.5నుండి15.2 శాతం మధ్య ఉండగా 2017-18సంవతరం నాటికి 17.3 శాతానికి పెరిగిందని 'ఎన్ఎస్ఎస్' నివేదిక తెలిపింది. కేంద్ర ప్రభుత్వ సిఎంఇ నివేదిక ప్రకారం దేశంలో ఆదాయ వనరులు తగ్గడం కొత్త ప్రాజెక్టులు రాకపోవడం ప్రైవేట్ రంగంలో ఉద్యోగుల సంఖ్య తగ్గడం కరోనా మహమ్మారి వల్ల ఆర్థిక వ్యవస్థ కుదేలు కావడం. దేశీయంగా డిమాండ్ బాగా తగ్గడం పెరుగుతున్న ధరలు ఆర్థిక రికవరీ నెమ్మదిగా పెరగడం లాంటి అంశాలు ఉద్యోగ అవకాశాలను దెబ్బతీస్తున్నాయని కేంద్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన గణాంకాలు వెల్లడించాయి. 'ఆర్థిక మందగమనం' లాక్ డౌన్ వల్ల నిరుద్యోగం పెరిగిందని 'సి ఎంఐ' పేర్కొంది. నిరుద్యోగిత పెరుగుతున్నట్లు కేంద్ర ప్రభుత్వ గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. దేశంలో అత్యధిక నిరుద్యోగిత (23.2 శాతం)జమ్ము కాశ్మీర్ వుండగా 8 యేళ్ల తెలంగాణ రాష్ట్రం (8.3 శాతం)తో 8వ స్థానంలో వుంది. ధనిక రాష్ట్రంగా గుర్తించబడిన తెలంగాణలో ఉద్యమ ఆకాంక్ష ఐయిన ఉపాధి కల్పన కలగానే మిగిలిపోయింది.

**రాష్ట్రంలో తగ్గుతున్న ఆదాయవనరులు**

2021 డిసెంబర్ నాటికి 23.4 శాతం వున్న ఆదాయ వనరులు 2022 మార్చి నాటికి20.8 శాతానికి తగ్గాయి. తగ్గుతున్న ఆదాయాలు పెరుగుతున్న ఖర్చులు 2021 డిసెంబర్ నాటికి 21.3 శాతం వుంటే 2022 జూన్ నాటికి ఖర్చులు 41.7 శాతానికి పెరిగాయి. సెప్టెంబర్ లో ఆదాయ మార్గాలను బట్టి ఖర్చు శాతం 22.3 గా నమోదు అయింది. పాత ప్రాజెక్టులు మూతపడం కొత్త ప్రాజెక్టులు రాకపోవడం ఉన్న ప్రాజెక్టుల్లో రేషనలైజేషన్ విధానాలను అమలు చేయటంవల్ల ఉద్యోగుల తొలగింపుతో నిరుద్యోగం పెరుగుతుంది. శ్రామిక జనాభాకు అనుకూలంగా ఉపాధి అవకాశాలు పెరుగుకపోవడం. జనాభా పెరుగుదల ఎక్కువ జనాభా వ్యవసాయ రంగంపై ఆధారపడి ఉండటంతో నిరుద్యోగ సమస్య జటిలం గా పరిణమించింది.

**ప్రభుత్వ విధానాలు... ఉపాది కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు**

అవలంబించిన ఆర్థిక విధానాలు అమలు చేసిన 'సూక్ష్మ' స్థూల స్థాయి ప్రణాళికలు యువతకు ఉపాధి కల్పనలో విఫలం కావడం వల్ల గ్రామీణ యువత పట్టణాలకు వలస వెల్లి అసంఘటిత రంగములోఎక్కువ పనిగంటలు పనిచేస్తూ అల్ప వేతనాలు పొందుతూ శ్రమదోపిడికి గురౌతున్నారు.ప్రభుత్వాల ఆర్థిక విధానాలు ప్రభుత్వ రంగంలో పెట్టుబడుల ఉపసంహరణ కార్పొరేట్ రంగానికి,ప్రైవేట్ రంగానికి పెద్ద పీట వేసే సంస్కృతి రాజ్య మేలడం, అన్ని రంగాలలో పేరుకుపోయిన అవినీతి పాలకుల ఉదాసీనత వైఖరి, ఉపాధి కల్పనను ఒక కలగా 'మార్చివేశాయి. పాలక పార్టీలు ప్రతిపక్ష పార్టీలు యువతను ఓటు బ్యాంక్‌గా ఉపయోగించుకునే సంస్కృతి మారాలి. రాజకీయ పార్టీలు నిరుద్యోగ సమస్య నివారణ పట్ల అనుసరించే పద్దతులను ఎన్నికల మేనిఫెస్టోలో చేర్చాలి.నిరుద్యోగ నిర్మూలనకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలి. ప్రతిరాజకీయ పార్టీ యువత విభాగాన్ని ఏర్పాటు చేసి 'యువత సాదికారిత'సాధన దిశగా శిక్షణ అవగాహన చైతన్య సదస్సులు సమావేశాలు నిర్వహించాలి.యువతలో నైపుణ్యాభివృద్ధిని పెంపొందించాలి. యువతను ఉత్పాదకవనరుగా తీర్చిదిద్దాలి.ఎన్నికల ముందు 'ఉచితాలు 'ఆర్థిక ప్రలోభాలతో' యువతకు మాయమాటలు చెప్పి గెలిచిన తర్వాత ఉపాధి కల్పన పట్ల సాచివేత ఉదాసీనత నిర్లక్ష్య విధానాలను అవలంబించడం వల్ల యువతకు ఉపాధి కల్పన ఎండమావిగా మారింది. ఉద్యోగ వయోపరిమితి పెంపు, నిరుద్యోగ భృతి లాంటి తాత్కాలిక తాయిలాలు ప్రకటించడం మీద చూయించిన శ్రద్ధ అధికారంలోకి వచ్చిన మరుక్షణమే మరిచి పోవడంలో పోటీ పడే రాజకీయ సంస్కృతికి చరమగీతం పాడాలి. ప్రతి ఎం.పి,ఎంఎల్ ఏ తన నియోజక పరిధిలో ఉన్న ప్రభుత్వ ప్రైవేట్ రంగాలలలో వున్న ఉద్యోగ ఖాళీలను భర్తీ చేయడానికి ఉద్యోగ నియామక క్యాలెండర్ రూపొందించి అమలుచేయాలి.

నేటికీ సమగ్రమైన జాతీయఉపాధి కల్పన విధానం లేక పోవడం వల్ల వేలాది మంది నిరుద్యోగులు ఆత్మహత్యాలకు పాల్పడి అనేక మంది తల్లి తండ్రులకు గర్భ శోకం కలిగిస్తున్నారు. దేశ జనాభాలో 60శాతం మించి వున్న యువతకు పని కల్పించి నపుడే దేశం ప్రగతి సాధిస్తుంది. యువతకు కావలిసింది వయోప రిమితి పెంచడం కాదు. ఎదో ఒక రంగంలో ఉపాధి అవకాశాలు కల్పించి దేశ ప్రగతికి పురోగతికి కృషి చెయ్యాలి. ప్రజలు యువత ఉద్యోగాలు ఆశించే స్థాయి నుండి శాసించే స్థాయికిస్వశక్తితో ఎదుగాలి .ప్రభుత్వ ఉద్యోగాలకు ఎదిరి చూడకుండా తమకు అభిరుచి వున్న రంగాలలో ప్రవేశించి ఉద్యోగాలు సృష్టించి తోటి వారికి ఉద్యోగం చూయించే స్థాయికి ఎదుగాలి. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలలో నిరుద్యోగ నిర్మూలనకు 'ప్రత్యేక మంత్రిత్వ శాఖను'ఏర్పాటు చెయ్యాలి. పాలకవర్గాలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిరుద్యోగ సమస్య శాశ్వత పరిష్కారానికి దీర్ఘకాలిక ఉపాధి,ఉద్యోగ కల్పన విధానాలను అమలు చెయ్యాలి. సమ్మిళిత ఆర్థిక అభివృద్ధి వ్యూహాలు అమలు చేయాలి. సమగ్రమైన ఆర్థిక పెట్టుబడి ఉపాధితో కూడిన సమ్మిళిత ఆర్థికాభివృద్ధి వ్యూహాలను అమలు చెయ్యాలి. అప్పుడే నిరుద్యోగ సమస్యకు ఒర పరిష్కారం దొరుకుతుందని ఆశిద్దాం

**- నేదునూరి కనకయ్య**
9440245771



# చదువుకునేదా! కొనేదా?



ఈ ప్రపంచంలో రోజురోజుకు ఎన్నో విధాలుగా ఎన్నో రంగాలలో అనేకమైన మార్పులు సంతరించుకుంటున్నాయి. కానీ కొన్ని వ్యవస్థల్లో మాత్రం మార్పు రాకుండా ఉండి అలానే కొనసాగుతున్నాయి.అవి నిర్ణయించుకున్న లక్ష్యాలను ధ్యేయంగా చేసుకొని ముందుకు సాగుతున్నాయి.ఆ ప్రయాణంలో మానవత విలువలను ,మంచిని కాలరాస్తున్నాయి.అందులో ప్రధానమైన రంగం విద్యారంగం. ఈ రంగం కార్పొరేట్ శక్తుల కబంధహస్తాల మధ్య నలుగుతూ కాసుల పంట పండిస్తుందనే ఆలోచన ప్రజల్లో మొదలైంది .కార్పొరేట్ శక్తుల నియంతృత్వ ఆలోచనలతో నేడు విద్య విలవిలలాడుతుంది .పూర్వం విద్యాలయాలు, గురుకులాలు ఎన్నో ఆశ్రమాలు కేవలం వ్యక్తిత్వ నిర్మాణానికి మానవత విలువలకు పెద్దపీట వేస్తూ ఆశ్రయించిన ప్రతి ఒక్కరికి నిస్వార్థంగా విద్య బుద్ధులతో పాటు విచక్షణమైన జ్ఞానాన్ని, విలక్షణ, జ్ఞానమైన బోధన చేసేవారు. కానీ నేడు ఆ పరిస్థితులు భిన్నంగా మారాయి .మారుతున్న కాలంతో పాటు సాంకేతికతను, పాశ్చాత సంస్కృతిని అందిపుచ్చుకొని చదువుకునే వారు కాస్త చదువు కొనేవారుగా మారారు. అనడంలో సందేహం లేదు. విపరీతమైన మానసిక ఒత్తిడులు మధ్య మితిమీరిన ప్రణాళికల సమయపాలనలతో నేడు విద్యా విధానం విద్యార్థి లోకం అయోమయ స్థితిలో కృంగిపోతుంది. అడ్డు అదుపు లేని ఆలోచనతో విద్యార్థులకు తల్లిదండ్రులకు స్థాయికి మించిన ఆశలతో ప్రలోభాలతో ఏరవేసి వారి ఆర్థిక స్థితిగతులను ఆసరాగా చేసుకుని సొమ్ము చేసుకుంటున్నారు. ప్రస్తుత కాలంలో విద్య అనే వ్యాపారం మూడు పువ్వులు ఆరుకాయలుగా దిగ్విజయంగా విరాజిల్లుతూ కార్పొరేట్ విద్యాసంస్థలు ఆనంద డోలికల్లో తెలి ఆడుతున్నాయి.నేటి కార్పొరేట్ విద్యాసంస్థలు తమ ఆలోచన సరళిని మార్చుకోకుండా అతి దారుణమైన పంథాను కొనసాగిస్తూ విద్యాలయాలను వ్యాపార కేంద్రాలుగా మార్చి ఆర్థిక కార్యకలాపాలను జోరుగా సాగిస్తున్నాయి. అడ్మిషన్ల వేటకు పిఆర్ఓ వ్యవస్థను ఏర్పాటు చేసుకొని మారుమూల ప్రాంతాలను, పల్లెలను సైతం కార్పొరేట్ విద్యా భూతం వేటాడుతుంది. ప్రాథమిక విద్య నుండి మొదలుకొని ఉన్నత స్థాయి విద్య వరకు పేద ,ధనికవర్గాల భేదం లేకుండా ఫీజుల దోపిడీకి తెరతీస్తుంది.బహుళా అంతస్తుల్లో హాస్టల్ వసతిని చూపుతూ ఆధునిక హంగులని,సాంకేతిక నైపుణ్యంతో కూడిన విద్యాబోధన అని చెబుతూ అమాయకపు తల్లిదండ్రులను ఆర్థికంగా కొల్లగొడుతూ పీల్చి పిప్పి చేస్తున్నారు. ఇదే కాకుండా ఉన్నత విద్యను పూర్తి చేసిన విద్యావంతులను నిరుద్యోగ యువతను సైతం కార్పొరేట్ మహమ్మారి వేధిస్తుంది.ఉద్యోగాల పేరా వారి సంస్థల్లో స్థానం కల్పించి అవసరాలకు వారి నైపుణ్యాలతో పాటు విద్యాసంస్థల అభివృద్ధికి వాడుకొని విపత్కరమైన కరోనా లాంటి పరిస్థితుల్లో విద్యావంతులను రోడ్డు పాలు చేసిన అపకీర్తి ఈ కార్పోరేట్ శక్తులకు ఉంది.కార్పొరేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు విద్యావిధానాన్ని, విద్యారంగానికి సంబంధించిన పరిపాలనను సైతం తమ కనుసన్నల్లో నియంత్రించుకుంటూ విద్యా అనే వాణిజ్య రంగంలో తనదైన శైలిలో విజయబావుటను ఎగరవేస్తుంటే పాలకులు మాత్రం చోద్యం చూస్తున్నారు.

విద్యాపరమైన పాలన యంత్రాంగాన్ని కూడా వారికి సానుకూలంగా మార్చుకుంటూ అనుకూలమైన ప్రకటనల ప్రచారంతో పలు రకాల ప్రలోభాలతో ప్రసన్నం చేసుకుంటూ కార్పొరేట్ విద్యాసంస్థల వ్యాప్తిని విస్తరించుకుంటున్నారు. విద్యాశాఖకు సంబంధించిన ఉన్నతాధికారుల చేయూతతో పాలకులు వీటికి కాపు కాస్తుడటంతో కార్పొరేట్ శక్తుల ఆగడాలు విపరీతంగా పెరిగాయి. టెక్నో ఈ టెక్నో ,డిజీ ,ఒలంపియాడ్ ఐఐటీ అనే ఆకర్షించే పేర్లతో జనాలను ఆకట్టుకుంటూ విద్యార్థులను తల్లిదండ్రులను మోసపూరిత మాటలతో అయోమయానికి గురి చేస్తున్నారు. విద్య అనేది వ్యక్తిత్వ నిర్మాణంతో పాటు ఉన్నతమైన ఆలోచనలకు ఆచరణకు నాంది కావాలి.దేశ సమగ్రతకు సమాజాభివృద్ధికి ఉపయోగపడాలి తప్ప నేడు విద్యా అనేది కార్పొరేట్ శక్తుల వాణిజ్య వనరుగా మారి కేవలం మార్కులకు, ర్యాంకులకు పట్టం కడుతూ విలువలను పారేస్తున్నారు. లక్షలలో ఫీజులు వసూలు చేస్తూ తల్లిదండ్రులను విద్యార్థులను ఇబ్బంది పెడుతున్నారు. కార్పొరేట్ విద్యాసంస్థలో పనిచేస్తున్న బోధన, బోధనేతర సిబ్బందికి పూర్తిస్థాయిలో జీతాలు చెల్లించకుండా మానసికంగా వేధిస్తున్నారు. పరిస్థితులకు అనుగుణంగా ఫీజుల నియంత్రణపై పాలకులు పూర్తిస్థాయిలో ఒక సమగ్రమైన కార్యచరణ రూపొందించాలి. కార్పొరేట్ విద్యాసంస్థల అరాచకపు ఆగడాలకు అడ్డుకట్ట వేసేలా చర్యలు తీసుకోవాలి. విద్యా వ్యవస్థను వ్యాపార ధోరణితో చూసే విద్యాసంస్థలను ఎప్పటికప్పుడు ఆకస్మికంగా తనిఖీలు చేపట్టి రాబోయే తరాలకు విద్య పట్ల విద్యా వనరుల పట్ల గౌరవాన్ని పెరిగేలా చర్యలు చేపట్టాలి.

**- వంశీకృష్ణ గౌడ్ బండి**
9550837962



## కళ్ళు



అందరికి రెండు కళ్ళు
దైత్యగురువు శుక్రాచార్యునికి మినహాయింపు
ఒక కన్ను
అందరికి రెండు కళ్ళు
కైలాసనివాసి భక్తుల శ్రేయోబిలాషి
శివునికి మినహాయింపు
మూడు కళ్ళు
అందరికి రెండు కళ్ళు
దేవరాజు అమరేంద్రునికి మినహాయింపు
వేయికళ్లు
రేవగళ్లు రెప్పవాల్చని
దేహం త్యాగం చెసే సరిహద్దు సైనికునికి
ఒళ్ళంతా కళ్ళు

**- కోటం చంద్రశేఖర్**
9492043348

## విస్ఫోటనం!

కూలిన చెట్లే మాట్లాడుతాయి
నేలరాలిన పక్షులే నిలదీస్తాయి
చెల్లాచెదురైన జంతుజాలమే
నలు దిశలా ప్రచార రథాలవుతాయి!

గాయాలకు మందొక్కటే సరిపోదు
నిలువ నీడ లేని చోట
మూగజీవాలు సైతం
తిరుగుబాటు జెండా లౌతాయి!

మనకెందుకులేనని
మనం చెవులు మూసుకున్నా
న్యాయదేవత స్వయంగా వింటది
రంగ ప్రవేశం చేసి అండై నిలుస్తది!

అడవి ఎవరి జోలికి పోదు
సకల జీవరాశులను
కోడి పిల్లల్ని చేసుకుని
కొమ్మల చాటున దాచుకుంటది!



స్వార్థం మితిమీరినప్పుడు
తనతో తాను ఘర్షించుకుని
నిలువెత్తు అగ్ని జ్వాలై
రేపటి మనుగడని ప్రశ్నార్థకం చేస్తుంది!

పంచభూతాలతో
ఎవరు చెలగాటమాడినా
ఎప్పుడైనా ఒక ప్రళయమే
ఊహించని ఒక విస్ఫోటనమే!!

**- కోట్ల వెంకటేశ్వర రెడ్డి**
9440233261.

## పరువు హత్యాలా?
# అహంకారపు అకృత్యాలా?





వేరే కులం, వేరే మతం వారిని ప్రేమించారన్న కారణంతో కొన్ని చోట్ల కూతుర్ని, మరికొన్ని చోట్ల ఆమె ప్రేమించినవాడిని బలితీసుకుంటున్న అమానుష దృశ్యాలు మన చుట్టూ నిత్య కృత్యంలా మారాయి. చిన్నతనం నుంచి ఎంతో అల్లారు ముద్దగా పెంచిన తమ పిల్లలని ఎదిగిన తరువాత తన ఇష్టానుసారం నచ్చిన వాడిన ప్రేమించి పెళ్లి చూసుకోవడం నేరంగా చూస్తున్న కొంత మంది తల్లిదండ్రులు పరువు అనే భ్రమలో విచక్షణ మరిచి ప్రవర్తిస్తున్నారు.

పరువు హత్యలు అనే ముసుగులో కన్న వారిని క్రూరంగా చంపుకుంటున్నారు, ఇది పరువు కోసం కాదు - కుల దురహంకారపు అకృత్యం.

తెలుగు రాష్ట్రాల్లో పెరిగిన పరువు హత్యల పేరిట జరుగుతున్న దురహంకార హత్యలు - ఇది ప్రేమ మీద మాత్రమే దాడి కాదు, కులం, మతం, మనిషి మనుగడ మీద దాడి!

మిర్యాలగూడలో ప్రణయ్, సూర్యాపేటలో కేసులు మీడియా లోకానికి తెలిసినవే. కానీ ప్రతి రోజు ఇలాంటివి ఎన్నో సమాజంలో జరుగుతున్నాయి. అలాంటి వాటిల్లో ఇటీవల జరిగిన కొన్ని సంఘటనలు మావత్వానికి మాయని మచ్చగా, కుల, మతోన్మాదదానికి పరాకాష్టగా మారాయి..

అనంతపురం జిల్లాలో తండ్రి,తన కూతురు వేరే కులం వాడిని ప్రేమించిందనే కారణంతో దారుణంగా హత్య చేయడం,హయత్ నగర్‌లో కానిస్టేబుల్ గా పనిచేస్తున్న చెల్లెలు కులాంతర వివాహం చేసుకుందని నడిరోడ్డుపై తమ్ముడు నరికి చంపడం, చిత్తూరు జిల్లాలో ప్రేమించి మతాంతర వివాహం చేసుకున్న యువతి అనుమానాస్పద మృతి. ఇలాంటివి ఎన్నో ఇటీవల కాలంలో మానవ సంబంధాలను ఛిద్రం చేస్తూ మనగడను ప్రశ్నార్థకం చేస్తున్నాయి,. రక్త సంబంధికులే రాక్షసుల్లా ప్రవర్తిస్తున్న సంఘటనలునానాటికి పెరుగుతున్నాయి..

క్షణికవేశంలో చేస్తున్న పనులకు జీవితాంతం తమ కుటుంబాలలోను క్షోభను మిగిలిస్తున్నారు.. వేరే కులం, వేరే మతం వారిని ప్రేమించారని కన్న పిల్లలని చంపడం పరువా? కాదు మానవత్వానికి మాయని మచ్చ, ఆటవిక క్రూరత్వానికి పరాకాష్ట, అది గౌరవం కాదు - అది ఓ క్రూరమైన అహంకారపు చీకటి కోణం, ఇలాంటి చర్యల వలన పరువు పెరగటం కాదు వున్న పరువు పోయి జీవితాంతం నేరస్థుడిగా మిగిలి కుటుంబాలకు క్షోభను మిగిలించడం తప్ప ఏమి ఉపయోగం ఉండదు.

**స్త్రీల స్వేచ్ఛపై నియంత్రణ**

అమ్మాయి తనకు ఇష్టమైన వ్యక్తిని ప్రేమించడం, వివాహం చేసుకోవాలనుకోవడం వంటి విషయాలు కొన్ని కుటుంబాల్లో తట్టుకోలేరు. వారు తీసుకునే నిర్ణయాన్ని అవమానంగా భావించి హత్యలు చేస్తున్నారు.

'మీ ఇంటి పిల్ల పరువు తక్కువ పని చేసింది?' అన్న మాటలు వింటే తట్టుకోలేమనే భయం. తాతలు, పినతండ్రులు, బంధువుల మాటల వల్ల కుటుంబ పెద్దల గౌరవాన్ని కాపాడుకోవాలనే మానసిక స్థితిలో హింసకు పాల్పడుతున్నారు.

'మా ఇంట్లో ఇలాంటివి జరుగటం సిగ్గు' అని భావించి, అది తప్పు కాకపోయినా పిల్లలపై కోపాన్ని పెంచుకొని ప్రాణాలు తీయడం లాంటి అసహనంలో విచక్షణ మరిచి పెద్దలు ఒక సైకోలా వ్యవహరిస్తున్నారు. సహ జీవనం...సమాజం వీటిని ఒప్పుకోకపోవడం, కుటుంబ గౌరవం దెబ్బతింటుందనే అపనమ్మకంతో హత్యలకు పూనుకుంటున్నారు. పెద్దలు, కుటుంబ సభ్యులు పిల్లల మానసిక స్థితిని, ప్రేమను,అభిప్రాయాలను ఆలోచనలను అర్థం చేసుకోలేకపోవడం. ఎన్ని కఠిన చట్టాలు ఉన్నా - మారాల్సింది ఆలోచనా విధానం.

ఈ పరువు హత్యలు నివారించడానికి అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా వుంది. కుటుంబాలలో, పాఠశాలల్లో, గ్రామస్థాయిలో ప్రేమ, సంబంధాలు, వివాహ స్వేచ్ఛ, వ్యక్తిగత హక్కులపై అవగాహన కల్పించాలి. 'పరువు' అన్నది ప్రాణాల కంటే పెద్దది కాదని తెలియ చేయాలి.

పరువు హత్యలకు ప్రత్యేక చట్టాలు రూపొందించాలి. అతి త్వరగా విచారణలు జరిపి శిక్షలు అమలు చేయాలి. దోషులెవ్వరైనా క్షమించరాదని న్యాయవ్యవస్థ స్పష్టంగా చాటాలి. పిల్లలపై పట్టు కాదు, ప్రేమతో బంధం అవసరమని తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలి. తల్లిదండ్రులు పిల్లల అభిప్రాయాలను వినే పరిస్థితిని కల్పించాలి. ప్రేమ, వయసు, అర్థం చేసుకోవడం, సంయమనం అనే అంశాలపై ప్రత్యేకంగా శిక్షణ ఇవ్వాలి. సంబంధాల్లో స్పష్టత, బాధ్యత అనే భావనలు అనుభవంలోకి వచ్చే విధంగా సొంతంగానే ఎదగాలి.

అమ్మాయిలకు స్వేచ్ఛ, విద్య, ఆత్మవిశ్వాసం ఇవ్వాలి. వారు తమ నిర్ణయాలు తీసుకునే ధైర్యాన్ని కలిగి ఉండాలి. మత, కుల సంఘాల నేతలతో చర్చలు,కుల సంఘాలు, మత నాయకులు ప్రగతిశీలమైన సందేశాలు ఇచ్చేలా ఒత్తిడి తేవాలి. మతాల పేరుతో హింసను ప్రేరేపించే కార్యక్రమాలు నియంత్రించాలి. క్షేత్ర స్థాయిలో అవగాహన కల్పించాల్సి ఉంది. గ్రామాల్లో, క్షేత్ర స్థాయిలో వీటి పట్ల స్వచ్ఛంద సంస్థలు, పోలీస్‌లు మొదలైన వారు వీటి పట్ల అవగాహన కల్పించాలి. ఈ మార్గాలు సమగ్రంగా అమలవుతే పరువు హత్యలు అరికట్టగలం. పరువు కోసం ప్రాణాలు తీసే సమాజం కన్నా ప్రేమ కోసం ప్రాణాలు కాపాడే సమాజమే అవసరం.

కులం, మతం కంటే ముందు మనమంతా మనుషులం అని గుర్తుంచుకోవాలి. ఏ కులం, మతం కూడా ప్రేమను ద్వేషించదు చంపమని చెప్పదు, మనిషి ఏర్పరుచుకున్న పరువు అనే భ్రమలో విచక్షణ మరిచి కొందరు ఆడుతున్న వికృత క్రీడలు ఇవి ఏ సమాజం వీటిని హర్షించదు. మహాకవి గురజాడ 'మతములన్నియు మాసిపోవును...జ్ఞానమొక్కటె నిలిచి వెలుగును... అంత స్వర్గ సుఖంబులన్నవి అవని విలసిల్లున్' కొంత మంది యువకులు పుట్టుకతో వృద్ధులుగా కాకుండా ఆలోచనాపరులుగా మసులుకోవడం చాలా అవసరం. నేటి యువత నిర్ణయాలు తాత్కాలిక ఫలితాలను ఆశించడం వల్ల ఈ దారుణాలు చోటు చేసుకుంటున్నాయి.

**- జి. అజయ్ కుమార్**

# భూ సమస్యల పూర్తి పరిష్కారమే లక్ష్యంగా భూ భారతి చట్టం

- పెండింగ్ లో ఉన్న సాదా బైనామా దరఖాస్తులకు మోక్షం
- 30 రోజులలో భూమి మ్యూటేషన్ దరఖాస్తుల పరిష్కారం
- భూమికి భూదార్ సంఖ్య కేటాయింపునకు ప్రణాళిక
- భూ భారతి చట్టంలో రెండంచెల అప్పీల్ వ్యవస్థ ఏర్పాటు
- కలెక్టర్ పమేలా సత్పతి




కరీంనగర్, ఏప్రిల్17 (మనం బ్యూరో) భూ సమస్యల పూర్తి పరిష్కారమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం నూతన ఆర్వోఆర్ భూభారతి చట్టం రూపకల్పన చేసిందని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. భూ భారతితో ఏళ్ల తరబడి పెండింగ్ లో ఉన్న భూసమస్యలు పరిష్కారం కానున్నాయని అన్నారు.గురువారం తిమ్మాపూర్ మండలంలోని తిమ్మాపూర్ రైతు వేదికలో, గన్నేరువరంలోని శ్రీ వెంకటేశ్వర ఫంక్షన్ హాల్లో నిర్వహించిన భూభారతి చట్టం అవగాహన కార్యక్రమాల్లో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అదనపు కలెక్టర్ లక్ష్మి కిరణ్ తో కలిసి పాల్గొన్నారు.భూ భారతి చట్టంలోని వివిధ అంశాలను కలెక్టర్ రైతులకు, ప్రజలకు ఒక్కొక్క సెక్షన్, అంశం వారీగా ద్వారా వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూ సమస్యలు పరిష్కరించడమే లక్ష్యంగా ప్రభుత్వం రూపొందించిన భూ భారతి (రికార్డు ఆఫ్ రైట్స్ ఇన్ ల్యాండ్) చట్టం 2025 అమల్లోకి వచ్చిందని అన్నారు. ముందుగా రాష్ట్రంలోని 4 మండలాలలో పైలెట్ ప్రాజెక్టు కింద ఈ చట్టం అమలు చేస్తున్నారని తెలిపారు. ఈ చట్టంపై రైతులకు అవగాహన కల్పించేందుకు కరీంనగర్ జిల్లాలో ఏప్రిల్ 17 నుంచి ఏప్రిల్ 30 వరకు ప్రతి మండల కేంద్రంలో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని అన్నారు. భూ భారతి చట్టం ప్రకారం ఏ సమస్యను ఏ అధికారి... ఎన్ని రోజులలో పరిష్కరించాలి.. అది పరిష్కారం కాకుంటే ఎవరికి అప్పీల్ చేయాలనే దానిపై ప్రభుత్వం స్పష్టమైన మార్గదర్శకాలు విడుదల చేసిందని తెలిపారు. సీసీఎల్ఏ కు వెళ్లే అవసరం లేకుండా జిల్లా స్థాయిలోనే భూ సమస్యలను పరిష్కరించుకునేందుకు రెవెన్యూ డివిజన్ అధికారికి, కలెక్టర్ కు అధికారాలు కల్పించారని తెలిపారుభూ సమస్యలు పరిష్కరిస్తూ అధికారులు జారీ చేసిన ఉత్తర్వులపై అభ్యంతరాలు ఉంటే భూ భారతి చట్టం ప్రకారం అప్పీల్ చేసుకునే అవకాశం కూడా ఉందని తెలిపారు. రెవెన్యూ డివిజన్ అధికారి నిర్ణయం సరైంది కాదని భావిస్తే కలెక్టర్ వద్ద, కలెక్టర్ నిర్ణయంపై అభ్యంతరం ఉంటే భూమి ట్రిబ్యునల్ వద్ద అపీల్ చేసుకోవచ్చని అన్నారు. గతంలో ధరణి వ్యవస్థ ఉన్నప్పుడు ఏదైనా అభ్యంతరాలు ఉంటే సివిల్ కోర్టుకు మాత్రమే వెళ్లాల్సి ఉండేదని, నేడు ఆ అవసరం లేకుండా అప్పీల్ వ్యవస్థకు అవకాశం కల్పించిందని అన్నారు. గతంలో తహసిల్దార్ స్థాయిలో పరిష్కారం అయ్యే చిన్న సమస్యలు కూడా కలెక్టర్ దగ్గరికి వచ్చేవని అన్నారు. వేల సంఖ్యలో దరఖాస్తులు ఉండడంవల్ల పరిష్కరించడంలో జాప్యం జరిగేదని తెలిపారు. భూభారతి ద్వారా కిందిస్థాయి అధికారులకు కూడా బాధ్యతలు అప్పగించారని, దీనివల్ల చిన్న సమస్యలు మండల స్థాయిలోనే త్వరితగతిన పరిష్కారం అవుతాయని తెలిపారు. ప్రతి గ్రామంలో రెవెన్యూ రికార్డులు తయారు చేసి, ప్రతి సంవత్సరం గ్రామాలలో రికార్డు డిస్ ప్లే చేయడం జరుగుతుందని అన్నారు. రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రతి గ్రామంలో గ్రామ పరిపాలన అధికారులను నియమించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. మనిషికి ఆధార్ కార్డు లాగా భూమికి భూదార్ సంఖ్య కేటాయింపు ప్రణాళిక చేస్తుందని, దీని ద్వారా భూ ఆక్రమణలకు చెక్ పెట్టవచ్చని అన్నారు. ప్రస్తుతం ధరణి లో ఉన్న భూ రికార్డులు భూ భారతి చట్టంలో కొనసాగుతాయని తెలిపారు.

భూ హక్కుల రికార్డుల్లో తప్పుల సవరణకు అర్హులైన వారు జిల్లాలో నూతన చట్టం అమల్లోకి వచ్చిన ఏడాదిలోగా దరఖాస్తు చేసుకోవాలని, ఆ దరఖాస్తులను పరిశీలించి రెవెన్యూ డివిజన్ అధికారి, జిల్లా కలెక్టర్ ఒక నిర్ణయం తీసుకుంటారని అన్నారు. దరఖాస్తుదారునికి ఏమైనా అభ్యంతరాలు ఉంటే కలెక్టర్, భూమి ట్రిబ్యూనల్ లో అప్పీల్ చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు.

భూ భారతి పోర్టల్ లో ఎకరం భూమి మ్యూటేషన్ కోసం 2500 రూపాయల ఫీజు చెల్లించాలని, దరఖాస్తు తో పాటు వారసత్వ ఒప్పంద పత్రం లేదా వీలునామా కాపీ, నిర్దేశించిన తేదీ నుంచి భూమి సర్వే పటం జత చేయాలని, ఈ దరఖాస్తుల పై తహసిల్దార్ 30 రోజుల్లోగా విచారణ చేపట్టి నిర్ణయం తీసుకుంటారని అన్నారు. గడువు తర్వాత ఆటోమేటిక్ గా మ్యూటేషన్ జరుగుతుందని అన్నారు. పెండింగ్ లో ఉన్న సాధా బైనామా పరిష్కారం కోసం భూ భారతి చట్టంలో ప్రభుత్వం అవకాశం కల్పించిందని అన్నారు. పిఓటి, ఎల్.టి.ఆర్, సీలింగ్ చట్టాల ఉల్లంఘనలు లేని దరఖాస్తులను క్రమబద్ధీకరణ చేసే నాటికి స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజు , 100 రూపాయల అపరాధ రుసుం వసూలు చేసి సర్టిఫికెట్ జారీ చేస్తారని అన్నారు. హక్కుల రికార్డులు వివరాలను నమోదు చేసి పాసు బుక్ జారీ చేస్తారని అన్నారు.

వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్, మ్యూటేషన్ ఒకే రోజు ఉంటాయని అన్నారు.

కొనుగోలు, దానం, తనఖా, బదిలీ, భాగం పంపకాల ద్వారా భూమిపై హక్కులు సంక్రమిస్తే తహసిల్దార్ రిజిస్ట్రేషన్ చేసి హక్కుల రికార్డులు మార్పులు చేసి పట్టాదార్ పాస్ పుస్తకం జారీ చేస్తారని తెలిపారు. 300 రూపాయల ఫీజుతో పాస్ బుక్ జారీ చేస్తారని అన్నారు.భూ భారతి చట్టం పై ఏమైనా సందేహాలు ఉంటే తీర్చడానికి అధికారులు ఎప్పుడూ సిద్ధంగా ఉంటారని అన్నారు. దరఖాస్తుదారులకు అవసర_మైన ఉచిత న్యాయ సలహాను ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజన్ అధికారి మహేశ్వర్, జిల్లా వ్యవసాయ అధికారి భాగ్య లక్ష్మి, తహసీల్దార్లు, వివిధ వర్గాల ప్రజలు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## ఐఎన్టిఎస్ఓ పరీక్షలో శ్రీ చైతన్య టెక్నో విద్యార్థుల ప్రతిభ




మంచిర్యాల, ఏప్రిల్ 17 (మనం న్యూస్): దేశవ్యాప్తంగా నిర్వహించిన ఐఎన్టిఎస్ఓ పరీక్షలో మంచిర్యాల జిల్లా మంచిర్యాల అత్తనం లోని శ్రీ చైతన్య టెక్నో స్కూల్ లక్ష్మీనగర్ బ్రాంచ్ విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించి అనేక బహుమతులు గెలుచుకున్నారు. విద్యార్థులు హర్షిత్ రావు ట్యాబ్ , జిడ్డిగి అక్షిత స్మార్ట్ వాచ్ లను గెలుచుకున్నారు. దీనితో పాటు మిగిలిన 50 మంది విద్యార్థులు వివిధ బహుమతులు గెలుచుకున్నారు. గురువారం స్కూల్ లో జరిగిన అభినందన సభలో ప్రతిభ విద్యార్థులను అదేవిధంగా నాసా ప్రాజెక్టులలో దేశవ్యాప్తంగా మొదటి బహుమతి పొందిన విద్యార్థులను కూడా ఈ సందర్భంగా ప్రశంసించారు. ఈ అభినందన సభలో ఎ.జి.ఎం . అరవింద్ రెడ్డి, ప్రిన్సిపాల్ అయూబ్, తెలంగాణ రాష్ట్ర సమన్వయకర్త జయరాజ్ , కోఆర్డినేటర్లు నాగరాజు, జయశ్రీ, ఇంచార్జు ప్రియాంక , అనగమత, నాసా ఇంచార్జ్ స్వాతి ప్రియాంక లు పాల్గొన్నారు .ఈ సందర్భంగా విద్యార్థులకు బహుమతులను పతకాలను అందజేశారు.

## భాదితులను పరామర్శించిన ఎమ్మెల్యే



గంగాధర, ఏప్రిల్ 17 (మనం న్యూస్): గంగాధర మండలం ఉప్పర మల్యాల గ్రామానికి చెందిన గుజ్జటి శంకర్ ను చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పరామర్శించారు. శంకర్ గత కొన్ని నెలలుగా గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతూ కరీంనగర్ లోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స కోసం వెళ్లగా వైద్యులు గుండెలోని వాలవ్స్ మూసుకోపోయాయని, దీనికి ఓపెన్ హార్ట్ సర్జరీ చేయాలని, సుమారు 8 లక్షల వరకు ఖర్చు అవుతుందని తెలపడంతో బాధితుడు శంకర్ గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులతో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంను కలువగా స్పందించిన ఎమ్మెల్యే మెరుగైన చికిత్స కోసం హైదరాబాదులోని నిమ్స్ ఆసుపత్రి వైద్యులతో మాట్లాడి శంకర్ కు ఆరోగ్యశ్రీ సేవల కింద కంటే ఖర్చులు ఎక్కువ కావడంతో వైద్య ఖర్చుల నిమిత్తం ఐదు లక్షల ఎల్ఓసి ని మంజూరు చేయించారు. శస్త్ర చికిత్స అనంతరం డిస్చార్జ్ అయినా శంకర్ ఇంటికి రావడంతో విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే ఉప్పర మల్యాల లోని బాధితుడు శంకర్ ను కలిసి పరామర్శించి ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్నారు. కాగా అదే గ్రామంలోని బావు నారాయణ కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతూ వైద్య ఖర్చుల నిమిత్తం ఎమ్మెల్యేను కలవగా నారాయణకు 5 లక్షల రూపాయల ఎల్ఓసిని మంజూరు చేయించారు.

ఆపరేషన్ తర్వాత ఇంటికి వచ్చిన బాధితుడు నారాయణను పరామర్శించారు. ఈ సందర్భంగా బాధితులు గుజ్జటి శంకర్, బావు నారాయణ ఆపద్బాంధవుడిలా తమకు పెద్దన్నగా అండగా నిలిచిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే వెంట కురిక్యాల సింగిల్ విండో చైర్ పర్సన్ వెలిచాల తిరుమల్ రావు, నాయకులు రామిడి రాజిరెడ్డి, కర్ర బాపురెడ్డి, ముద్దం నగేష్ యాదవ్, దోమకొండ మహేష్ తదితరులు ఉన్నారు.

## మహిళా హక్కుల సాధనకు పోరాటాలను ఉధృతం చేస్తాం

- ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి




కరీంనగర్, ఏప్రిల్17 (మనం న్యూస్) : మహిళా హక్కుల పరిరక్షణ సాధనే లక్ష్యంగా, అంబేద్కర్, పూలే ఆశయాల సాధన దిశగా ఐద్వా తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో బస్సు యాత్ర సాగుతుందని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి అన్నారు. మహిళా హక్కుల పరిరక్షణ యాత్ర గురువారం హనుమకొండ, హుజురాబాద్ మీదుగా కరీంనగర్ కు చేరుకుంది.

ఈ సందర్భంగా తెలంగాణ చౌకు వద్ద ఐద్వా కరీంనగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో యాత్ర బృందానికి ఘనస్వాగతం పలికారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగంలో పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి స్త్రీల సమాన హక్కుల గురించి పొందుపరిచిన మహోన్నతమైన వ్యక్తి అన్నారు. మహిళా హక్కుల పరిరక్షణ సాధన కోసం అఖిలభారత ప్రజాతంత్ర

మహిళా సంఘం కృషి చేస్తుందని అన్నారు. దేశంలో సగభాగం ఉన్న మహిళలకు అడుగడుగునా ఆటంకాలే ఎదురవుతున్నాయని అన్నారు. పనిచేసే చోట లైంగిక వేధింపులు, ఇంట్లో వరకట్న వేధింపులు బయట హత్యలు అత్యాచారాలు అధికమయ్యాయని కఠినంగా శిక్షించవలసిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మొద్దు నిద్రలో ఉన్నాయని అన్నారు. మహిళలపై

అఘాయిత్యాలు జరిగినప్పుడే హడావిడి చేసి చేతులు దులుపుకుంటున్నారని మహిళలపై అఘాయిత్యాలు జరగకుండా కఠిన చట్టాలు చేయాలని, ఫాస్ట్ ట్రాక్ పోర్టుల ద్వారా సమస్యలను త్వరగా పరిష్కరించాలని బాధ్యులైన దుండగులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. బాలికలు మహిళలపై జరుగుతున్న హింసను లైంగిక వేధింపులను అరికట్టి

మహిళలకు భద్రత కల్పించాలని అన్నారు. రాష్ట్రంలో దేశంలో గంజాయి మద్యం బెల్ట్ షాపులు మతక ద్రవ్యాల విక్రయాలు విచ్చలవిడిగా జరుగుతున్నాయని, వీటిని అరికట్టి కఠినంగా శిక్షించాలన్నారు. ప్రజా పంపిణీ వ్యవస్థలో 14 రకాల నిత్యాసర వస్తువులను సరఫరా చేయాలని, కులాంతర వివాహాలకు రక్షణ చట్టం తీసుకురావాలని అన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని. మహిళలకు నెలకు 2500 రూపాయలు అన్నారు. కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా మహిళా సమస్యలను అధ్యయనం చేసి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు వినతిపత్రాలు అందిస్తామని పరిష్కరించని యెడల రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని అన్నారు. పరిరక్షణ యాత్రకు, రైతు సంఘం మాజీ కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గుడికందుల సత్యం, రైతు సంఘం అధ్యక్షులు వర్ణ వెంకటరెడ్డి, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు సాగర్, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జి .తిరుపతి, నరేష్ పటేల్ సంపూర్ణమద్దతు తెలిపారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షురాలు ఆర్ అరుణ జ్యోతి, రాష్ట్ర సహాయ కార్య దర్శిలు కే.ఎన్ ఆశలత, నల్లిగంటి రత్నమాల, జిల్లా ప్రధాన కార్యదర్శి కోనేటి నాగమణి, ఉపాధ్యక్షురాలు ధ్యావా అన్నపూర్ణ,పాండ్రాళ్ల దేవేంద్ర, నగర కార్యదర్శి చేనిరోజా, సహాయ కార్యదర్శి మంచినీళ్ల లావణ్య, జిల్లా కమిటీ, సభ్యులు ఉప్పునూటి లక్ష్మి,మేదర నాగమణి, టి. భవాని, ఎం. రామ, గొలుసుల రజిని, పోతర్ల మానస, తారపాకల మున్న, అంజలి, తదితరులు పాల్గొన్నారు.

## భవిష్యత్తు కాలంలో కాంగ్రెస్‌కి తగిన గుణపాఠం చెప్తారు



మంచిర్యాల,ఏప్రిల్ 17(మనం న్యూస్): భవిష్యత్తు కాలంలో కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్తారని బిజెపి కన్వీనర్ ఎక్స్ ఎమ్మెల్యే అమ్ము రాజుల శ్రీదేవి అన్నారు. అంబేద్కర్ జయంతి పది రోజుల వేడుకలలో భాగంగా జయంతి వేడుకలను జిల్లా కన్వీనర్ ఎక్స్ ఎమ్మెల్యే అమ్ము రాజుల శ్రీదేవి ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు కోడి రమేష్ , మ్మంచిర్యాల జిల్లా నేన్నెల మండలం కుషనపల్లి గ్రామంలో గ్రామస్తులతో యువకులతో ఎస్సీ కాలనీలో రాజ్యాంగ రాజ్యాంగ పరిమళం ప్రతిజ్ఞ చేయించారు . వారు మాట్లాడుతూ, జై బాపు జై భీమ్ జై సమిదాన్ అనే అర్హత ఈ కాంగ్రెస్ పార్టీకి ఉన్నదా, దొంగే దొంగ అన్న రీతిలో అంబేద్కర్ ను నయవంచన చేసి మోసం చేసి రాజకీయపరంగా ఓడ గొట్టి ఎంత అవమాన పరిచాలో అంత అవమాన పరిచిన ఈ కాంగ్రెస్ పార్టీ జై భీమ్ అనే నైతిక అర్హత కూడా లేదుని, ప్రజలు అమాయకులు కాదని వాళ్లకు అన్ని తెలుసని, గ్రహిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో వెన్నెల మండల అధ్యక్షులు శేఖర్ మాజీ అధ్యక్షులు శైలేందర్ సింగ్ మంచిర్యాల జిల్లా కన్వీనర్ కోట వంశీ, బూత్ అధ్యక్షులు జగదీష్, సత్యనారాయణ, నరేష్ ,నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు

- వరి కోనుగోలు కేంద్రాలు ప్రారంభించిన ఏఎంసి ఛైర్మన్ గోపిక జితేందర్ రెడ్డి

వెల్గటూర్, ఏప్రిల్ 17 (మనం న్యూస్): రైతులు గ్రామాల్లో దళారులను నమ్మి మోసపోవద్దని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోని వరి ధాన్యాన్ని విక్రయించాలని మార్కెట్ కమిటీ చైర్మన్ గుండాటి గోపిక జితేందర్ రెడ్డి రైతులకు సూచించారు. గురువారం ఎండపల్లి మండలంలోని గుల్లకోట ,రాజారాంపల్లి, వెల్గటూర్



మండలం రాంనూర్ గ్రామాలలో సేర్ఫ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాలు స్థానిక నాయకులతో కలసి పారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోనుగోలు కేంద్రాల్లో సమస్యలు తలెత్తకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకున్నామని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు మిల్లులకు తరలించాలని నిర్వాహకులకు సూచించారు. కార్యక్రమంలో ఇన్చార్జ్ తాహసిల్దార్ ఎడ్ల అనిల్ కుమార్, వెల్గటూర్ తాహసిల్దార్ శేఖర్, ఏఎంసి వైస్ చైర్మన్ తిరుపతి, సహకార సంఘాల చైర్మన్ లు గూడ రాంరెడ్డి, గోలి రత్నాకర్, ఏపీఎం చంద్రకళ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తాటిపర్తి శైలేందర్ రెడ్డి, తాజా మాజీ ఎంపీటీసీ గాజుల మల్లేశం, మద్దుల గోపాల్ రెడ్డి, మెరుగు మురళి గౌడ్,గుండాటి సందీప్ రెడ్డి,తిరుపతి సతీష్ గంగారం, సెర్ప్ సీసీలు, మహిళా సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలో పెయింటింగ్ పనులు నిలిపివేయాలని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు



గంగాధర, ఏప్రిల్ 17, (మనం న్యూస్): గత ప్రభుత్వ హయాములో ప్రభుత్వ పాఠశాల భవనానికి మరమ్మత్తులు చేయించిన బిల్లులు ఇప్పటివరకు రాలేదని, మరమ్మత్తులు చేసిన నా యొక్క బిల్లులు రాక ముందే మరో గుత్తేదారు పెయింటింగ్ పనులు చేయిస్తున్నాడని, ఆ యొక్క పెయింటింగ్ పనులను నిలిపివేయాలని ఉప్పర మల్యాల గ్రామ సర్పంచ్ బొల్లాడి మంజుల శ్రీనివాస్ రెడ్డి స్థానిక పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ. వంశీకృష్ణ కు ఫిర్యాదు చేశారు.

మన ఊరు - మనబడి కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పాఠశాల భవనాన్ని మరమ్మత్తులు చేయించాలని గత ప్రభుత్వం ఆదేశించగా అధికారుల ఒత్తిడి మేరకు గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల భవనానికి మైనర్ రిపేరింగ్, ఎలక్ట్రిషన్, వాటర్ సప్లై, వాటర్ ట్యాంకులు, మరుగుదొడ్లు, డైనింగ్ హాల్ మొదలగు పనుల నిర్మాణం చేశామని అన్నారు.

ఈ యొక్క నిర్మాణం పనులకు 30 లక్షలు కేటాయించగా 25 లక్షల వరకు పనులు పూర్తి చేసినామని, అట్టి పనులకు బిల్లులు రాకముందే మరో గుత్తేదారు పాఠశాల భవనానికి పెయింటింగ్ పనులు చేస్తున్నాడని, మా యొక్క బిల్లులు వచ్చేంత వరకు అట్టి పెయింటింగ్ పనులు నిలిపివేయాలని ఫిర్యాదులో కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జే ఏ సి జిల్లా అధ్యక్షుడు జోగు సాగర్, మండల ఫోరం అధ్యక్షుడు మడ్లపెల్లి గంగాధర్, సర్పంచులు వేముల దామోదర్, బోల్లాడి శ్రీనివాస్ రెడ్డి, రేండ్ల శ్రీనివాస్ వడ్లూరి ఆదిమల్లు పాల్గొన్నారు.

## బత్తుల సిద్దేశ్వర్ దీక్ష విరమింపజేయాలి

- బీసీల న్యాయమైన డిమాండ్లు నెరవేర్చాలి
- మంచిర్యాలలో బీసీ సంఘాల నిరసన ప్రదర్శన



మంచిర్యాల, ఏప్రిల్ 17(మనం న్యూస్): ఢిల్లీలో ఆమరణ దీక్ష చేస్తున్న బత్తుల సిద్దేశ్వర్ దీక్ష విరమింపజేయాలిని, బీసీల న్యాయమైన డిమాండ్లు నెరవేర్చాలని డిమాండ్ చస్తూ గురువారం మంచిర్యాలలో వివిధ బీసీ సంఘాల నాయకులు ,కార్యకర్తలు నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, బీసీ వర్గాల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం గత 17 రోజులుగా దేశ రాజధాని ఢిల్లీలో ఆమరణ దీక్ష చేస్తున్న హిందూ బీసీ మహా సభ అధ్యక్షులు బత్తుల సిద్దేశ్వర్ దీక్ష విరమణకు కేంద్ర ప్రభుత్వం సత్వరమే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. బత్తుల సిద్దేశ్వర్ దీక్షకు సంఘీభావంగా గురువారం రోజున మంచిర్యాల బీసీ భవన్లో వారు ప్రదర్శన నిర్వహించారు. దేశవ్యాప్త జన గణనలో కులగణన చేపట్టాలని, తెలంగాణ బీసీ రిజర్వేషన్ బిల్లుని రాజ్యాంగపు 9 వ షెడ్యూల్లో చేర్చాలన్న డిమాండ్లకు మద్దతుగా బత్తుల సిద్దేశ్వర్ దేశ రాజధాని లో ఆమరణ దీక్ష చేస్తున్నారని, ఈ దేశంలో మెజార్టీ వర్గమైన బీసీల న్యాయమైన డిమాండ్ల విషయంలో దాగుడుమూతలు ఎందుకని వారు ప్రశ్నించారు. ఎన్నికల ప్రచార సమయంలో అధికారంలోకి వచ్చిన వెంటనే కుల గణన చేపడతామని హామీనిచ్చిన నరేంద్ర మోడీ ప్రభుత్వం నేడు బీసీలను మోసగిస్తున్నదని తెలిపారు. బీసీల లిస్టులో ముస్లిములు ఉన్నారనే సాకుతో తెలంగాణ బిల్లును వ్యతిరేకిస్తున్న బిజెపి నాయకులు తాము అధికారంలో ఉన్న గుజరాత్, కర్ణాటకల్లో ముస్లింలకు బీసీ హోదా కల్పించింది నిజం కాదా అంటూ ప్రశ్నించారు. అగ్రవర్ణాల ఒత్తిళ్లకు తలొగ్గి బీసీల న్యాయమైన డిమాండ్ల విషయంలో సాకులు వెతకడం మానుకోవాలని కోరారు. బీసీనని చెప్పుకుని ఓట్లడుగుతున్న నరేంద్ర మోడీ బీసీల న్యాయమైన డిమాండ్లను తక్షణం నెరవేర్చాలని కోరారు. న్యాయమైన హక్కుల కోసం బీసీ బిడ్డలు సమరశీలంగా ఉద్యమించాలని బీసీ ఐక్య వేదిక నాయకులు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీసీ ఐక్య వేదిక జిల్లా అధ్యక్షులు కనుకుంట్ల మల్లయ్య, సామాజిక న్యాయ వేదిక కన్వీనర్ రంగు రాజేశం, బీసీ రాజ్యాధికార సమితి జిల్లా కోఆర్డినేటర్ చలమల్ల అంజయ్య, రిటైర్డు ఎంఇవో శ్రీరామోజు కొండయ్య, బీసీ సబ్ ప్లాన్ సాధన సమితి కన్వీనర్ మోతె రామ దాసు, వేముల అశోక్, కొండ శంకరయ్య, మోర చరణ్, కర్నాల మధు, కొండపాక ప్రభాకర్, రవీందర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీల్లో ఆటపాటలతో విద్యాబోధన

- కలెక్టర్ పమేలా సత్పతి



కరీంనగర్ ,ఏప్రిల్17( మనంన్యూస్) అంగన్వాడీ కేంద్రాలలో ఆటపాటలతో కూడిన పూర్వ ప్రాథమిక విద్య బోధిస్తున్నామని, వచ్చే విద్యా సంవత్సరంలో ఆరేండ్లలోపు పిల్లలందరినీ అంగన్వాడీల్లో చేర్పించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు.ఐసిడిఎస్, కరీంనగర్ రూరల్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో అంగన్వాడీల్లో పూర్వ ప్రాథమిక విద్యకు ఉపయోగించే బోధన ఉపకరణాలను ఎల్ ఎం డి కాలనీలోని దుర్గాబాయి దేశ్ముఖ్ మహిళా శిశు వికాస కేంద్రంలో ప్రదర్శించారు.

ఈ ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అంగన్వాడీల్లో ప్రతి నెలా ఏ సిలబస్ బోధించాలో నిర్దిష్టమైన ప్రణాళిక ఉంటుందని అన్నారు. చిన్నారుల మానసిక పరిపక్వత కోసం ప్రత్యేకంగా సిలబస్ తయారు చేశామని తెలిపారు. అంగన్వాడీ టీచర్లకు నూతన సిలబస్ లో ప్రత్యేక శిక్షణ ఇచ్చామని అన్నారు. ఆటపాటలతో కూడిన అంగన్వాడీ కేంద్రాల్లో ఆరు సంవత్సరాల లో పిల్లలందరినీ చేర్పించాలని కోరారు. ఈ ప్రదర్శనశాలలో అంగన్వాడీల్లో బోధించే పరికరాలు, నెలవారీగా సిలబస్ వివరాలు, కిచెన్ గార్డెన్ ఆకట్టుకున్నాయి. అనంతరం ఈ ఏడాది పూర్వ ప్రాథమిక విద్య పూర్తి చేసిన చిన్నారులకు జిల్లా కలెక్టర్ సర్టిఫికెట్లు అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సబిత, సిడిపిఓ శ్రీమతి, ప్రాంగణం మేనేజర్ సుధారాణి, డిసిపిఓ ఫర్విన్ పాల్గొన్నారు.

మనం Manam



## ప్రతి గింజను కొనుగోలు చేస్తాం



- మాజీ మార్కెట్ చైర్మన్ తూముల భుజంగరావు

**పెన్ పహాడ్, ఏప్రిల్ 17 (మనం న్యూస్)ః** యాసంగిలో రైతులు పండించిన ప్రతి వరి ధాన్యం గింజను కొనుగోలు చేస్తామని మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ , టి పి సి సి కార్యదర్శి తూముల భుజంగరావు అన్నారు. గురువారం మండల కేంద్రంలో పిఏసిఎస్ ఆధ్వర్యంలోని ధాన్యం కొనుగోలు కేంద్రంలో కాంటాలను ప్రారంభించి ఆయన మాట్లాడుతూ రైతులు ప్రభుత్వం ద్వారా ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని అమ్ముకోవాలన్నారు. దళారులను నమ్మి మోసపోవద్దన్నారు. ఈ యాసంగిలో కూడా సన్నవడ్లకు క్వింటాకు 500 రూపాయల బోనస్ అందిస్తున్నామన్నారు. ఉగాది నుంచి దేశంలో ఎక్కడా లేనివిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం రేషన్ షాపుల ద్వారా సన్నబియ్యాన్ని పంపిణీ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ సీఈఓ సోమ్లా నాయక్, మండల యూత్ నాయకులు ఒగ్గు విక్రమ్, ఒగ్గు అంజయ్య, రైతులు రంగనేని శ్రీకాంత్, చామకూరి సావిత్రమ్మ, గుడుగుంట్ల నిరంజన్ గౌడ్, భూక్య నాగేందర్, కేశ గాని నాగమ్మ, హమాలీ మేస్త్రి కోట సైదులు, జగపతి, పాండు, జలంధర్, ఎల్లయ్య పాల్గొన్నారు.

# రాజకీయ కక్షతోనే ఈడీ కేసు

- ఈడీ, సీబీఐలు బీజేపీ జేబు సంస్థలుగా మారాయి
- బీజేపీ కేసులకు కాంగ్రెస్ భయపడదు
- గాంధీ కుటుంబానికి తెలంగాణ కాంగ్రెస్ అండ
- రాష్ట్ర రవాణా, బీ.సీ.సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



**హుస్నాబాద్,ఏప్రిల్ 17,(మనం న్యూస్)ః** నేషనల్ హెరాల్డ్ కేసులో రాజకీయ కక్షతోనే కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీల పై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) తప్పుడు కేసు నమోదు చేసిందని రాష్ట్ర రవాణా, బీ.సీ.సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ఆరోపించారు. పట్టణ కేంద్రంలోని ఎల్లమ్మ చెరువు సుందరీకరణ పనులను కాంగ్రెస్ నేతలతో కలిసి గురువారం పరిశీలించారు. ఆనంతరం మీడియాతో మంత్రి పొన్నం మాట్లాడుతూ రాజకీయంగా ఎలాంటి మచ్చలేని కుటుంబాన్ని దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన కుటుంబాన్ని వేధించడం సరికాదన్నారు. వారికి దేశం మొత్తం అండగా ఉంటుందన్నారు. దేశమంతా అదానీ, అంబానీలకు అమ్మేసేవారు చేస్తున్న కుట్రలను ఖండిస్తున్నామని తెలిపారు. గాంధీ కుటుంబానికి తెలంగాణ కాంగ్రెస్ ఉంటుందని చెప్పారు. ప్రజాస్వామికంగా పరిపాలన కొనసాగించి దేశం కోసం ప్రాణాలు అర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకత్వం అవినీతికి పాల్పడ దలుచుకుంటే వారి చేతిలో ఉన్నటువంటి అధికారం ఎప్పుడో ఉపయోగపడేది అన్నారు. దేశ అభివృద్ధి కోసమే త్యాగం చేసిన కుటుంబం గాంధీ కుటుంబం అని కొనియాడారు. కాంగ్రెస్ పార్టీ బలపడుతుందనే ఉద్దేశ్యంతో కాంగ్రెస్ అగ్రనేతల పై కక్ష్య సాధింపు చర్యలకు బీజేపీ పాల్పడుతుందని మండిపడ్డారు. 80 సంవత్సరాలున్న సోనియా గాంధీ పై ఇలాంటి వేధింపులు సరికాదని ఆగ్రహం వ్యక్తం చేసారు. నేషనల్ హెరాల్డ్ పత్రిక ఆ రోజు స్వాతంత్ర్యం కోసం పోరాడిందని కొనియాడారు. మోడీ సర్కార్ ఈడీ, సీబీఐల మీద ఆధారపడి ప్రభుత్వం నడుపుతుందని ఆరోపించారు. మిత్రపక్షాలు ఎంత అవినీతి చేసిన మాట్లాడకుండా ప్రత్యర్థులను కక్ష్య సాధింపు చర్యలు చేపట్టడం మంచిది కాదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ కేడం లింగమూర్తి, సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బంక చందు, మాజీ పట్టణ అధ్యక్షుడు డా.అక్కు శ్రీనివాస్, అయిత శ్రీధర్, పున్న సది, తదితరులున్నారు.

**సుందరీకరణ పనుల పరిశీలన**

ఎల్లమ్మ చెరువు సుందరీకరణ పనులను మంత్రి పొన్నం పరిశీలించారు. పనులను నాణ్యతగా చేయాలని లేని యేడల చర్యలు తప్పవని హెచ్చరించారు. త్వరతగతిన పనులు పూర్తి చేసేందుకు



చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసారు. అరెపల్లిలో కూడలి సుందరీకరణ పనులను పరిశీలించారు.

## భాదితులను పరామర్శించిన ఎమ్మెల్యే



**గంగాధర, ఏప్రిల్ 17 (మనం న్యూస్)ః** గంగాధర మండలం ఉప్పర మల్యాల గ్రామానికి చెందిన గుజ్జటి శంకర్ ను చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పరామర్శించారు. శంకర్ గత కొన్ని నెలలుగా గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతూ కరీంనగర్ లోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స కోసం వెళ్లగా వైద్యులు గుండెలోని వాలవ్స్ మూసుకోపోయాయని, దీనికి ఓపెన్ హార్ట్ సర్జరీ చేయాలని, సుమారు 8 లక్షల వరకు ఖర్చు అవుతుందని తెలపడంతో బాధితుడు శంకర్ గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులతో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంను కలువగా స్పందించిన ఎమ్మెల్యే మెరుగైన చికిత్స కోసం హైదరాబాదులోని నిమ్స్ ఆసుపత్రి వైద్యులతో మాట్లాడి శంకర్ కు ఆరోగ్యశ్రీ సేవల కింద కంటే ఖర్చులు ఎక్కువ కావడంతో వైద్య ఖర్చుల నిమిత్తం ఐదు లక్షల ఎల్ఓసి ని మంజూరు చేయించారు.

శస్త్ర చికిత్స అనంతరం డిస్చార్జ్ అయినా శంకర్ ఇంటికి రావడంతో విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే ఉప్పర మల్యాల లోని బాధితుడు శంకర్ ను కలిసి పరామర్శించి ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్నారు. కాగా అదే గ్రామంలోని బావు నారాయణ కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతూ వైద్య ఖర్చుల నిమిత్తం ఎమ్మెల్యేను కలవగా నారాయణకు 5 లక్షల రూపాయల ఎల్ఓసిని మంజూరు చేయించారు.ఆపరేషన్ తర్వాత ఇంటికి వచ్చిన బాధితుడు నారాయణను పరామర్శించారు. ఈ సందర్భంగా బాధితులు గుజ్జటి శంకర్, బావు నారాయణ ఆపద్బాంధవుడిలా తమకు పెద్దన్నగా అండగా నిలిచిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే వెంట కురిక్యాల సింగిల్ విండో చైర్ పర్సన్ వెలిచాల తిరుమల్ రావు, నాయకులు రామిడి రాజిరెడ్డి, క్ర బాపురెడ్డి, ముద్దం నగేష్ యాదవ్, దోమకొండ మహేష్ ఉన్నారు.

## భూభారతి చట్టంపై అవగాహన



- జిల్లా అడిషనల్ కలెక్టర్ గరిమ అగ్రవాల్

**నంగునూరు, ఏప్రిల్ 17, (మనం న్యూస్) :** నంగునూరు మండల పరిధిలోని సిద్దన్నపేటలో గల బాలాజీ ఫంక్షన్ హాల్ లో గురువారం నాడు భూ భారతి చట్టంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్, జిల్లా అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) అబ్దుల్ హమీద్ ముఖ్య అతిథులుగా పాల్గొని భూ భారతి చట్టం గురించి వివరించారు. ఈ సందర్భంగా సదస్సులో భూభారతి చట్టం యొక్క ముఖ్యాంశాలు, ఆర్ఓఆర్లో తప్పుల సవరణ, వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్ మరియు మ్యుటేషన్, సాదా బైనామాల క్రమబద్ధీకరణ, ఆప్పీల్ వ్యవస్థ, భూధార్ కార్డులు, ఈ చట్టం ఏ భూములకు వర్తిస్తుంది, ఇంటి స్థలాల హక్కుల రికార్డు వంటి అంశాలపై రైతులు, ప్రజా ప్రతినిధులకు విస్తృతంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రైతులు, ప్రజా ప్రతినిధులు తమ సందేహాలను, సలహాలను విన్నవించగా, అధికారులు ఓపికతో సందేహాలను నివృత్తి చేస్తూ, సలహాలను స్వీకరించారు. ఈ సదస్సు రైతులకు భూభారతి చట్టం గురించి సమగ్ర అవగాహన కల్పించడంలో కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ సదానందం, డిపిఓ దేవకిదేవి, వివిధ శాఖల అధికారులు, మాజీ ప్రజా ప్రతినిధులు, మండలంలోని వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# ఊరు వాడ కదులుదాం

## వరంగల్ రజతోత్సవ సభను విజయవంతం చేద్దాం

- ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి

**గజ్వేల్ నియోజకవర్గ బిఆర్ఎస్ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి**



**జగదేవపూర్, ఏప్రిల్ 17, మనం న్యూస్:** ప్రతి ఊరు వాడనుండి ఉప్పెనలా గులాబీ దండు కదిలి వరంగల్ సభను భారీ ఎత్తున విజయవంతం చేయాలని గులాబీ సైనికులు తరలి రావాలని ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి, గజ్వేల్ నియోజకవర్గ బిఆర్ఎస్ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి అన్నారు. జగదేవపూర్ మండలంలోని కేసిరెడ్డి ప్రవీణ్ రెడ్డి గార్డెన్ లో ఏర్పాటుచేసిన బిఆర్ఎస్ పార్టీ మండల స్థాయి సన్నాహక సమావేశంలో ఎమ్మెల్సీ యాదవ రెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వంటేరు ప్రతాపరెడ్డి మాట్లాడుతూ గజ్వేల్ నియోజక వర్గంలోని ప్రతి ఊరు వాడనుండి ఉప్పెనలా గులాబీ దండు కదిలి వరంగల్ సభను భారీ ఎత్తున విజయవంతం చేయాలని గులాబీ సైనికులకు దిశా నిర్దేశం చేశారు. జగదేవపూర్ మండలం నుండి భారీ ఎత్తున తరలిరావాలని టిఆర్ఎస్ గులాబీ దండును పిలుపునిచ్చారు. వరంగల్లో జరిగే రజతోత్సవ తెలంగాణ రాష్ట్రానికి ప్రతిష్టాత్మకమన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల గుండెల్లో రైళ్లు పరిగెత్తే విధంగా వరంగల్ సభ ఉంటుందన్నారు. రాజకీయాలు అంటే జేబులు నింపుకోవడం అవినీతికి పాల్పడటం అందుబాటులో లేకపోవడం అని కాదు అన్నారు. నాయకుడంటే ప్రజలకు సేవ చేసే విధంగా ఉండాలి ప్రజలకు అందుబాటులో ఉండాలి ప్రజల కష్టసుఖాలలో పాలుపంచుకోవాలని అన్నారు. కాంగ్రెస్ పాలనలో ప్రజలకు కష్టాలు ఎక్కువయ్యాయని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు చీదరించుకుంటున్నారని తెలిపారు. గత కెసిఆర్ ప్రభుత్వంలో అవినీతి లేకుండా గడప గడపకు సంక్షేమ ఫలాలు అందించిన ఘనత కేసీఆర్ అన్నారు. కానీ నేడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టాక కళ్యాణ లక్ష్మితో పాటు తులం బంగారం, పెన్షన్లు ఇవ్వడం లేదన్నారు. చదువుకున్న విద్యార్థులకు స్కూటీలను పంపిణీ లేదన్నారు, రైతు భరోసాను ఎగ్గొట్టారన్నారు, రైతు రుణమాఫీ పూర్తి చేయలేదన్నారు, రైతు బీమా ఊసే లేదన్నారు, కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రజలను నమ్మించి మోసం చేసిందని మండిపడ్డారు. 6000 కోట్ల ప్రజాధనాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులకు పంచిపెడతామనడం చాలా దారుణం అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల ఊసేయలేదన్నారు. కేవలం కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి మంత్రులు కొబ్బరికాయలతో పరిమితమైతున్నారని తెలిపారు. గజ్వేల్ నియోజకవర్గంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ గజ్వేల్ కు మణిహారంగా రింగ్ రోడ్డు నిర్మాణం అగ్రికల్చర్ కళాశాల నిర్మాణం ఫారెస్ట్ కళాశాల నిర్మాణం హార్టికల్చర్ కళాశాల నిర్మాణం, మల్లన్న సాగర్, కొండపోచమ్మ సాగర్ ప్రాజెక్టుల నిర్మాణం, మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటికి మంచినీరు అందించడం ఎడ్యుకేషన్ హబ్బు నిర్మాణం ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణం ఐ ఓ సి బిల్డింగ్ నిర్మాణం ప్రతి ఊరికి డబుల్ రోడ్ల నిర్మాణం రోడ్లకు ఇరువైపులా పచ్చని చెట్లు ఏర్పాటు చేయడం ప్రతి గ్రామాన్ని పరిశుభ్ర ఆరోగ్య గ్రామంగా మార్చడం గ్రామాల రూప రేఖలు మార్చడం గ్రామాల ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడం జరిగిందన్నారు. టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అందరూ సభ వద్దకు చేరుకొని కేసీఆర్ చెప్పే ప్రసంగాన్ని విని ఆ మాటలు గ్రామాలలో చర్చకు పెట్టి కాంగ్రెస్ పార్టీ నాయకులను కార్యకర్తలను ప్రశ్నించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి, ఎఎంసి వైస్ చైర్మన్ ఉపేందర్ రెడ్డి ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ రంగారెడ్డి, మాజీ ఎంపిటిసి కవిత శ్రీనివాస్ రెడ్డి, కొన్నె జయమ్మ వెంకటయ్య, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చిలుకూరి మధుసూదన్ రెడ్డి, మాజీ కొండ పోచమ్మ ఆలయ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, సర్పంచుల పోరం మండల అధ్యక్షులు నరేష్, ఎంపీటీసీల పోరం మండల అధ్యక్షులు కావ్యదర్గయ్య ,కొండపోచమ్మ ఆలయ మాజీ డైరెక్టర్ కనకయ్య,గ్రామశాఖ అధ్యక్షులు బుద్ధ నాగరాజు, కో ఆప్షన్ సభ్యులు ఎక్బాల్, మాజీ వార్డు సభ్యులు కొంపల్లి మహేష్, గణేష్ నాయకులు దుర్గారెడ్డి కొలనుపాక రాములు, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## డిజిటల్ తరగతి గదులు ప్రారంభం

**కరీంనగర్,ఏప్రిల్17( మనంబ్యూరో)** కాశ్మీర్ గడ్డలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో స్మార్ట్ డిజిటల్ తరగతి గదులను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ డిజిటల్ పాఠాల ద్వారా విద్యా బోధనతో విద్యార్థులకు త్వరగా అవగాహన వస్తుందని అన్నారు. ఉపాధ్యాయులు మెళకువలతో పాఠాలను బోధించాలని అన్నారు.




వచ్చే విద్యా సంవత్సరంలో పాఠశాలకు కావలసిన సౌకర్యాలు కల్పిస్తామని తెలిపారు. ఎక్కువ మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలకు వచ్చేలా తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని అన్నారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన నృత్య ప్రదర్శన, జిమ్నాస్టిక్స్, కరాటే విన్యాసాలు ఆకట్టుకున్నాయి. చదువు, ఆటల్లో గెలిచిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి జనార్దన్ రావు, జిల్లా సైన్స్ ఆఫీసర్ జైపాల్ రెడ్డి, క్వాలిటీ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు హసీనా ఫాతిమా పాల్గొన్నారు.

# పల్లె పల్లెన గులాబీ దండును తరలిద్దాం



- వరంగల్ రజతోత్సవ సభను విజయవంతం చేద్దాం
- ఎమ్మెల్సీ యాదవ రెడ్డి
- గజ్వేల్ నియోజకవర్గ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి

**గజ్వేల్, ఏప్రిల్ 17, మనం న్యూస్:** పల్లె పల్లె కదులుదాం గులాబీ దండును తరలిద్దాం వరంగల్ రజతోత్సవ సభను విజయవంతం చేద్దాం అని ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, గజ్వేల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి అన్నారు. గజ్వేల్ మండలంలోని శోభ గార్డెన్లో ఏర్పాటుచేసిన బిఆర్ఎస్ పార్టీ మండల స్థాయి సన్నాహక సమావేశంలో ఎమ్మెల్సీ యాదవ రెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వంటేరు ప్రతాపరెడ్డి మాట్లాడుతూ గజ్వేల్ నియోజక వర్గంలోని ప్రతి ఊరు వాడనుండి ఉప్పెనల గులాబీ దండు కదిలి వరంగల్ సభను భారీ ఎత్తున విజయవంతం చేయాలని గులాబీ సైనికులకు దిశా నిర్దేశం చేశారు. గత కేసిఆర్ 10 సంవత్సరాల పరిపాలన కాలం స్వర్ణ యుగమన్నారు.

గజ్వేల్ మండలం నుండి భారీ ఎత్తున తరలిరావాలని టిఆర్ఎస్ గులాబీ దండుకు పిలుపునిచ్చారు. నాయకుడంటే ప్రజలకు సేవ చేసే విధంగా ఉండాలి, ప్రజలకు అందుబాటులో ఉండాలి ప్రజల కష్ట సుఖాలలో పాలుపంచుకోవాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అబద్ధపు పునాదుల మీద ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన 15 నెలల కాలంలో హామీలను తుంగలో తొక్కిందన్నారు 6 గ్యారంటీలను విస్మరించిందన్నారు. కాంగ్రెస్ పాలనలో ప్రజలకు కష్టాలు ఎక్కువయ్యాయని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు చీదరించుకుంటున్నారని తెలిపారు. అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. వసూళ్లకు తెర లేపుతున్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ సంక్షేమ ఫలాలు కేవలం కాంగ్రెస్ పార్టీ నాయకులకు మాత్రమే ఇస్తామని చెప్పడం విడ్డూరంగా ఉందని తెలిపారు. ప్రజల సొమ్మును ప్రజలకు పంచాలని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వ విధానాల వలన రేవంత్ రెడ్డి అసమర్థ పాలన వలన తెలంగాణ రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ వ్యాపారులు బిల్డర్లు కాంట్రాక్టర్లు ఆత్మహత్యలు చేసుకుంటారని వ్యాపారాలు నడవక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏ ఒక్క పనిలో కూడా విజయం సాధించలేదని ఎద్దేవ చేశారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం బడే భాయ్ చోటే భాయ్ లా ఆలింగనం చేసుకుంటూ రాష్ట్రాన్ని దోచుకుంటున్నారని మండిపడ్డారు. కనీసం కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి, మంత్రులు తెలంగాణ రాష్ట్రానికి రావలసిన నిధులను రాబట్టడంలో విఫలమయ్యారని మండిపడ్డారు. టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అందరూ సభ వద్దకు చేరుకొని కేసీఆర్ చెప్పే ప్రసంగం విని ఆ మాటలు గ్రామాలలో చర్చకు పెట్టి కాంగ్రెస్ పార్టీ నాయకులను కార్యకర్తలను ప్రశ్నించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షుడు బెండ మధు, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు చంద్ర మోహన్ రెడ్డి, వైస్ ఎంపీపీ కృష్ణ గౌడ్, జెడ్పిటిసి బొల్లారం ఎల్లయ్య, రైతుబంధు కోఆర్డినేటర్ మద్దిరాజు రెడ్డి, ఎంపీటీసీలు ఫోరమ్ అధ్యక్షుడు ఆంజనేయులు, సర్పంచులు దయాకర్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి తదితరులున్నారు.

## బోధన్ కార్మిక శాఖ అధికారిపై చర్యలు కోరుతూ ఫిర్యాదు



**బోధన్, ఏప్రిల్ 17( మనం న్యూస్ )ః** బోధన్ కార్మిక శాఖ అధికారిపై చర్యలు తీసుకోవాలంటూ పలువురు కార్మికులు అధికారులను కోరుతున్నారు.కోటగిరి మండలం రాణంపల్లి గ్రామానికి చెందిన ఎర్రోళ్ల శాంతి బోధన్ సబ్ కలెక్టర్కు వినతిపత్రం సమర్పించారు.శాంతి భర్త వీరేశం లేబర్ కార్డు కలిగి ఉండగా, కుమార్తె పెళ్లి నేపథ్యంలో కార్మిక శాఖ అందించే ఆర్థిక సహాయానికి దరఖాస్తు చేసినట్లు తెలిపారు. అయితే, దరఖాస్తు సమర్పించి దాదాపు 13 నెలలు గడిచినా సంబంధిత అధికారి వ్యవహారశైలి నిర్లక్ష్యంగా ఉందని, తనను కార్యాలయం చుట్టూ తిరుగుతుండేలా చేస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు.కార్మికుల సమస్యలను పరిష్కరించాల్సిన అధికారి ఇలా ప్రవర్తించడం బాధాకరమని, అధికారులు ఈ వ్యవహారంపై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బోధన్ సబ్ కలెక్టర్కు వినతిపత్రం అందజేశారు. వినతి పత్రం అందజేసిన వారిలో ఏఐఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం నిజామాబాద్ జిల్లా నాయకుడు నాగరాజు, కార్మికుడు వీరేశం తదితరులు పాల్గొన్నారు.

## భూ భారతితో సమస్యలు పరిష్కారం

- ఈనెల 17 నుంచి 30 వరకు అన్ని మండలాలలో అవగాహన సదస్సులు
- అడిషనల్ కలెక్టర్లు గరిమ అగ్రవాల్, అబ్దుల్ హమీద్




**సిద్దిపేట అర్బన్, ఏప్రిల్ 17(మనం న్యూస్)ః** భూ సమస్యల పరిష్కారం దిశగా ధరణి స్థానంలో కొత్త భూమి హక్కుల రికార్డు భూభారతి చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం రూపకల్పన చేసిందని, దీంతో అనేక రైతు సమస్యలకు పరిష్కారం లభించనుందని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని విపంచి కళానిలయంలో భూభారతి చట్టంపైనిర్వహించిన అవగాహన సదస్సులో అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్, రెవెన్యూ అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ పాల్గొని రైతులకు అవగాహన కల్పించారు. భూ సమస్యలను పరిష్కరించేలా భూభారతి లాంటి చారిత్రాత్మక చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం రూపకల్పన చేసిందని, భూభారతి చట్టం గురించి సంపూర్ణ అవగాహనను ప్రజలకు అవగాహన కల్పించే దిశగా ఏప్రిల్ 17 నుంచి 30వరకు జిల్లాలోని అన్ని మండలాల్లో అవగాహన సదస్సులను నిర్వహించనున్నట్లు తెలిపారు.గతంలో ఉన్న చట్టంలో భూమి విషయంలో తహసీల్దార్ లేదా ఆర్డిఓ వద్ద తీసుకున్న నిర్ణయం సరైంది కాదని భావించిన పక్షంలో నేరుగా అప్పీలు చేసుకునే అవకాశం లేదని ఏదైనా సమస్య ఉంటే సివిల్ కోర్టుకు ఆశ్రయించాల్సి వచ్చేదని అన్నారు. కానీ ఇప్పుడు తహసీల్దార్ వద్ద మ్యుటేషన్ పై అభ్యంతరాలు ఉన్నట్లయితే వాటిని 7 రోజులలోగా దరఖాస్తు చేసినట్లయితే, అక్కడే వారు నోటీసు జారీ చేసి పూర్తి విచారణ చేసి నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని అన్నారు. మ్యుటేషన్ జరిగిపోయిన పక్షంలో ఆర్డిఓ వద్దకు వెళ్లవచ్చని దానిపై కూడా అభ్యంతరాలు ఉన్నట్లయితే జిల్లా కలెక్టర్ వద్దకు అక్కడ నిర్ణయంపై కూడా అభ్యంతరం ఉన్నట్లయితే ల్యాండ్ ట్రిబ్యునల్ కు వెళ్లవచ్చని అన్నారు. ప్రతి మనిషికి ఆధార్ కార్డు ఉన్నట్లే, ప్రతి భూమికి జియో భూధార్ కార్డులను జారీ చేయడం జరుగుతుందని, అదే విధంగా ప్రతి గ్రామంలో వ్యవసాయ, వ్యవసాయేతర భూముల రికార్డులను కూడా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. నిర్ణీత సమయంలో రైతుల సమస్యలు పరిష్కరించకపోతే ఆ సమస్య పరిష్కారమైనట్లేనని సమయం దాటితే దరఖాస్తుదారుడికి న్యాయంజరిగినట్లేనని తెలిపారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ తమ తమ సమస్యలను అడిషనల్ కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు. దీనిపై స్పందించిన అడిషనల్ కలెక్టర్ తప్పకుండా చర్యలు తీసుకుంటామని కొత్త చట్టంలో అన్ని సమస్యలకు పరిష్కారం లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కేడం లింగమూర్తి, అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్, సిద్దిపేట ఆర్డిఓ సదానందం, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## అపరిచితుల మాటలు నమ్మవద్దు

- త్రీ టౌన్ ఎస్ఐ తిరుపతి

**సిద్దిపేట అర్బన్, ఏప్రిల్ 17(మనం న్యూస్)ః** విద్యార్థినీ విద్యార్థులు, యువతులు అపరిచితులు చెప్పే మాటలు నమ్మి మోసపోవద్దని సిద్దిపేట త్రీ టౌన్ ఎస్.ఐ. తిరుపతి సూచించారు. షీ టీమ్ విధులు, మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి గురువారం రోజున మిట్టపల్లి కేజీబివి పాఠశాల విద్యార్థినిలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అపరిచిత వ్యక్తుల ఫోన్ కాల్స్, మాటలు నమ్మవద్దని, సోషల్ మీడియాకు వీలైనంత దూరంగా ఉండాలని, భవిష్యత్ ను అనుకున్న విధంగా మార్చుకునేందుకు సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని, శ్రద్ధగా చదువుకొని ఉన్నత లక్ష్యాలు చేరుకోవాలన్నారు. ఎవరైనా అవహేళనగా మాట్లాడిన వెంటనే డయల్ 100 లేదా సిద్దిపేట షీ టీమ్ నెంబర్ 87126 67434 నెంబర్ కు ఫోన్ చేసి సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ స్పెషల్ ఆఫీసర్ ఆసియా, ఉపాధ్యా యులు, షీ టీమ్ బృందం ఏఎస్ఐ కిషన్, మహిళా కానిస్టేబుల్ మమత, కానిస్టేబుళ్లు ప్రవీణ్, లక్ష్మీ నారాయణ తదితరులు పాల్గొన్నారు.



# రైతుల భూములకు భరోసా కల్పించే చట్టం భూ భారతి చట్టం

## జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ డా. శ్రీజ • నేలకొండపల్లి మండల కేంద్రంలో అవగాహన సదస్సును నిర్వహించిన ఇంచార్జ్ కలెక్టర్

ఖమ్మం, ఏప్రిల్ 17(మనం బ్యూరో): రైతుల భూములకు భరోసా కల్పించే చట్టం భూ భారతి చట్టమని జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ అన్నారు. గురువారం ఇంచార్జ్ కలెక్టర్, నేలకొండపల్లి మండల కేంద్రంలోని వాసవి కళ్యాణ మండపంలో రాష్ట్రప్రభుత్వం తీసుకువచ్చిన తెలంగాణ భూభారతి చట్టం (భూమి హక్కుల రికార్డు చట్టం)-2025 పై అవగాహన సదస్సును అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజల కోసం, ప్రత్యేకించి రైతులకు వారి భూములపై భరోసా కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చిందని తెలిపారు. ధరణి పోర్టల్ లో లేని అనేక సమస్యలకు పరిష్కారం భూ భారతి చట్టం ద్వారా దొరుకుతుందని అన్నారు. భూములకు సంబంధించిన సమస్యలపై రైతులు మీ-సేవలో లాగే దరఖాస్తు చేసుకోవచ్చని, ఏదైనా సమస్య పరిష్కారానికి దరఖాస్తు చేస్తే నిర్దేశించిన సమయంలో పరిష్కరించడం జరుగుతుందని అన్నారు. ధరణిలో వ్యవసాయ సబ్ డివిజన్ పై ఎలాంటి ప్రస్తావన లేదని, భూభారతి చట్టంలో సబ్ డివిజన్స్ పై ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగిందన్నారు. ప్రతి సంవత్సరం డిసెంబర్ 31న భూభారతి చట్టం లోని నిబంధనల ప్రకారం రికార్డులను అప్డేట్ చేయడం జరుగుతుందన్నారు. రైతులు ఇకపై బ్యాంకు రుణాలకు వెళ్ళినప్పుడు భూములకు సంబంధించిన కాగితాలను సమర్పించాల్సిన అవసరం లేదని, భూ భారతి పోర్టల్ లో నమోదైన రికార్డుల ఆధారంగానే బ్యాంకు రుణాలు ఇస్తారని తెలిపారు. భూభారతి చట్టంలోని ముఖ్యమైన అంశాలను ఇంచార్జ్ కలెక్టర్ వివరిస్తూ భూ భారతి చట్టంలో రిజిస్ట్రేషన్ మ్యుటేషన్, సాదా బైనామా కు సంబంధించిన వివరాలు అన్నింటిని రైతులు ఇతర రైతులతో పంచుకోవాలని, చట్టంపై అందరికీ పెద్ద ఎత్తున అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు. భూభారతి చట్టంలోని అంశాలకు సంబంధించి ఏవైనా సమస్యలు ఉన్నట్లయితే ఫిర్యాదులను సమర్పించి పరిష్కరించుకోవచ్చని, ఒకవేళ రైతులకు ఎవరికైనా న్యాయసహాయం అవసరమైతే ఉచిత న్యాయ సహాయాన్ని కూడాప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని తెలిపారు. భూ భారతి చట్టం ద్వారా భూములకు సంబంధించిన అవినీతిని అరికట్టి, రెవెన్యూ శాఖను బలోపేతం చేయడానికి ఉపయోగపడు తుందన్నారు. పాత పోర్టల్ ధరణి నుండి క్రొత్త పోర్టల్ భూ భారతికి షిఫ్ట్ అవుతున్నందున లోటుపాట్లు, ఎటువంటి ఇబ్బందులు లేకుండా ముందుకు వెళ్ళడానికి పైలట్ స్టడీకి రాష్ట్రంలో 4 మండలాలు ప్రభుత్వం ఎంపిక చేసిందని, అందులో మన జిల్లాలో నేలకొండపల్లి మండలాన్ని ఎంపిక చేశారని, ఇది రాష్ట్రం తరఫున



పెద్ద బాధ్యతని, అందరం కలిసి నెరవేర్చాలని అన్నారు. జిల్లా స్థాయిలో అన్ని మండలాల్లో చట్టంపై అవగాహన కార్యక్రమాలకు కార్యాచరణ చేశామన్నారు. సదస్సుకు హాజరైన రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు మాట్లాడుతూ, భూ వివాదాల పరిష్కారానికి భూ భారతి చట్టం ఉపయోగపడు తుందన్నారు. ధరణి చట్టంతో అనేక సమస్యలు పరిష్కారం కాక లక్షల మంది ఇబ్బందులు పడ్డారని, భూభారతి చట్టం వల్ల రైతులకు, పేదలకు ఎంతో మేలు కలుగుతుందని తెలిపారు. 18 రాష్ట్రాల భూ చట్టాలు పరిశీలించి, ఎంతోమంది మేధావులు, రైతులు, అధికారుల సూచనలతో భూభారతి చట్టానికి రూపకల్పన చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం గత ప్రభుత్వం నిర్వీర్యం చేసిన గ్రామ పరిపాలన రెవెన్యూ వ్యవస్థను తిరిగి బలోపేతం చేసే విధంగా, గ్రామ పాలనా అధికారులను నియమించనున్నదని, దీని ద్వారా రెవెన్యూ వ్యవస్థను పటిష్టం చేయడం జరుగుతుందని చైర్మన్ తెలిపారు. ప్రతి గ్రామంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి, రైతుల నుండి దరఖాస్తులు స్వీకరిస్తారని, సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని అన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి భూ భారతి చట్టంలోని సెక్షన్లు, వాటి వివరాలపై రైతులకు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. గతంలో ధరణిలో రికార్డుల నిర్వహణ లేదని, ఇప్పుడు రికార్డుల నిర్వహణ ఉంటుందని, భూమి కలిగిన ప్రతి రైతుకు ఆధార్ కార్డు లాగే భూధార్ కార్డు ఇవ్వడం జరుగుతుందని, గతంలో ఏదైనా సమస్య పరిష్కారం కాకుంటే అప్పీల్ వ్యవస్థ లేదని, ఇప్పుడు రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ ఉందని, ప్రతి అంశం భూభారతి పోర్టల్ ఉంటుందని, ఎవరైనా వారి భూములకు సంబంధించిన వివరాలను పరిశీలించుకోవచ్చని తెలిపారు. భూమి హక్కుల రికార్డు నిర్వహణతో ఎవరు భూమికి యజమానో స్పష్టతవస్తుందన్నారు. హక్కుల రికార్డుల్లో తప్పుల సవరణకు, భూమి హక్కులు ఉండి రికార్డులో లేని వారు హక్కుల రికార్డులో నమోదు చేయించుకోవడానికి కొత్త చట్టం వచ్చిన సంవత్సరంలోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. భూమి హక్కుల రికార్డులు భూ భారతి పోర్టల్ లో అందరికి అందుబాటులో వుంటాయన్నారు. ఎవరైనా భూ హక్కుల రికార్డు సర్టిఫైడ్ కాపీ కావాలంటే భూ భారతిలో ఉన్న ఫారంలో పది రూపాయల ఫీజు చెల్లించి దరఖాస్తు చేయాలని, తహసీల్దార్ సర్టిఫైడ్ కాపీ జారీచేస్తారని అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా రైతులు అడిగిన సందేహాలు, సమస్యలకు అధికారులు సమాధానాలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు సరిత, తహసీల్దార్ తఫజ్జుల్ హుస్సేన్, ఎంపిడివో ఎర్రయ్య, మండల వ్యవసాయ అధికారిణి రాధ, అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## యస్‌బిఐటిలో ఘనంగా ఆరోహన్‘ టెక్నికల్ ఫెస్ట్ పోస్టర్ ఆవిష్కరణ




ఖమ్మం, ఏప్రిల్ 17(మనం న్యూస్): ఈ నెల 25వ తేదీన స్థానిక యస్.బి.ఐ.టి. కళాశాలలో నిర్వహించనున్న టెక్నికల్ ఫెస్ట్ ఆరోహన్-2025 కు సంబంధించిన పోస్టర్ మరియు థీమ్ సాంగ్ను గురువారం కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన స్వాగత కార్యక్రమంలో ప్రసంగిస్తూ విద్యార్థులకు విద్యతో పాటు వినోదం కూడా అందించాలనే ఉద్దేశ్యంతో ఇటువంటి కార్యక్రమాలను నిర్వహిస్తునట్లు తెలిపారు. వీటి ద్వారా విద్యార్థులలో అంతర్గతంగా దాగి ఉన్న నైపుణ్యాలను వెలికి తీయవచ్చని పేర్కొన్నారు. 'కల్చరల్' తో పాటుగా టెక్నికల్ ఈవెంట్లు ఏర్పాటు చేసామని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డ్బా జి. ధాత్రి తెలిపారు. డ్యాన్స్, సాంగ్స్, స్కిట్స్, ఫ్లాష్ మాబ్లతో పాటు ట్రెజర్ హంట్, పోస్టర్ ప్రజెంటేషన్, టెక్నికల్ క్విజ్, మీమ్ కంటెస్ట్ మరియు షార్ట్ ఫిల్మ్ లలో పోటీలను నిర్వహించినట్లు ఈ సందర్భంగా తెలియజేశారు. కళాశాలలో నిర్వహించబోతున్న ఫెస్ట్కు ఆరోహన్ అనే టైటిల్ను ఎంపిక చేసినట్లు కళాశాల ప్రిన్సిపల్ డ్బా జి. రాజ్ కుమార్ తెలిపారు. పేరుకు తగ్గట్లుగా విద్యార్థులు ఇటువంటి కార్యక్రమాల ద్వారా మరింత ఉన్నత స్థాయికి ఎదగగలుగుతారని అభిప్రాయపడ్డారు. ఫెస్ట్ స్వాగత కార్యక్రమం గురువారం కళాశాలలో నిర్వహించగా విద్యార్థులు, అధ్యాపకుల కోలహలం మధ్య నృత్యాలతో ఆహ్వారం పలికారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డ్బా ఎ.వి.వి. శివ ప్రసాద్, డ్బా జె. రవీంద్రబాబు, డ్బా యన్. శ్రీనివాసరావు, హెచ్.ఒ.డిలు, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## పల్లెల్లో జోరుగా ‘జై బాపు, జై భీమ్, జై సంవిధాన్’ పాదయాత్రలు




- యువత రాజ్యాంగం పై అవగాహన పెంచుకోవాలి
- ఇనుగుర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కూరెల్లి సతీష్

ఇనుగుర్తి, ఏప్రిల్ 17(మనం న్యూస్): యువత రాజ్యాంగం పై అవగాహన పెంచుకోవాలని ఇనుగుర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కూరెల్లి సతీష్ అన్నారు. ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు శుక్రవారం రోజు ఇనుగుర్తి మండలం లోని లక్ష్మిపురం గ్రామం లో ఆ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ పాదయాత్ర నిర్వహించారు.ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కూరెల్లి సతీష్ పాల్గొని మాట్లాడుతూ ఈ కార్యక్రమం మహబూబాబాద్ ఎమ్మెల్యే డా.భూక్యా మురళి నాయక్ మరియు డిసిసి అధ్యక్షులు జెన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ గ్రామం లోజై బాపు, జై భీమ్, జై సంవిధాన్ పాదయాత్రలో పాల్గొన్నామని,భారత రాజ్యాంగం అన్ని వర్గాలకు రక్షణ కల్పించే గొప్ప పాఠశాల అని పేర్కొన్నారు. ప్రజల మధ్య ఐక్యత, సౌభ్రాతృత్వాన్ని పెంపొందించడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని తెలిపారు. రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర దేశవ్యాప్తంగా ఐక్యతకు నాంది పలికిందని, అదే స్ఫూర్తితో రాష్ట్ర స్థాయిలో ప్రచారం ముమ్మరంగా కొనసాగిస్తామని తెలిపారు..ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ కొట్టం రాము, బైరు అశోక్ గౌడ్,చిన్నాల కట్టయ్య, ఇస్లావత్ చందు, మాజీ ఎంపీటీసీ కదిరే జగన్, ఏర్పుల నరసింహ,వళ్ళంల మురళి, వివిధ గ్రామ కమిటీ అధ్యక్షులు కామినేనీ సురేష్,తుమ్మనపెల్లి సతీష్,రావుల మల్లేశం, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం

- భద్రాద్రి కొత్తగూడెం కలెక్టర్ జితేష్ వి. పాటిల్....




ఆళ్లపల్లి, ఏప్రిల్ 17 (మనం న్యూస్): రాష్ట్రంలో ప్రజల భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపటమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం భూభారతిని ప్రారంభించిందని కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. భూభారతి పోర్టల్ అమలులో భాగంగా గురువారం ఆళ్లపల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో 2025 భూభారతి చట్టం అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా భూముల విషయంలో ఎటువంటి సమస్యలు ఏర్పడిన సంవత్సర కాలంలో పరిష్కరించుకోవడానికి భూభారతి అమలు చేస్తోందని, గతంలో భూ సమస్యల పరిష్కారం కొరకు కోర్టులను ఆశ్రయించే వారు అని కానీ ఈ భూభారతి వల్ల కోర్టులను ఆశ్రయించకుండానే షెడ్యూల్ (ఏ ) ను ఏర్పాటు చేసి భూమి విలువ ఐదు లక్షలు లోపు ఉన్న పక్షంలో ఆర్డీవో స్థాయి ఉన్న అధికారులతో అంతకంటే ఎక్కువ ఐదు లక్షల పై గా ఉన్న పక్షంలో కలెక్టర్ స్థాయి అధికారులు సమస్యను పరిష్కరించడానికి అవకాశం కల్పించడం జరిగిందని తెలిపారు. భూమి విషయంలో దరఖాస్తు చేసుకున్న వ్యక్తికి ఆ రోజు నుండి సంవత్సర కాలంలోపు సమస్యను పరిష్కరించడం జరుగుతుందన్నారు. కలెక్టర్ స్థాయిలో సమస్యను పరిష్కాడం కానిపక్షంలో సి సి ఎల్ ఏ కు ఫిర్యాదు చేసుకోవచ్చని సూచించారు. ప్రస్తుతం మండల తాసిల్దార్లు, సబ్ రిజిస్టర్ అధికారులు రిజిస్ట్రేషన్ ప్రక్రియను కొనసాగిస్తున్నారని, ఇకనుండి రిజిస్ట్రేషన్ లను అన్ని పరిశీలించిన అనంతరమే రిజిస్ట్రేషన్ ప్రక్రియ ముగుస్తుందని తెలిపారు. గతంలో ధరణిలో కొన్ని లోపాలుండడం వల్ల భూ సమస్యలు పరిష్కారం కాలేదని, ఇప్పుడు ప్రభుత్వం రూపొందించిన భూ భారతితో వాటిని సరి చేసిందన్నారు. భూ భారతిలో రెవెన్యూ రికార్డులను ఒక ప్రణాళిక బద్ధంగా అమలు చేస్తారని, ప్రతి సంవత్సరం భూముల రికార్డుల ను తీసి ఆ రికార్డులను తహసీల్దార్ కార్యాలయంలో భద్రపరచడం జరుగుతుందన్నారు. ఇప్పుడు అమలు చేస్తున్న భూభారతిలో సైతం ఎలాంటి లోపాలున్నా తమ దృష్టికి తీసుకురావాలని ప్రజలను కోరారు. భూమికి సంబంధించి ఏదైనా తప్పు జరిగితే సంబంధిత తహసీల్దార్ దృష్టికి తీసుకువెళ్లవచ్చని అక్కడ పరిష్కారం కాకపోతే ఆర్డీవోకు అప్పీలు చేసుకోవచ్చని అ క్కడ కూడా న్యాయం జరక్కపోతే కలెక్టర్కు అప్పీలు చేసు కునే అవకాశం భూభారతిలో ఉందని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రైతులకు భూభారతి పోర్టల్ లో ఉన్న వివిధ అంశాలపై అవగాహన కల్పించారు.ఈ అవగాహన సదస్సులో కొత్తగూడెం ఆర్డీవో మధు, ఎంపీడీవో డి శ్రీను, ఏవో అనిల్, మాజీ ప్రజాప్రతినిధులు, రైతులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల ల్లో విద్యార్థుల నమోదు పెంచండి: ఎంఈఓ



మధిర, ఏప్రిల్ 17(మనం న్యూస్): మండల పరిధిలో మాటూరు ఉన్నత పాఠశాలలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సిహెచ్ శ్రీహరి ఆధ్వర్యంలో ‘పాఠశాల సముదాయ సమావేశం‘ గురువారం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మండల విద్యాశాఖ అధికారి వై ప్రభాకర్ హాజరై, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ను ఉద్దేశించి మాట్లాడారు. ఇప్పటి నుండే బడిబాట నిర్వహించి , పాఠశాలల్లో విద్యార్థుల నమోదు గణనీయంగా పెంచాలని ఆ దిశగా ఉపాధ్యాయులు కృషి చేయాలని పిలుపునిచ్చారు.అదేవిధంగా బోధనలో నూతన పద్ధతులను అవలంబించాలి అని, బోధనాభ్యసన సామాగ్రి తో బోధన సులువు అవుతుంది అని చెప్పారు.ఈ సమావేశంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సిహెచ్ శ్రీహరి చొరవతో, కాంప్లెక్స్ నిధులు నుండి రూ 22,500 ప్రతి పాఠశాల కు రూ 2500విలువ గల ‘బోధనాభ్యసన సామాగ్రి‘ ని కొనుగోలు చేసి,మండల విద్యాశాఖ అధికారి వై ప్రభాకర్ చేతులు మీదుగా కాంప్లెక్స్ పరిధిలో ని తొమ్మిది పాఠశాలలకు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ పరిధిలోని వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## మనిషితత్వాన్ని తెలిపేది ‘భుజం మీద భూమి’

- పుస్తక పరిచయ సభలో డాక్టర్ పోతగాని సత్యనారాయణ




ఖమ్మం, ఏప్రిల్ 17(మనం న్యూస్): మనిషితత్వాన్ని తెలిపేదే భుజం మీద భూమి పుస్తక సారాంశమని ప్రముఖ కవి, రచయిత డాక్టర్ పోతగాని సత్యనారాయణ పేర్కొన్నారు. ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని టీచర్స్ కాలనీలో ప్రముఖ బాలసాహితీ వేత్త కొమ్మవరపు కృష్ణయ్య అధ్యక్షతన ప్రముఖ కవి, రచయిత, ప్రధానోపాధ్యాయులు కన్నెగంటి వెంకటయ్య రచించిన భుజం మీద భూమి పుస్తక పరిచయ సభ జరిగింది. ఈ సందర్భంగా పోతగాని సత్యనారాయణ మాట్లాడుతూ మనిషితో పాటు సమాజం ఎలా ఉండాలో కన్నెగంటి వెంకటయ్య తన కవితల ద్వారా చూపెట్టారన్నారు. వివక్షను విడనాడి సమసమానంగా మనుషులు జీవించాలన్నదే కవితల సారాంశమన్నారు. ప్రకృతి, కుటుంబం, సమాజం, వివక్ష, విజయం, తదితర అంశాలపై కవితలు ఉన్నాయన్నారు. కన్నెగంటి వెంకటయ్య రాసిన ప్రతి కవిత ఆలోపించచేస్తుందన్నారు. చైతన్యానికి ప్రతీకలుగా నిలిచాయన్నారు. ఈ సభలో ఎస్ఆర్అండ్‌బిజిఎన్ఆర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ కిరణ్‌కుమార్, సీనియర్ జర్నలిస్టు నామా పురుషోత్తం మాట్లాడారు. పుస్తక రచయిత కన్నెగంటి వెంకటయ్య మాట్లాడుతూ తన పుస్తక పరిచయ సభను నిర్వహించిన టీచర్స్ కాలనీ పెద్దలకు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం అనేక గజల్స్ ఆలపించి సభను ఆకట్టుకున్నారు. తొలుత అంబేద్కర్ జయంతిని నిర్వహించారు. అంబేద్కర్ జీవిత చరిత్రపై ప్రముఖ కవి, విమర్శకులు ఐనాల సైదులు ప్రసంగించారు. స్వప్న, సదానంద్ దంపతులు పాడిన గీతాలు అందరినీ ఆలోపించచేశాయి. ఈ కార్యక్రమంలో ప్రముఖ కవులు షఫీ, దేవయ్య, నిర్గున్, బ్రహ్మం, మణిందర్, జెపి, టీచర్స్ కాలనీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి, జక్కులూరి అంజయ్య, శ్రీరాముల వెంకటేశ్వర్లు (ఎస్‌వి), కిషన్, యాదగిరి, గోపికృష్ణ, శ్రీనివాస్, కిషోర్, ముత్యాలు, నరేష్, రేవంత్, సంజీవరెడ్డి, నరసింహారావు, మాధవరావు, షాభుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

# అన్నల ఇలాఖాలో ఎస్‌పి ‘బుల్లెట్’ ప్రయాణం

- బోర్డర్ రహదారిని పరిశీలించిన ఎస్‌పి
- గత ఏడాది 220 మంది నక్సల్స్ లొంగుబాటు
- ఎన్ కౌంటర్లు కంటే లొంగుబాట్ల వైపే మొగ్గు
- అడవిలో ప్రెస్‌మీట్ నిర్వహించిన ఎస్‌పి సాబ్





చర్ల, ఏప్రిల్ 17 (మనం న్యూస్) : అన్నల ఇలాఖాలో భద్రాద్రి జిల్లా ఎస్ పి రోహిత్ రాజ్ ‘బుల్లెట్’ పై ప్రయాణించి శభాష్ అనిపించుకున్నారు. ఒకప్పుడు పోలీసులు చర్ల నుండి ఛత్తీస్ఘడ్ సరిహద్దులోని పూసుగుప్ప వెళ్లాలంటే గంటల కొలది నడక మార్గాన ప్రయాణం సాగించేవారు. నేడు పరిస్థితులు మారాయి. ఛత్తీస్ఘడ్, తెలంగాణ రాష్ట్రాలలో మావోయిజం తగ్గుముఖం పట్టడంతో నేడు నాటి పరిస్థితులు లేవు. కేంద్ర - రాష్ట్ర ప్రభుత్వాలు రెండు రాష్ట్రాలలో అడుగడుగునా సిఆర్‌పిఎఫ్ బేస్ క్యాంప్‌లు ఏర్పాటు చేసి మావోయిస్టులపై ఉక్కుపాదం మోపడంతో నక్సల్స్ కార్యకలాపాలు చాలా వరకు తగ్గుముఖం పట్టాయి. దీంతో చర్ల నుండి పెద్దమిడిసిలేరు వయా ఛత్తీస్ఘడ్ లోని భీజపూర్ జిల్లా పామేడ్, కొండపల్లి, గుండం, తర్రెంల మీదుగా బీజపూర్ వెల్లేందుకు 170వ జాతీయ రహదారి నిర్మాణ పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. మరోవైపు చర్ల నుండి పూసుగుప్ప, రాంపురం, ఊట్లపల్లి, నంబి, పూజారికాంకేర్, ఊసూరు, ఆవుపల్లి మీదుగా భీజపూర్‌కు మరో రహదారి నిర్మాణ పనులు సైతం శరవేగంగా సాగుతున్నాయి. ఈ క్రమంలో చర్ల మండలం పూసుగుప్ప గ్రామం నుండి ఛత్తీస్ఘడ్ బోర్డర్ వరకు తీవ్రవాద ప్రభావిత ప్రాంత అభివృద్ధి నిదులతో 2 కోట్ల 90 లక్షల వ్యయంతో 1.9 కిలోమీటర్ల బిటి రహదారి, కల్వర్టు పనులను పూర్తి చేశారు. ఈ మార్గాన్ని జిల్లా ఎస్‌పి రోహిత్ రాజ్, భద్రాచలం ఏఎస్‌పి విక్రం కుమార్ సింగ్‌తో కలసి గురువారం పరిశీలించారు. ఒప్పుడు నడక మార్గాన ఛత్తీస్ఘడ్ బోర్డర్ కు పోలీసులు చేరుకోవడమే కష్టంగా ఉండేది. నేడు ఆ పరిస్థితికి చెల్లు అంటూ ఎస్‌పి రోహిత్ రాజ్ ఏఎస్పి వికే సింగ్ బుల్లెట్ పై ప్రయానించారు. ఎస్‌పి స్వయంగా చర్ల నుండి పూసుగుప్ప వరకు 20 కిలోమీటర్లు మేర బుల్లెట్‌ను స్వయంగా నడిపారు. అనంతరం ఛత్తీస్ఘడ్ బోర్డర్ వరకు నిర్మించిన రహదారిని చూసి సంతోషం వ్యక్తం చేసారు. రహదారిని నిర్మించిన కాంట్రాక్టర్లు సంతోష్, శరత్ లను అభినందించారు. యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టి నెల రోజులలోనే పూర్తి చేసారంటూ సంతృప్తి వ్యక్తం చేసారు. అనంతరం అడవిలోనే ప్రెస్ మీట్ నిర్వహించి పలు విషయాలపై మాట్లాడారు. తీవ్రవాద ప్రభావిత నిధులతో మారుమూల ప్రాంతాలలో నిర్మించిన రహదారుల వల్ల గ్రామాలలో అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. రెండు రాష్ట్రాల నడుమ సత్సంబంధాలు కలిగి ఉంటాయని అన్నారు. నక్సల్స్ ప్రాంతాలలో రహదారుల నిర్మాణం, తాగునీటి అవసరాలను తీర్చడం, పూసుగుప్ప, చెన్నాపురం గ్రామాలలో కోటి రూపాయల వ్యయంతో ఆదునిక హంగులతో నిర్మించిన వైద్యశాలలను నిర్మించామని తెలిపారు. అభివృద్ధి ఫలాలు గిరిజనుల కళ్లెదుట కనపడటంతో వారంతా ప్రభుత్వం, భద్రాద్రి పోలీసుల పట్ల సానుకూలంగా ఉన్నారని వివరించారు. అభివృద్ధి ఫలాలను చూసి మావోయిస్టులు కూడా లొంగిపోతున్నారని తెలిపారు. 2024 - 25 సంవత్సరంలో 220 మంది మావోయిస్టులు భద్రాద్రి జిల్లా పోలీసుల ఎదుట లొంగిపోయారని తెలిపారు. ఎన్ కౌంటర్ల కంటే లొంగుబాటు వైపే మొగ్గు చూపుతున్నారని తెలిపారు. లొంగిపోయిన వారికి తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న చేయూత కార్యక్రమం ద్వారా వెంటనే ఆర్థిక సహాయం అందచేస్తుండటం, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడం, నక్సల్స్ కుటుంబాలకు అండగా ఉండటంతో తెలంగాణ పోలీస్ ల ఎదుట లొంగిపోయేందుకు మావోయిస్టులు మొగ్గు చూపుతున్నారని వివరించారు. ఇప్పటికే ఛత్తీస్ఘడ్ బీజపూర్, సుక్మా జిల్లాలకు చెందిన అనేక మంది ఏసిఎం, దళం సభ్యులు, మిలీషియా లొంగుబాట పట్టారని వెల్లడించారు. తెలంగాణ మొత్తం మీద 95 మంది మావోయిస్టులు ఉన్నట్లు ప్రకటించారు. వీరు వివిద కేడర్ లలో దండకారణ్యం, ఏవోబి, జార్ఖండ్ లలో పనిచేస్తున్నట్లు తెలిపారు. గత ఏడాది వరకు భద్రాద్రి జిల్లాలో 30 నుండి 40 మంది వరకు అండర్ గ్రౌండ్ మావోయిస్టులు ఉండే వారని ప్రస్తుతం వారి సంఖ్య కేవలం ఆరుకు తగ్గించామని తెలిపారు. వారుకూడా లొంగుబాటు పట్టి ప్రభుత్వం నుండి ‘చేయూత‘ పొందాలని విజ్ఞప్తి చేసారు. తీవ్రవాద ప్రభావిత ప్రాంత నిధులతో దుమ్ముగూడెం మండలంలో చేపట్టిన మినీ స్టేడియం నిర్మాణ పనులు దాదాపు పూర్తికావచ్చాయన్నారు. చర్ల మండలం లెనిన్ కాలని వద్ద నిర్మిస్తున్న స్టేడియం ప్రస్తుతం భూమి చదును పనులు చేపట్టామని వివరించారు. కార్యక్రమంలో సి ఆర్ పి ఎఫ్ 141 బెటాలియన్ అసిస్టెంట్ కమాండెంట్ రాజ్ కుమార్, సిఐ రాజువర్మ, ఎస్‌బి సిఐ శ్రీనివాస్, ఆర్ఐ కృష్ణారావు, చర్ల ఎస్ఐ నర్సిరెడ్డి పాల్గొన్నారు.

# భూ భారతి చట్టం తో భూ సమస్యలకు పరిష్కారం

● జడ్చర్ల శాసన సభ్యులు అనిరుధ్ రెడ్డి




**మహబూబ్ నగర్, ఏప్రిల్ 17(మనం బ్యూరో):** రాష్ట్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన భూ భారతి చట్టం తో భూ సమస్యలకు పరిష్కారం కానున్నట్లు జడ్చర్ల శాసన సభ్యులు అనిరుధ్ రెడ్డి అన్నారు .భూభారతి చట్టం( భూమి హక్కుల రికార్డు చట్టం-2025 ) పై రైతులకు అవగాహన కల్పించేందుకు ఉద్దేశించి గురువారం నుండి ప్రారంభమైన అవగాహన కార్యక్రమంలో భాగంగా జడ్చర్ల మండల కేంద్రం చంద్ర గర్డెన్లో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ భూ భారతి చట్టం పై అవగాహన సదస్సు జిల్లా లో జడ్చర్ల లో ప్రారంభం కావడం సంతోషకరం అన్నారు.పేద రైతుల కోసం భూ భారతి చట్టం వచ్చిందని,అర్ చట్టం తీసుకువచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి సి.ఎం.రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. రైతులు ప్రభుత్వ కార్యాలయాలు చుట్టూ తిరగకుండా గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించి ఏ సమస్య అయినా భూ భారతి ద్వారా పరిష్కారం అవుతుందని తెలిపారు. రైతులకు మేలు జరిగేలా, ఎలాంటి భూ వివాదాలు లేని గ్రామాలను తీర్చిదిద్దేందుకు ఎన్నో రోజులు సమాలోచనలు చేసి మేధావులు, అధికారులు అందరితో చర్చించి రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చిందన్నారు.

గతంలో ధరణి ద్వారా భూ సమస్యలు పరిష్కారం కాలేదని అన్నారు. తాను,తన తల్లి కొనుగోలు చేసిన భూములకు ధరణి ద్వారా ఎదురుకొన్న ఇబ్బందులను సమావేశంలో ఆయన వివరించారు.ధరణి ద్వారా తప్పుడు ఏ.జి..పి.లతో దొంగ రిజిస్ట్రేషన్ లు జరిగిన ఉదంతాలు తెలిపారు..ధరణి లో ఉన్న లోపాలు సవరించి భూ సమస్యల పరిష్కారం కు ప్రభుత్వం భూ భారతి అర్. ఓ.అర్ చట్టం తీసుకు వచ్చిందని అన్నారు. ప్రతి రోజు గ్రామాల్లో ప్రజల నుండి వచ్చే సమస్యల్లో 90 శాతం భూ సమస్యలు అని తెలిపారు. పేద రైతులకు భూ భారతి చట్టం ద్వారా న్యాయం జరుగుతుందని అన్నారు.రెవెన్యూ అధికారులు చిత్త శుద్ధితో భూ భారతి చట్టం ద్వారా పేద రైతుల సమస్యలు పరిష్కరించాలని అన్నారు. జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి మాట్లాడుతూ భూ భారతి చట్టం ను ఏప్రిల్ 14 న అంబేద్కర్ జయంతి సందర్భంగా అమలులోకి వచ్చిందని అన్నారు.

భూభారతి చట్టం పేద రైతులకు చేరేలా అవగాహన కల్పించాలని అన్నారు. అందరి అభిప్రాయాలు సేకరించి, చర్చించిన పిదప ఈ చట్టాన్ని తీసుకురావడం జరిగిందని తెలిపారు.ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే ఫిర్యాదులలో ఎక్కువగా భూ సమస్యలతో వస్తున్నట్లు తెలిపారు. ధరణిలో తప్పొప్పుల సవరణకు రెవెన్యూ అధికారులకు ఎలాంటి అధికారాలు లేవని,సమస్యలు తీరాలంటే కోర్టులను ఆశ్రయించవలసి వచ్చేదని అన్నారు. సర్వే నెంబర్ లు మిస్ అవడం,తెల్ల కాగితం మీద రాసుకొని కొనుగోలు చేసిన భూములకు ఎటువంటి హక్కులు లేవని,ఇనాం భూములకు ఓ.అర్.సి.,38 ఈ సర్టిఫికెట్ మొదలగు మార్గాల ద్వారా భూమి హక్కులు సంక్రమించిన ప్పుడు ధరణి లో నమోదుకు ఎలాంటి నియమాలు లేవని తెలిపారు అన్ని భూ సమస్యలకు భూ భారతి పరిష్కారం చూపుతుందని అన్నారు.

ప్రతి వ్యక్తికి ఆధార్ కార్డు లాగా నే ప్రతి భూమికి భూదార్ కార్డ్ జారీ చేయడం జరుగుతుందని అన్నారు.భూ సమస్యల పరిష్కారానికి రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ ఉందని తెలిపారు.తహాశీల్దార్ దగ్గర పరిష్కారం కాకుంటే అర్.డి. ఓ కు,అర్.డి. ఓ దగ్గర కాకుంటే కలెక్టర్ కు అప్పీల్ చేసుకోవచ్చని అన్నారు జిల్లా కలెక్టర్ ఇచ్చిన తీర్పుపై అభ్యంతరాలు ఉంటే భూమి ట్రిబ్యునల్ కురెండవ అప్పీల్ వెళ్ళ వచ్చని తెలిపారు రిజిస్ట్రేషన్,మ్యూటేషన్ చెయ్యడానికి ముందు భూముల సర్వే మ్యాప్ తయారీ చేయడం జరుగుతుందని తెలిపారు.భూ భారతి చట్టం ద్వారా రెవెన్యూ వ్యవస్థ బలోపేతం అవుతుందని తెలిపారు. భూ భారతి చట్టం రూపకల్పనలో ప్రముఖ పాత్ర పోషించిన న్యాయ వాది భూమి సునీల్ మాట్లాడుతూ పది కాలాల పాటు నిలిచే చట్టం భూ భారతి అని పేర్కొన్నారు. ఏ గ్రామానికి వెళ్ళినా భూ సమస్యలు ఉన్నాయని,రాష్ట్రం లో 25 లక్షల మంది రైతులు ఏదో సమస్య ఎదుర్కొంటున్నారని తెలిపారు.భూ భారతి చట్టం లో భూమి రికార్డ్ లో లేకున్నా ,తప్పులు ఉన్నా, సెక్షన్ 4,సబ్ సెక్షన్ 5,6 కింద దరఖాస్తు పెట్టుకొంటే సమస్య పరిష్కరించడం జరుగుతుందని అన్నారు.జూన్ 2 నుండి ఆగస్టు 17 వరకు రెవెన్యూ సదస్సులు నిర్వహించ నున్నట్లు తెలిపారు.రెవెన్యూ అధికారులు గ్రామాలకు వస్తారని తెలిపారు. గ్రామంలో నిర్ణీత రెండు పేజీల దరఖాస్తు పెట్టుకొంటే సమస్య ను పరిష్కరిస్తారని తెలిపారు.

3,4 నెలల్లో రిజిస్ట్రేషన్ వ్యవస్థ లో విప్లవాత్మక మార్పులు రానున్నట్లు తెలిపారు .6 వేల మంది లైసెన్స్డ్ సర్వేయర్ లను నియమించి మ్యాప్ తయారు చేసి రిజిస్ట్రేషన్ చేసి రాబోవు రోజుల్లో పట్టాదారు పాస్ పుస్తకంలో కూడా మ్యాప్ పొందుపరచడం జరుగుతుందని అన్నారు.దేశంలో ఏ చట్టం లో లేని విధంగా భూ భారతి చట్టం లో నియమాలు ఉన్నవని ఆయన తెలిపారు.30 లక్షల మంది రైతులకు ఈ చట్టం ద్వారా మేలు జరుగుతుందని అన్నారు. సమావేశం లో ఏర్పాటు చేసిన స్క్రీన్ ద్వారా భూ భారతి చట్టం ను ప్రదర్శించి అవగాహన కలిగించారు. ఈ సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు,నియోజకవర్గ ప్రత్యేక అధికారి,జడ్.పి.సి. ఈ . ఓ వెంకట రెడ్డి,ఆర్.డి. ఓ నవీన్,తహాశీల్దార్ నర్సింగ రావు,తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా ప్రబంధ వాజ్మయము సాహిత్యాను శీలనం



**మహబూబ్ నగర్, ఏప్రిల్ 17 (మనం బ్యూరో):** ఎన్టీఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ, అండ్ పీజీ అటానమస్ కళాశాల మహబూబ్ నగర్ ఆధ్వర్యంలో ప్రబంధ వాజ్మయము సాహిత్యాను శీలనము ఒకరోజు జాతీయ సదస్సు లో భాగంగా ప్రత్యేక అతిథి శ్రీ ఆచార్య డిఎస్ఆర్ రాజాసింగ్ , ఆర్జేడి కళాశాల విద్య గౌరవ అతిథులు ,పాలమూరు విశ్వ విద్యాలయం జి.మధుసూదన్ రెడ్డి ప్రిన్సిపాల్ పీజీ కాలేజ్ మహబూబ్నగర్ , కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య వి. రాజేంద్రప్రసాద్ , డాక్టర్ వైస్ ప్రిన్సిపాల్ పద్మా అనురాధ, వైస్ ప్రిన్సిపాల్ అమీనా ముంతాజ్ జహాన్, డాక్టర్ పద్మవతి ఎంవిఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల డాక్టర్ పద్మావతి , డాక్టర్ జి సుకన్య, ప్రధాన చార్యులు బి.ఆర్.ఆర్ జిడీసీ జడ్చర్ల ప్రధాన ఆచార్యులు , ఆత్మీయ అతిధులు ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డి , ప్రముఖ సాహిత్య వేత జాతీయ సాహిత్య పరిషత్ అధ్యక్షులు , కీలకోపన్యాసకులు ఆచార్య సంగనభట్ల నరసయ్య విశ్రాంత ప్రధాన చార్యులు, ప్రముఖ సాహితీవేతలు స్వాగత నృత్యం ప్రబంధ వాజ్మయము సాహిత్యాను శీలనము ద్వారా ప్రారంభించారు. కార్యక్రమంలో భాగంగా కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ వి.రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ నేటి కాలంలో కవులు అంతరించిపోతున్న తరుణంలో ఈ కళాశాలలో ఒక్కరోజు జాతీయ సదస్సులో భాగంగా ప్రబంధ వాజ్మయము సాహిత్యాను శీలనము జాతీయ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ ప్రబంధ వాజ్మయం, వలన హాస్యము, చతురత, వర్ణన, శృంగారం, కథ, అనేక అంశాల ద్వారా ఆనాటి జీవన విధానం ఆనాటి స్థితి గతులు, ఆనాటి ఆర్థిక పరిస్థితులు , వారి ఆహాభావాలు ఏ విధంగా ఉన్నాయో ప్రిన్సిపాల్ తెలిపారు. కీలక ఉపన్యాసకులు సంగనభట్ల నరసయ్య మాట్లాడుతూ ప్రబంధాలు సంస్కృతాలు సాంప్రదాయాలు, ఆచారాలు అనే సంస్కృతి అనేది ఉత్తమమైన పద్ధతినే అనుసరించడమే సంస్కృతి అని తెలియజేశారు. ఆత్మీయ అతిథి కసిరెడ్డి వెంకటరెడ్డి ప్రబంధాలు నాడు రేపు అనే అంశంపై సుదీర్ఘంగా మాట్లాడారు. ఇట్టి కార్యక్రమంలో జాతీయ సదస్సులో పత్ర సమర్పకులు ఆన్లైన్లో పారిజాతపరహరణం, శ్రీకృష్ణదేవరాయల ఆముక్తమాలద విశిష్టత గురించి వివరించారు. ముగింపు కార్యక్రమంలో పాలమూరు యూనివర్సిటీ డాక్టర్ కే. రాజ్ కుమార్ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్, . ఈ కార్యక్రమంలో తెలుగు విభాగ అధిపతి డాక్టర్ లక్ష్మీనరసింహారావు, ఫిజిక్స్ డిపార్ట్మెంట్ కేశవర్ధన్ , కామర్స్ డిపార్ట్మెంట్ మధుసూదన్ శర్మ, శ్రీకృష్ణుడు, లింగమయ్య, అధ్యాపక బృందం అధ్యాపకేతర బృందం విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రాణాలు పోతున్న పట్టించుకోని ప్రభుత్వం



● సర్వీస్ రోడ్డు వేసేంతవరకు పోరాటం ఆగదు సిపిఐ మండల కార్యదర్శి జిల్లా యాదగిరి

**వేములపల్లి, ఏప్రిల్ 17 ( మనం న్యూస్):** మండల కేంద్రంలో అద్దంకి నార్కట్పల్లి రహదారి విస్తరణ పనులు పూర్తి చేయకపోవడంతో పాటు సర్వీస్ రోడ్డు వేయకపోవడంతో కావాలి వాహనదారులతోపాటు ప్రజలు ప్రమాదాల బారినపడి ప్రాణాలు కోల్పోతు న్నారని సిపిఐ మండల కార్యదర్శి జిల్లా యాదగిరి ఆవేదన వ్యక్తం చేశారు.

గురువారంమండల కేంద్రం లో సిపిఐ పార్టీ కార్యకర్తలతో కలిసి అద్దంకి నార్కట్పల్లి రహదారిపై రాస్తారోకో నిర్వహించారు.సర్వీస్ రోడ్డు ఏర్పాటు చేసే వరకు మా పోరాటం ఆగదన్నారు. గత ఇరువై ఏళ్లుగా ఈ రహదారిపై అనేక రోడ్డు ప్రమాదాల బారిన పడి మృత్యువాత పడి ఎన్నో కుటుంబాలు రోడ్డున పడ్డప్పటికీ సర్వీస్ రోడ్డు నిర్మించే ప్రయత్నం చేయకపోవడం బాధాకరమన్నారు. గత రెండు నెలల్లోనే మండల కేంద్రానికి చెందిన సుమారు ఆరుగురు వ్యక్తులు రోడ్డు ప్రమాదానికి గురై ప్రాణాలు కోల్పోయారన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఈ రహదారి వెంట సర్వీస్ రోడ్డు నిర్మించాలని డిమాండ్ చేశారు.మండల కేంద్రంలో సర్వీస్ రోడ్డు ఏర్పాటు చేసే వరకు సిపిఐ పార్టీ మరింత బలంగా పోరాటం చేస్తుందని హెచ్చరించారు.

కార్యక్రమంలో మిర్యాలగూడ, దామరచర్ల సిపిఐ పార్టీ కార్యదర్శులు ఎండి సయ్యద్, లింగా నాయక్,రైతు సంఘం కార్యదర్శి మద్దిరాల వెంకటరెడ్డి, దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కౌన్సిల్ మెంబర్ వల్లంపట్ల వెంకన్న, సీనియర్ నాయకులు రంగారెడ్డి,కొర్ర శ్రీనివాస్ నాయక్ కార్మిక సంఘం నాయకులు పుట్టల కృష్ణయ్య, సిపిఐ నాయకులు పెదపంగా ఆనందం, మాతంగి సత్యం, బొస్క పరమేష్,జడ భీమయ్య ,సంపతి మహేష్, వలంపట్ల సుధాకర్,నెహ్రూ నాయక్ గుడుగుంట్ల ట్ల విజయ్, మురళి, కుమ్మరి రాములు పాల్గొన్నారు .

## బదిలీపై వెళ్తున్న జిల్లా జడ్జికి వీడ్కోలు

**నిజామాబాద్, ఏప్రిల్ 17(మనం ప్రతినిధి):** నిజామాబాద్ జిల్లా జడ్జిగా విధులు నిర్వర్తించి బదిలీపై వెళ్తున్న జిల్లా సెషన్స్ జడ్జి సునీత కుంచాలకు కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ఘనంగా వీడ్కోలు పలికారు.

గురువారం సాయంత్రం జిల్లా కోర్టు భవన సముదాయంలోని ఛాంబర్ లో జిల్లా జడ్జిని కలిసిన కలెక్టర్, ఆమెకు పూల బొకేను అందించి, జ్ఞాపికను బహూకరించారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జిల్లాలో చేపట్టిన సామాజిక సేవా కార్యక్రమాల గురించి ఈ సందర్భంగా కలెక్టర్ ప్రస్తావిస్తూ అభినందనలు తెలియజేశారు. సామాజిక సేవా కార్యక్రమాలకు జిల్లా యంత్రాంగం తరపున



విశేష తోడ్పాటును అందిం చారని సెషన్స్ జడ్జి సునీత కుంచాల కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలిపారు.

## జిల్లా పోర్టుఫోలియో జడ్జి హైకోర్టు న్యాయమూర్తిని కలిసిన నూతన బార్ అసోసియేషన్

**కోదాడ,ఏప్రిల్ 17(మనం న్యూస్):** జిల్లా పోర్టుఫోలియో జడ్జి హైకోర్టు న్యాయమూర్తి రాధ రాణిని కలిసిన బార్ అసోసియేషన్ నూతన కమిటీ.గురువారం సాయంత్రం హైకోర్టులో సూర్యాపేట జిల్లా పోర్టుఫోలియో జడ్జి జస్టిస్ రాధరాణిని,హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ వినోద్ కుమార్,జస్టిస్ లక్ష్మణ్ లను కోదాడ బార్ అసోసియేషన్ నూతన కమిటీ కలిసి కోదాడ కోర్టు సమస్యలను వారి దృష్టికి తేవడం జరిగింది.ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి మాట్లాడుతూ కోదాడ కోర్టు బిల్డింగ్ త్వరగా పూర్తి చేయాలని,కోదాడ కు అదనపు జిల్లా న్యాయస్థానం ఏర్పాటు చేయాలని,ఖాళీగా ఉన్న జూనియర్ సివిల్ జడ్జి పోస్టులను భర్తీ చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో హైకోర్టు పిపి పల్లె నాగేశ్వరరావు,బార్ అసోసియేషన్



ప్రధాన కార్యదర్శి రామిశెట్టి రామకృష్ణ,ఉపాధ్యక్షులు ఉయ్యాల నర్సయ్య,సీనియర్ న్యాయవాదులు మేకల వెంకటరావు,దేవబత్తిని నాగార్జున రావు,సిహెచ్ రామిరెడ్డి,ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ ఎస్వీ చలం,ఎండి హుస్సేన్,బండి వీరభద్రరావు పాల్గొన్నారు.

## చట్టాలపై ప్రజలు అవగాహన పెంచుకోవాలి

● జిల్లా కలెక్టర్ నందలాల్ పవార్

**భూభారతి చట్టంతో రైతులకు ప్రయోజనం**



**గరిడేపల్లి,ఏప్రిల్ 17,(మనం న్యూస్):** ప్రభుత్వాలు అమలు చేసే చట్టాలపై ప్రజలు పూర్తి అవగాహన పెంచుకోవాలని సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ కోరారు.మండల కేంద్రమైన గరిడేపల్లిలో పైడిమర్రి రంగనాథ్ ఫంక్షన్ హాల్ లో భూభారతి చట్టం 2025 పై గురువారం రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సదస్సులో జిల్లా ఎస్పీ నర్సింహతో కలిసి ఆయన పాల్గొన్నారు.సభను ఉద్దేశించి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి రోజు భారతి చట్టం అమల్లోకి తీసుకువచ్చింది అని తెలిపారు.ఈ చట్టంపై ఇప్పటికే రాష్ట్రస్థాయి జిల్లాస్థాయిలో రెవెన్యూ సిబ్బందికి అవగాహన కల్పించడం పూర్తయినట్లు తెలిపారు.ప్రస్తుతం మండల స్థాయిలో ప్రజలకి భూభారతి చట్టంపై అవగాహన కల్పించేందుకు జిల్లాలోని 23 మండలాల్లో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ అవగాహన సదస్సును జిల్లా వ్యాప్తంగా మొదటగా గరిడేపల్లి మండలంలో ప్రారంభించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.

దేశంలోనే గరిడేపల్లి మండలం నుంచి అత్యధికంగా నాణ్యమైన ధాన్యం పండించి ప్రజలకు మంచి బియ్యాన్ని అందిస్తున్న రైతుల ఆయన ప్రత్యేకంగా అభినందించారు.గతంలో అమలులో ఉన్న ధరణి పోర్టల్ లో చాలా సమస్యలను పరిష్కరించడానికి వీలు లేకుండా ఉన్నాయని ప్రతి సమస్య కలెక్టర్ ద్వారా కోర్టు ద్వారా గాని పరిష్కరించే విధంగా ఉందని తెలిపారు.దీంతో ప్రతి చిన్న సమస్యకు మారుమూల గ్రామం నుంచి సూర్యాపేట జిల్లా కేంద్రానికి వచ్చి సమస్యపై దరఖాస్తు అందించాలంటే ప్రజలకు చాలా ఇబ్బందిగా ఉండేదని తెలిపారు.ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టం ద్వారా అధికార వికేంద్రీకరణ జరుగుతుందని తెలిపారు.దీని ద్వారా తహసిల్దార్,ఆర్డీవో,కలెక్టర్ స్థాయిలో సమస్యలను పరిష్కరించి అవకాశం కలిగిందన్నారు.త్వరలో గ్రామాల్లో భూ సమస్యలను పరిష్కరించేందుకు గ్రామ పరిపాలన అధికారిని (జిపిఓ) నియమిస్తున్నట్లు తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుతం నాలుగు మండలాలలో పైలెట్ ప్రాజెక్టు కింద భూపాలకు చట్టాన్ని అమలు చేస్తున్నారని తెలిపారు.అనంతరం ప్రతి జిల్లాలోని ఒక్కో మండలంలో అమలు చేస్తారని అక్కడ ఏమైనా సమస్యలు పరిష్కారం కాకపోతే భూభారతి చట్టంలో అవసరమైన మార్పులు చేసి సమస్యలు పరిష్కరించే విధంగా తీర్చిదిద్దుతారని తెలిపారు.జూన్ రెండవ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా భూభారత చట్టం అమలు చేయనున్నట్లు ఆయన తెలిపారు.భూమి ఉన్న ప్రతి రైతు తమ కుటుంబ సభ్యులుగా భూమిని చూసుకుంటారని ఎంతో ఉద్వేగ భరితమైన భావంతో భూమిని చూసుకుంటారని తెలిపారు.రైతులు తమ కుటుంబం బ్రతికేందుకు భూమి ఆధారంగా చూసుకుంటారని తెలిపారు.తమ కుటుంబానికి ఆధారంగా ఉన్న ఆ భూమి తన నిరూపించు కునేందుకు పట్టాదారు పాస్ బుక్ ఉండాలని కోరుకుంటారని తెలిపారు.2020 అక్టోబర్లో దరఖాస్తు చేసుకున్న సాదా బైనామా లను పరిశీలించి భూభారతి చట్టం ద్వారా 13 (బి) లకు పట్టాదారుపాస్ పుస్తకం లో అప్డేట్ చేయడం జరుగుతుందని తెలిపారు. ఇలాంటి అవకాశం ధరణిలో లేదని ప్రస్తుత భూ భారతిలో ఈ అవకాశం ఉందని ఆయన వివరించారు. వారసత్వం భవతి అమలు చేసే అవకాశం ధరణిలో లేదని ప్రస్తుత భూభారతిలో ఈ అవకాశం కల్పిం చాలని తెలిపారు.ప్రతి సంవత్సరం డిసెంబర్ 31న ప్రతి గ్రామంలో ప్రతి రైతుకి వన్ బి అందచేస్తామని ఏమైనా తప్పులు ఉంటే సరిచేస్తామని తెలిపారు.ప్రతి వ్యక్తికి ఆధార్ కార్డు ఉన్నట్లుగానే భూమి ఉన్న రైతులకు భూధార్ అనే పేరుతో యూనిక్ నెంబర్ ఇచ్చి ప్రతి భూమికి సరిహద్దులు నిర్ణయించి సర్వే మ్యాప్ ని భూభారతి పోర్టల్ లో అప్డేట్ చేస్తామని ఆయన తెలిపారు.ప్రజలు ఈ పోర్టల్ నుంచి మ్యాప్ ని పొందవచ్చని తెలిపారు.మరి కొద్ది రోజుల్లో భూభారతి చట్టం పూర్తిగా అమల్లోకి రాగానే భూమికి సంబంధించిన సమస్యలన్నింటిని పరిష్కరించేందుకు రెవిన్యూ అధికారులు కృషి చేస్తారని.శిక్షణ వారీగా భూ భారతి చట్టంపై బిగ్ స్క్రీన్ పై ప్రదర్శించి కలెక్టర్ ప్రజలందరికీ వివరించారు.అనంతరం జిల్లా ఎస్పీ నరసింహ మాట్లాడుతూ భూ భారతి చట్టం ద్వారా ప్రజలకి గ్రామస్థాయిలో భూ సమస్యలపై పరిష్కరిం చేందుకు సమగ్రమైన చట్టాన్ని రూపొందించడం చాలా అద్భుతమని అన్నారు.ప్రజలు భూమి హద్దుల విషయంలో ఘర్షణ పడి కొట్లాటకు పోయి ప్రాణాలు కోల్పోయి అనవసరంగా రౌడీ షీట్ కేసులు నమోదు అవుతున్నాయని భూములకు సంబంధించిన ఎటు వంటి సమస్యనైనా రెవెన్యూ అధికారుల ద్వారా పరిష్కరించుకోవాలని సూచించారు.

జిల్లా అదనపు కలెక్టర్ రాంబాబు మాట్లాడుతూ భూభారతి చట్టంలో సాదా బైనామా అమలు,విస్తీర్ణంలో మార్పులు, చేర్పులు,సర్వేనెంబర్ మార్పు లాంటివి అమలు చేసి అవకాశం ఉందన్నారు.గతంలో ధరణిలో ఇలాంటి అవకాశం లేదని తెలిపారు.రెవిన్యూ ప్రక్షాళనలో భాగంగా జిల్లాలో 279 మంది గ్రామ పరిపాలన అధికారులు రాబోతున్నారని వారి ద్వారా గ్రామాల్లో అనేక సమస్యలు పరిష్కారం అయ్యే అవకాశం ఉంటుంది అని తెలిపారు.సమావేశంలో ఆర్డీవో శ్రీనివాసులు, హుజూర్నగర్,నేరేడుచర్ల,గరిడేపల్లి,పాలకీడు,మఠంప ల్లి,చింతలపాలెం మండలాలు చెందిన తాసిల్దారులు కవిత,నాగార్జున రెడ్డి,సైదులు,కమలాకర్, మంగ, జ్యోతి, సురేందర్ రెడ్డి,పిఎసిఎస్ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ,గంటా సుధాకర్ రెడ్డి తోపాటు రెవె న్యూ సిబ్బంది స్థానిక నాయకులు వివిధ గ్రామాలకు చెందిన రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు మేలు చేసేందుకే భూభారతి చట్టం

● దేవరకొండ శాసనసభ్యులు బాలు నాయక్

**కొండమల్లేపల్లి, ఏప్రిల్ 17 (మనం న్యూస్):** భూభారతి చట్టం( భూమి హక్కుల రికార్డు చట్టం-2025 ) పై రైతులకు అవగాహన కల్పించేందుకు ఉద్దేశించి గురువారం నుండి ప్రారంభమైన అవగాహన కార్యక్రమంలో భాగంగా దేవరకొండ డివిజన్ కొండమల్లేపల్లి తహసిల్దార్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. పేద రైతుల కోసం భూ భారతి చట్టం వచ్చిందని ఎమ్మెల్యే అన్నారు. రైతులకు సంబంధించిన ఏ సమస్య అయినా భూ భారతి ద్వారా పరిష్కారం అవుతుందని తెలిపారు. రైతులకు మేలు జరిగేలా, ఎలాంటి భూ వివాదాలు లేని గ్రామాలను తీర్చిదిద్దేందుకు ఎన్నో రోజులు సమాలోచనలు చేసి మేధావులు, అధికారులు అందరితో చర్చించి రాష్ట్ర ప్రభుత్వం భూ భారతీ చట్టాన్ని తీసుకొచ్చిందన్నారు. ముందుగా రాష్ట్రంలోని నాలుగు జిల్లాలోని నాలుగు మండలాలలో పైలెట్ ప్రాజెక్టుగా అమలు చేసిన తర్వాత ఈ చట్టాన్ని శాసనసభలో ప్రవేశపెట్టడం జరిగిందని, ఈ చట్టంతో 80% సమస్యలు తహసిల్దార్ ద్వారా పరిష్కారం అవుతాయని ,తక్కిన 20% ఆర్డిఓ లేదా జిల్లా కలెక్టర్ ద్వారా పరిష్కారం అవుతాయన్నారు. భూభారతి ద్వారా కోర్టు కేసుల సమస్యల పరిష్కారానికి కూడా అవకాశం ఉందని, జూన్ 2 నుండి భూభారతి పోర్టల్ పూర్తిగా వినియోగంలోకి వస్తుందని అన్నారు. భూభారతి చట్టంపై విస్తృత ప్రచారం కల్పించాలని, రైతులందరూ చట్టం గురించి తెలుసుకోవాలని, దీన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. గతంలో ధరణి వల్ల అనేక సమస్యలు ఉండేవని ,వీటన్నింటిని దృష్టిలో ఉంచుకొని పేద రైతులకు మేలు చేసేందుకే ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చిందని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమంలో భాగంగా సన్నబియ్యాన్ని పంపిణీ చేస్తున్నదని, ఇందుకుగాను రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా సన్న ధాన్యం పండించిన రైతులకు మద్దతు ధరతో పాటు, 500 రూపాయల బోనస్ ఇచ్చి వరి ధాన్యం కొంటున్నదని, ఆ ధాన్యాన్ని సన్న బియ్యంగా మార్చి పేద ప్రజలకు ఉచితంగా పంపిణీ చేస్తున్నదని తెలిపారు. నియోజకవర్గానికి 3500 చొప్పున ఇందిరమ్మ ఇండ్లను ఇస్తున్నామని, ఎవరు చేయనివిధంగా కులగనన చేపట్టడం జరిగిందని, అలాగే ఎస్సీ వర్గీకరణను తమ ప్రభుత్వం తీసుకువచ్చిందని తెలిపారు. ఈ పథకాలన్నింటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ భూభారతి చట్టం పేద రైతులకు చేరేలా అవగాహన కల్పించాలని అన్నారు.ఈ చట్టం ద్వారా వికేంద్రీకరణ కల్పించడం జరిగిందని, ధరణిలో 35 మాడ్యూల్స్ ఉండగా, భూభారతిలో కేవలం 6 షెడ్యూళ్లు మాత్రమే








ఉన్నాయని, భూ భారతిలో సమీకృత సమస్యల పరిష్కారానికి అవకాశం ఉందన్నారు. నాలుగు నెలలుగా అందరి అభిప్రాయాలు సేకరించిన తర్వాత ఈ చట్టాన్ని తీసుకురావడం జరిగిందని, భూములకు సంబంధించి నక్ష, సర్వేనెంబర్, ఇతర వివరాలన్నీ శాస్త్రీయమైన పద్ధతిలో భూ భారతిలో పొందుపరచడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. మ్యుటేషన్లకు సంబంధించి 30 రోజుల్లో కాకుంటే ఆటోమేటిక్ గా 31వ రోజు మ్యుటేషన్ అవుతుందని, అలాగే భూ భారతి చట్టంలో రెవెన్యూ రికార్డులను అప్డేట్ చేసుకునే అవకాశం ఉందని, ఇదొక చారిత్రాత్మక అడుగు అని అన్నారు. అలాగే కోర్టులో పెండింగ్ లో ఉన్న కేసులు సైతం పరిష్కారానికి భూ భారతిలో అవకాశం ఉందని, రాష్ట్ర ప్రభుత్వం న్యాయ సహాయం కోరిన వారికి ఉచితంగా న్యాయవాదిని కూడా అందిస్తుందని తెలిపారు. అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ మాట్లాడుతూ ధరణి పోర్టల్ లో 35 మాడ్యూల్స్ ఉండగా, భూభారతి పొరటల్ లో ఆరు షెడ్యూల్స్ ఉన్నాయని, భూ భారతిపై అవగాహన కోసం ఈ నెలాఖరు వరకు అన్ని మండల కేంద్రాలలో అవగాహన సదస్సు లు నిర్వహించడం జరుగుతుందని, వీటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. భూ భారతిలో రైతు సమస్యలు పరిష్కారం కాకపోతే అప్పీల్ కు వెళ్లే అవకాశం కూడా ఉందని అన్నారు. అంతకుముందు దేవరకొండ ఆర్డీవో రమణారెడ్డి, అడిషనల్ ఎస్పీ మౌనిక, కొండమల్లేపల్లి ప్రత్యేక అధికారి,జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి తదితరులు భూభారతి చట్టంపై రైతులకు అవగాహన కల్పించారు. తహసిల్దార్ హుస్సేన్, మార్కెట్ కమిటీ చైర్మన్ ,ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు, పాల్గొన్నారు.

# భూ వివాదాల శాశ్వత పరిష్కారానికి 'భూ భారతి' చట్టం దోహదం

- అవగాహన సదస్సులలో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

**నిజామాబాద్, ఏప్రిల్ 17(మనంప్రతినిధి):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూ భారతి' నూతన ఆర్.ఓ.ఆర్ చట్టం భూ వివాదాల శాశ్వత పరిష్కారానికి ఎంతగానో దోహదపడుతుందని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అన్నారు. నిజామాబాద్ జిల్లా కమ్మర్పల్లి, మోర్తాడ్ మండల కేంద్రాలతో పాటు, ఏర్గట్ల మండలం బట్టాపూర్ లో భూభారతి నూతన చట్టంపై రైతులకు గురువారం అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ సదస్సులలో కలెక్టర్ పాల్గొని, భూభారతి చట్టంపై, అందులోని అంశాల గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరిస్తూ రైతులకు సవివరంగా అవగాహన కల్పించారు. ఎలాంటి వివాదాలకు తావు లేకుండా రైతులకు సంబంధించిన భూములపై వారికి పూర్తి యాజమాన్య హక్కులు కల్పించేందుకు ప్రభుత్వం అనేక కొత్త అంశాలను పొందుపరుస్తూ ఈ నూతన ఆర్.ఓ.ఆర్ చట్టాన్ని తెచ్చిందని వివరించారు. భూమి హక్కుల భద్రత, భూ సమస్యల సత్వర పరిష్కారం, రైతుల మేలు కోసం చారిత్రక మార్పు దిశగా ఈ నూతన ఆర్ఓఆర్ చట్టం ఉపకరిస్తుందని, రైతుల భూములకు భరోసా లభిస్తుందని సూచించారు. భూ సమస్యల పరిష్కారానికి వెసులుబాటు కల్పించే ఈ చట్టంపై అవగాహనను ఏర్పర్చుకోవాలని, భూ సమస్యలు కలిగిన రైతులు దీనిని సద్వినియోగం చేసుకోవాలని హితవు పలికారు. పైలెట్ ప్రాజెక్టు కింద రాష్ట్రంలోని నాలుగు మండలాలలో దీనిని ఈ నెలాఖరు వరకు ప్రయోగాత్మకంగా అమలు చేస్తారని, క్షేత్రస్థాయిలో ప్రభుత్వం దృష్టికి వచ్చే ఇతర ఏవైనా అంశాలు, సమస్యలను కూడా పరిశీలించి ఈ చట్టంలో చేర్చడం




జరుగుతుందని తెలిపారు. అనంతరం మే మొదటి వారం నుండి రాష్ట్ర వ్యాప్తంగా అన్ని రెవెన్యూ గ్రామాలలో భూభారతి చట్టాన్ని అమలు చేస్తారని అన్నారు. ఇందులో భాగంగానే జిల్లాలోని అన్ని రెవెన్యూ గ్రామాలలో భూభారతి నూతన చట్టంపై సదస్సులు నిర్వహించి రైతుల నుంచి భూ సమస్యలపై అర్జీలు స్వీకరించి పరిష్కరించడం జరుగుతుందని అన్నారు. రెవెన్యూ అధికారులే గ్రామాలకు వచ్చి అర్జీలు స్వీకరిస్తారని, నిర్ణీత కాల వ్యవధిలోపు వాటిని పరిష్కరిస్తారని అన్నారు. భూ వివాదాల విషయంలో అప్పీలు చేసుకున్న పేద రైతులకు ఉచిత న్యాయ సహాయం సమకూరుస్తారని సూచించారు. ఈ చట్టం ప్రవేశపెట్టిన ఏడాది కాలం లోపు భూ సంబంధిత సమస్యలపై అర్జీలు పెట్టుకునే అవకాశం కల్పించారని వివరించారు. భూ సమస్యల పరిష్కారానికి రెండంచెల వ్యవస్థ ఉంటుందని, ఈ. చట్టం ద్వారా రైతులకు వారి భూముల వివరాలతో కూడిన భూధార్ కార్డులను కేటాయిస్తారని తెలిపారు. భూ సమస్యలు తెలుసుకుని సులభతరంగా పరిష్కరించేందుకు ఈ చట్టం ఉపయోగపడుతుందన్నారు. వ్యవసాయ భూములతో పాటు వ్యవసాయేతర, మిగితా అన్ని రకాల భూముల రికార్డులు రెవెన్యూ కార్యాలయంలో నమోదు అయి ఉంటాయని అన్నారు. ఇదివరకటి ధరణిలో రికార్డుల నిర్వహణ లేదని, ఇప్పుడు రికార్డుల నిర్వహణ ఉంటుందని, భూమి కలిగిన ప్రతి రైతుకు ఆధార్ కార్డు తరహాలో 'భూధార్' కార్డు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. గతంలో ఏదైనా సమస్య పరిష్కారం కాకుంటే అప్పీల్ వ్యవస్థ లేదని సివిల్ కోర్టులను ఆశ్రయించాల్సి వచ్చేదని, ఇప్పుడు ఆర్డీఓ, కలెక్టర్, సీసీఎల్ఏ స్థాయిలలో అప్పీల్ వ్యవస్థ ఉందని, ప్రతి అంశం భూభారతి పోర్టల్ లో ఉంటుందని, ఎవరైనా వారి భూములకు సంబంధించిన వివరాలను పరిశీలించుకోవచ్చని తెలిపారు. ప్రతి సంవత్సరం డిసెంబర్ 31న భూభారతి చట్టంలోని నిబంధనల ప్రకారం రికార్డులను అప్డేట్ చేయడం జరుగుతుందన్నారు. కాగా, భూ సమస్యలు, లోటుపాట్ల సవరణ వంటి వాటి కోసం రైతులు మధ్యవర్తులను, దళారులను ఆశ్రయించవద్దని, ఎవరికీ ఎలాంటి డబ్బులు ఇవ్వకూడదని సూచించారు. అసైన్ మెంట్ భూములకు సంబంధించి కూడా త్వరలోనే ప్రభుత్వం సమగ్ర మార్గదర్శకాలను జారీ చేయనుందని తెలిపారు. ఈ సందర్భంగా భూభారతి చట్టంలోని కీలక అంశాలైన భూ రికార్డులలో తప్పుల సవరణ, వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్, మ్యుటేషన్, వారసత్వంగా వచ్చిన భూములకు మ్యుటేషన్, ఇతర మార్గాల ద్వారా వచ్చిన భూమికి మ్యుటేషన్, సాదా బైనామాల క్రమబద్ధీకరణ, పట్టాదారు పాసు పుస్తకాలు, అప్పీల్ వ్యవస్థ, రివిజన్ అధికారాలు, గ్రామ రెవెన్యూ రికార్డులు, రికార్డుల నకలు పొందడం ఎలా అనే అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. ధరణి పోర్టల్ లో లేని అనేక సమస్యలకు భూభారతి చట్టం ద్వారా పరిష్కారం లభిస్తుందని అన్నారు. అనంతరం ఆయా అంశాలపై రైతులు వెలిబుచ్చిన సందేహాలను కలెక్టర్ నివృత్తి చేశారు. ఇంకనూ ఈ నూతన చట్టంలో ఎలాంటి అంశాలు చేరిస్తే బాగుంటుందనే దానిపై సలహాలు సూచనలు చేయవచ్చని అన్నారు. ఈ సదస్సులలో ఆర్మూర్ ఆర్డీఓ రాజా గౌడ్, స్థానిక అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## విశ్రాంత ఉద్యోగులు సమాజసేవలో భాగస్వాములు కావాలి

- అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్

**నిజామాబాద్, ఏప్రిల్ 17(మనం న్యూస్):** సుభాష్ నగర్ లోని తెలంగాణ ఆల్ పెన్షనర్స్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ వారి నూతన భవనం ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా ఇందూర్ అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ పాల్గొనడం జరిగింది..ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు కేంద్ర, రాష్ట్ర శాఖలలో పని చేసి పదవి విరమణ పొందిన సీనియర్ సిటిజన్స్ అందరు వారి అనుభవాన్ని సమాజ శ్రేయస్సుకు ఉపయోగించాలని అన్నారు. విశ్రాంత



ఉద్యోగులు గుర్నాల సరోజినమ్మ ని ఆదర్శంగా తీసుకోవాలన్నారు వారు చేస్తున్న సేవ కార్యక్రమాలను కొనియాడారు.రాష్ట్ర ప్రభుత్వం రిటైర్డ్ ఉద్యోగుల బినిఫిట్స్ ఇతర సమస్యలను అసెంబ్లీలో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని అలాగే విశ్రాంత ఉద్యోగుల ఆరోగ్య సంక్షేమం కొరకు యోగ కేంద్రం, లైబ్రరీ ఏర్పాటుకు ప్రభుత్వ నిధులు సమాకూర్చేల కృషి చేస్తానని హామీ ఇచ్చారు.నూతనంగా ఏర్పాటు చేసిన సంఘం భవనం ఉపయోగనికి ధన్ పాల్ లక్ష్మి భాయ్ విఠల్ గుప్తా చారిటబుల్ ట్రస్ట్ ధ్వరా వంద కుర్చీలు అందచేశారు. ఈ సందర్భంగా వివిధ రంగాలలో సేవలు అందిస్తున్న ప్రముఖులను ఎమ్మెల్యే సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ కిరణ్ కుమార్, దశరథ్ డిప్యూటీ డైరెక్టర్ ట్రెజరరీ శాఖ, రసూల్ భీ మహిళా శిశు సంక్షేమ, వయో వృద్ధుల శాఖ జిల్లా అధికారిణి, పి. కృష్ణా మూర్తి . రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆల్ పెన్స నర్స్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మోర్తాడ్ లో ఐకెపి, పాక్స్, కస్తూర్బా విద్యాలయం సందర్శించి పరిశీలించిన కలెక్టర్

**మోర్తాడు, ఏప్రిల్ 17(మనం న్యూస్):** బాల్కొండ నియోజకవర్గం లో గల మోర్తాడ్ మండలములోని ఐ కె పి, పాక్స్ ఆధ్వర్యములో ఏర్పాటు చేసినటువంటి వరి కొనుగోలు కేంద్రాలను, మోర్తాడ్ లోని కస్తూర్బా విద్యాలయం ను జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు గురువారం రోజున ఆకస్మికంగా విచ్చేసి సందర్శించి పరిశీలించారు. వరి కొనుగోలు కేంద్రంలో రైతుల వద్ద కొనుగోలు ధాన్యం వివరాలను అడిగి తెలుసుకున్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వరి ధాన్యం కొనుగోలు చేయాలని సంబంధిత అధికారులకు జిల్లా కలెక్టర్ సూచించారు. మండల కేంద్రమైన మోర్తాడ్ లో గల కస్తూర్బా విద్యాలయ బాలికల పాఠశాలలో కలెక్టర్ స్వయంగా డార్మెటరీ, స్టోర్ రూమ్, కిచెన్ తదితర వాటిని పరిశీలించారు. స్టోర్ రూమ్ లో నిల్వ ఉంచిన సన్నబియ్యం, ఇతర సరుకుల నాణ్యతను, విద్యార్థుల కోసం వండిన మధ్యాహ్న భోజనాన్ని జిల్లా కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. మెనూ ప్రకారం పట్టికలో పొందుపర్చిన వాటికి, అనుగుణంగానే ఆహార పదార్థాలు ఉన్నాయా లేవా,



విద్యార్థులకు పట్టిక మేరకు భోజనం అందిస్తున్నారా లేదా అని అని తనిఖీ చేయడమే కాకుండా విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.. మెనూ ప్రకారం ఉడకబెట్టిన కోడిగుడ్లు, నిర్ణీత రోజులలో మాంసాహారం అందిస్తున్నారా అని ఆరా తీశారు. భోజనం తయారు చేసేందుకు వినియోగించే ఆహార పదార్థాలు, సరుకులు, కూరగాయలు కలుషితం కాకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని నిర్వాహకులకు జిల్లా కలెక్టర్ ఆదేశించారు. మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించేలా, వరి కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి జాప్యం జరగకుండా సంబంధిత అధికారులు ప్రతిరోజు పర్యవేక్షించాలన్నారు. మెను పట్టికలో ప్రకారం విద్యార్థులకు భోజనం అందించేలా నాసిరకమైన బియ్యం, ఇతర ఆహార పదార్థాలు, కూరగాయలు సరఫరా చేసిన సమయంలో అధికారులకు సమాచారం వెంటనే అందించి మార్పిడి చేయించుకోవాలని కలెక్టర్ సూచించారు. విద్యార్థినుల ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని, క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు జరిపించాలని విద్యాలయ ప్రిన్సిపల్, అధ్యాపకులకు, సంబంధిత మండల అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశించారు. జిల్లా కలెక్టర్ వెంట జిల్లా రూరల్ డెవలప్మెంట్ అధికారి, సివిల్ సప్లై అధికారులు,ఆర్మూర్ ఆర్డీఓ రాజాగౌడ్, మోర్తాడ్ మండల ఎంపీడీఓ తిరుమల, మోర్తాడ్ మండల తహశీల్దార్ కృష్ణ, ఆర్. ఐ. రంజిత్ కుమార్, ఐకెపి ఎపిఎం ప్రమీల, ఐకెపి సీసీలు, సొసైటీ అధికారులు, పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్.స్వప్న, కస్తూర్బా మహిళ ఉపాధ్యాయులు, విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

## వక్ఫ బిల్ చట్టం చట్టబద్ధతపై సుప్రీంకోర్టులో విచారణ షురూ

- సుప్రీంకోర్టులో కేసు దాఖలు
- ప్రభుత్వ సలహాదారుడు మొహమ్మద్ షబ్బీర్ అలీ

**నిజామాబాద్, ఏప్రిల్ 17(మనంప్రతినిధి):** కాంగ్రెస్ పార్టీ తరపున రాహుల్ గాంధీ రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు సుప్రీంకోర్టులో కేసు దాఖలు చేసిన ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ కేసు దాఖలు చేశారు.ఈ కేసును సల్మాన్ ఖుర్షీద్ బృందం వాదిస్తున్నారు.ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూవక్ఫ (సవరణ)చట్టం-2025 చెల్లుబాటును సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై సర్వోన్నత న్యాయస్థానం బుధవారం ప్రారంభించిందన్నారు.సీజేఐ జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ సంజయ్ కుమార్, జస్టిస్ కేవీ విశ్వనాథన్లతో కూడిన ధర్మాసనం పిటిషన్లపై విచారణ చేపట్టిందన్నారు ఇదే సమయంలో కేంద్ర ప్రభుత్వం సైతం కేవియెట్ దాఖలు చేసిందని, విచారణకు ముందు సుప్రీంకోర్టు తమ ఎదుట రెండు ప్రశ్నలు ఉన్నాయని పేర్కొంది.మొదటిది కేసును విచారించాలా? లేదంటే హైకోర్టుకు అప్పగించాలా? అని.. రెండోది న్యాయవాదులు వాదించాలనుకుంటున్న అంశాలపై తెలిపింది. ఓ పిటిషనర్ తరపున తమ సీనియర్ న్యాయవాదుల బృందం వాదనలు వినిపించారు.పార్లమెంట్ చట్టం ద్వారా మత విశ్వాసంలో కీలకమైన అంతర్భాగ అంశాల్లో తలదూర్చడమే అన్నారుఆర్టికల్ 25, 26లకు వ్యతిరేకంగా వక్ఫ్ సవరణ చట్టం ఉందని తీసుకోగలదన్నారు. ఎవరైనా వక్ఫ్ను స్థాపించాలనుకుంటే.. అతను ఐదేళ్లు ఇస్లాంను పాటిస్తున్నాడని నిరూపించుకోవాల్సి ఉందన్నారు. ఆస్తుల సర్వే బాధ్యత కలెక్టర్కు ఇచ్చారని.. ఇది



సుప్రీంకోర్టుకు తెలిపామన్నారు. చట్టం ప్రకారం' అనే పదాలు అనే పదాలు ముస్లిం మతానికి సంబంధించిన ముఖ్యమైన ఆచారాన్ని ప్రభావితం చేస్తాయని,ఈ పదబంధం ఇస్లాం మతానికి సంబంధించి మౌలికమైన ఆచారాలను దూరం చేస్తుందని పేర్కొన్నారు. వక్ఫ్-అలల్-ఔలాద్ను సృష్టించినప్పుడు మహిళల వారసత్వ హక్కులను నిరాకరించరాదని.. దీనిపై ప్రభుత్వం ఎలా నిర్ణయం రాజ్యాంగ విరుద్ధమన్నారు. గతంలో ముస్లింలు మాత్రమే వక్ఫ్ కౌన్సిల్, బోర్డులో భాగమని.. సవరణ తర్వాత హిందువులు కూడా భాగం కావొచ్చని.. ఇది పార్లమెంటరీ చట్టం ప్రాథమిక హక్కులను ప్రత్యక్షంగా ఉల్లంఘించ డమేనన్నారు. భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టుపై మాకు పూర్తి స్థాయి నమ్మకం ఉందని తప్పకుండా మాకు న్యాయం జరుగుతుందన్నారు.

## జాతీయం- అంతర్జాతీయం

### మస్క్ వంటి వారు అరుదుగా కనిపిస్తారు: పొగిడిన పుతిన్

**మాస్కో, ఏప్రిల్ 17:** టెస్లా సారథి ఎలాన్ మస్క్ను రష్యా అధినేత వ్లాదిమిర్ పుతిన్ పొగడ్తలతో ముంచెత్తారు. టెస్లా బాస్, డోజ్ సారథి ఎలాన్ మస్క్ను గతంలో సోవియట్ కాలం నాటి రాకెట్ శాస్త్రవేత్త సెర్గీకొరొలోవ్తో ఆయన్ను పోల్చారు. మాస్కోలోని బౌమన్ యూనివర్శిటీలో విద్యార్థులను ఉద్దేశించి పుతిన్ ప్రసంగించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ మస్క్ వంటి వ్యక్తులు చాలా అరుదుగా కనిస్తారన్నారు. ''మీకు తెలుసా.. అమెరికాలో మస్క్ అనే వ్యక్తి ఉన్నాడు. అతడు అంగారక గ్రహం



గురించిన కలలను గొప్పగా చెబుతుంటాడు. మానవ జాతిలో ఇలాంటి వారు చాలా అరుదు. అతడి కలలు కొంతకాలం తర్వాత వాస్తవరూపం ధరిస్తాయి. అలాంటి వ్యక్తులు చాలా అరుదుగా కనిపిస్తారు. ఈ రోజున నాకు నమ్మశక్యం కానివి భవిష్యత్తులో నిజాలు అవుతాయి.

అంతకుముందు జర్నలిస్ట్ టకర్ కార్ల్సన్తో మాట్లాడుతూ ''ఎలాన్ మస్కుకు ఎదురులేదు'' అని పుతిన్ వ్యాఖ్యానించారు. 2023 ఈస్టర్న్ ఎకనామిక్ ఫోరమ్లో పుతిన్ మాట్లాడుతూ ఎలాన్ ఓ అసాధారణ వ్యక్తి.. ప్రతిభావంతుడైన వ్యాపారవేత్త. ఈ విషయాన్ని ప్రపంచం మొత్తం గుర్తించింది అని పుతిన్ పేర్కొన్న సంగతి తెలిసిందే.

స్టార్లింక్కు రష్యా నుంచి ముప్పు..

ఓవైపు పుతిన్ మస్కును పొగుడుతున్నా.. మరోవైపు స్టార్లింక్ ప్రాజెక్టుకు రష్యా నుంచి ముప్పు పొంచి ఉందని సెక్యూర్ వరల్ ఫౌండేషన్ సంస్థ విడుదల చేసిన రిపోర్టులో పేర్కొంది. 316 పేజీల ఈ నివేదికలో పలు అంశాలను ప్రస్తావించింది. ఉపగ్రహాలను కూల్చే సామర్థ్యం మొత్తం 12 దేశాలకు ఉన్నట్లు వెల్లడించింది. ఉక్రెయిన్ యుద్ధంలో 2022 నుంచి స్టార్ లింక్ వినియోగం మొదలుపెట్టినా.. 2024లో మాత్రం కొన్ని సమస్యలు ఎదురయ్యాయని వెల్లడించింది. రష్యా పరీక్షిస్తున్న ఎలక్ట్రానిక్ వార్ఫేర్ వ్యవస్థల కారణంగానే ఈ పరిస్థితి తలెత్తినట్లు వెల్లడించింది.

# ఆర్థికంగా కుప్పకూలుతున్న హమాస్..!



**గాజా, ఏప్రిల్ 17:** గాజాకు చెందిన మిలిటెంట్ సంస్థ హమాస్కు ఆర్థిక కష్టాలు తీవ్రమయ్యాయి. దాని శ్రేణులకు జీతాలు కూడా ఇవ్వలేని పరిస్థితి నెలకొందట. గాజాకు చెందిన మిలిటెంట్ సంస్థ హమాస్ నిధులలేమితో కటకటలాడుతోంది. కనీసం సంస్థలోని సభ్యులకు కూడా చెల్లింపులు చేయలేని స్థితికి జారిపోయింది. ఈ పరిస్థితిని అరబ్ ఇంటెలిజెన్స్ వర్గాలు గ్రహించాయట. ఈ విషయాన్ని గురువారం వాల్స్ట్రీట్ జర్నల్ కథనంలో పేర్కొంది. గాజాలోకి వెళ్లే మానవీయ సాయంలో ఇజ్రాయెల్ భారీగా కోత విధించడంతో.. హమాస్ దోచుకోని విక్రయించుకోవడానికి అవకాశం లేకుండా పోయిందని ఆ పత్రిక పేర్కొంది. దీంతో పాటు ఆ సంస్థలో నిధుల పంపిణీకి బాధ్యత వహించేవారిని గుర్తించి మరీ ఇజ్రాయెల్ దళాలు అంతం చేస్తున్నాయి. హమాస్ గాజాకు చేరే మానవీయ సాయాన్ని పక్కదారి పట్టించడం, స్థానిక వ్యాపారులు, ప్రజలపై పన్నులు విధించడం వంటి చేసి సొమ్మును పోగేసేవి. విదేశీ నగదుతో బయట మానవీయ సాయం కొనుగోలు చేసి గాజాలో అత్యధిక ధరలకు విక్రయించి లాభపడేది. జనవరిలో కాల్పుల విరమణ వేళ గాజాలోకి మానవీయ సాయం, నిధుల పంపిణీ పెరిగింది.. కానీ, మార్చి నాటికి వీటిని బాగా తగ్గించారు. దీంతో హమాస్ శ్రేణులకు అందే సొమ్ముల్లో కూడా భారీగా కోతపడింది. వాస్తవానికి ఇజ్రాయెల్-హమాస్ యుద్ధం మొదలు కావడానికి ముందు ప్రతినెలా దాదాపు 15 మిలియన్ డాలర్లు ఖతార్ నుంచి లభించేవి. దీంతోపాటు ఏటా 500 మిలియన్ డాలర్లు ప్రపంచ వ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి నిధుల రూపంలో వచ్చేవి. గాజాలో పోరు మొదలయ్యాక నిధుల రాక బాగా కష్టతరంగా మారిపోయింది. అమెరికా ఆంక్షలు కూడా దీనికి కారణంగా నిలిచాయి. యుద్ధం ప్రారంభంలో బ్యాంక్ ఆఫ్ పాలస్తీనా శాఖల నుంచి 180 మిలియన్ డాలర్లు తీసుకొన్నట్లు అక్కడి అధికారులు చెబుతున్నారు.

## అధిక వడ్డీలు వసూలు చేస్తున వారిపై పోలీసుల మెరుపు దాడులు

- జిల్లా పోలీస్ కమీషనర్ సాయి చైతన్య

**నిజామాబాద్ క్రైమ్, ఏప్రిల్ 17(మనం న్యూస్):** నిజామాబాద్ జిల్లాల వ్యాప్తంగా అక్రమంగా అధిక వడ్డీ వసూలు చేస్తూ ఇబ్బందులకు గురిచేస్తున్న వారిపై చట్టరీత్యా చర్యలు చేపట్టడానికి రంగం సిద్ధం చేశామని ఏసిపి రాజా వెంకటరెడ్డి అన్నారు. నిజామాబాద్ జిల్లాలోని పోలీస్ కమీషనరేట్ పరిధిలో గల నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్ పరిధిలోని అన్నీ చోట్ల అధిక వడ్డీ లు వసూలు చేస్తు ప్రజలను ఇబ్బంది పెడుతున్న వారిపై నిజామాబాదు పోలీస్



కమీషనర్ పి. సాయి చైతన్య, ఆదేశాల మేరకు సంబంధిత అధికారులు దాడులు నిర్వహించడం జరుగుతుందని ఎసిపి రాజా వెంకటరెడ్డి అన్నారు. తెల్లవారుజామున మెరుపు దాడులు నిర్వహించడం జరిగిందని ఆయన. అధిక వడ్డీ వసూలు చేస్తున్న వారిపై ఫిర్యాదు వచ్చిన మరోక్షణం పోలీస్ శాఖ పరమైన చట్టాలను పరిగణంలోకి తీసుకొని చర్యలు చేపట్టడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు.

## పాపాలు కడిగేసుకునేందుకే మాపై బురద

**ఢిల్లీ, ఏప్రిల్ 17:** కేంద్రంలోని బీజేపీ సర్కారు తమ సొంత పాపాలను కడిగేసుకునేందుకు కాంగ్రెస్ నేతలను లక్ష్యంగా చేసుకుని బురద జల్లుతోందని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆరోపించారు. ఈ బెదిరింపులకు తమ పార్టీ ఏమాత్రం భయపడిపోయేది లేదని, ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టేందుకు గళం వినిపిస్తూనే ఉంటామని స్పష్టంచేశారు. నేషనల్ హెరాల్డ్ కేసులో కాంగ్రెస్ అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్గాంధీలపై ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అభియోగపత్రం నమోదు చేయడం మీద సామాజిక మాధ్యమ



వేదికగా బుధవారం మండిపడ్డారు. మోడీ సర్కారు తన పాపాలను కప్పిపుచ్చుకోవడానికే, నేషనల్ హెరాల్డ్ కేసును తెరపైకి తెస్తోందని విమర్శించారు. ''మోడీ సర్కారుకు ఓ స్పష్టమైన దార్శనికత లేదు. దేశ సమస్యలకు పరిష్కారాలను చూపించలేని పరిస్థితుల్లో కేంద్రం ఉంది. ఆర్థిక వ్యవస్థ గాడి తప్పింది. అన్నివర్గాల్లో నైరాశ్యం అలముకుంది. అందుకే ప్రజల దృష్టిని మళ్లించే కుతంత్రాలను ప్రభుత్వం రూపొందిస్తోంది. వాణిజ్యలోటు మూడేళ్లలో ఎన్నడూ లేనంత ఎక్కువగా ఉంది. టారిఫ్ యుద్ధంపై స్పష్టత కొరవడింది. ఊకదంపుడు మాటలు, నిష్ఫల పర్యటనలే మిగిలాయి. పెట్రోలు, డీజిల్పై పన్నులు, సుంకాల రూపేణా మోడీ సర్కారు రూ.39 లక్షల కోట్లు పిండుకుంది'' అని ఖర్గే విమర్శించారు. సోనియా, రాహుల్పై ఈడీ ఛార్జిషీటును నిరసిస్తూ పెద్దఎత్తున కాంగ్రెస్ కార్యకర్తలు ఢిల్లీలోని అక్బర్ రోడ్లోఉన్న ఏఐసీసీ కార్యాలయం వద్ద నిరసన ప్రదర్శన నిర్వహించారు. వివిధ రాష్ట్ర రాజధానుల్లో ఈడీ కార్యాలయాల ఎదుట పార్టీ శ్రేణులు నిరసనలు చేపట్టాయి.

## పాక్ దుర్బుద్ధి.. కశ్మీర్ను మర్చిపోలేకపోతోందట..!

**ఇస్లామాబాద్, ఏప్రిల్ 17:** కశ్మీర్ను తాము మర్చిపోలేమంటూ పాక్ తన దుర్బుద్ధిని బయటపెట్టింది. అంతర్జాతీయ వేదికలపై ఎన్ని మొట్టికాయలు పడినా పాకిస్థాన్ తన వైఖరిని మార్చుకోవడం లేదు. జమ్మూకశ్మీర్ పేరు చెప్పి, భారత్ను నిందలపాలు చేయాలని పాకులాడి బోర్లా పడుతున్నా దాని బుద్ధి మారడం లేదు. తాజాగా దాయాది దేశం ఆర్మీ చీఫ్ అసిమ్ మునీర్ మళ్లీ కశ్మీర్ అంశాన్ని లేవనెత్తారు. అది తమ జీవనాడి అని, దానిని మర్చిపోలేమని వ్యాఖ్యానించారు.

ఇస్లామాబాద్లో ఓవర్సీస్ పాకిస్థానీస్ కన్వెన్షన్లో మునీర్ మాట్లాడారు. ''విదేశాల్లో నివసిస్తోన్న పాకిస్థానీయులంతా దేశ రాయబారులు. మీరు ఉన్నతమైన భావజాలం, సంస్కృతికి చెందినవారనే విషయాన్ని మర్చిపోకూడదు. మీరు మీ పిల్లలకు పాక్ స్టోరీ చెప్పాలి. హిందువులతో పోలిస్తే మనం భిన్నమని మన పూర్వీకులు భావించారు. మన సంస్క



ృతి, ఆచార సంప్రదాయాలు, ఆశయాలు భిన్నం. అదే రెండు దేశాల సిద్ధాంతానికి పునాది వేసింది. ఈ దేశం ఏర్పాటు కోసం మన పూర్వీకులు ఎంతో పోరాడారు. ఈ స్టోరీని తర్వాత తరాలకు చెప్పడం మర్చిపోవద్దు. అప్పుడే వారికి పాకిస్థాన్తో ఉన్న బంధం దృఢంగా ఉంటుంది'' అని మాట్లాడారు.

''ఉగ్రవాద కార్యకలాపాల వల్ల పాకిస్థాన్కు పెట్టుబడులు రాకపోవచ్చని చాలామంది భయపడుతున్నారు. ఉగ్రవాదులు దేశ భవిష్యత్తును హరించగలరని మీరు భావిస్తున్నారా..?''అంటూ భారత సైన్యాన్ని ఉద్దేశించి అనుచిత వ్యాఖ్యలు చేశారు. పాకిస్థాన్కు బలోచిస్థాన్ గర్వకారణమన్నారు. అలాగే కశ్మీర్ గురించి మాట్లాడుతూ.. ''ఈ విషయంలో మా వైఖరి స్పష్టం. కశ్మీర్ సోదరులను మేం అలా వదిలేయం'' అంటూ అసిమ్ మునీర్ బీరాలు పలికారు.

## ఆ మంత్రిపై కేసు నమోదు చేయండి..

- లేకపోతే కోర్టు ధిక్కరణే: మద్రాస్ హైకోర్టు

**చెన్నై, ఏప్రిల్ 17:** తమిళనాడు మంత్రి పొన్ముడి ఇటీవల చేసిన వివాదాస్పద వ్యాఖ్యల వ్యవహారంపై మద్రాస్ హైకోర్టు తీవ్రంగా స్పందించింది. వెంటనే ఆయనపై కేసు నమోదు చేయాలని పోలీసులను ఆదేశించింది. లేనిపక్షంలో కోర్టు ధిక్కార చర్యగా పరిగణిస్తామని హెచ్చరించింది. ''ఈ వ్యవహారాన్ని కోర్టు తీవ్రంగా పరిగణిస్తోంది. దీనిపై ఫిర్యాదు లేకపోయినా.. కేసు నమోదు చేసి దర్యాప్తు చేయండి'' అని జస్టిస్ ఎన్.ఆనంద్ వెంకటేశ్ పేర్కొన్నారు. అనంతరం కేసు విచారణను ఏప్రిల్ 23కి వాయిదా వేశారు.



ఇటీవల చెన్నైలో ఓ కార్యక్రమంలో పొన్ముడి వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. సెక్స్ వర్కర్, కస్టమర్ మధ్య సంభాషణ ఇలా ఉందంటూ.. అసభ్యకర పదజాలాన్ని ఉపయోగిస్తూ మాట్లాడిన వీడియో నెట్టింట వైరల్ అయ్యింది. మంత్రి మాట్లాడిన తీరు మహిళలను కించపర్చేలా ఉందంటూ.. ఆయనపై సామాజిక మాధ్యమాల్లో తీవ్ర విమర్శలు వ్యక్తమయ్యాయి. డీఎంకే ఎంపీ కనిమొళి, గాయని చిన్మయి, నటి ఖుష్బూతోపాటు పలువురు ప్రముఖులు ఆయన తీరును ఖండించారు. మరోవైపు.. డీఎంకే అధ్యక్షుడు స్టాలిన్ ఆయనను పార్టీ ఉప ప్రధాన కార్యదర్శి పదవి నుంచి తొలగించారు.

# కాంగ్రెస్ ఎదుగుదలను చూసి ఓర్వలేక అక్రమ కేసులు

## సోనియా,గాంధీ రాహుల్ గాంధీపై పెట్టిన కేసులను ఉపసంహరించుకోవాలి • ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్

**నల్లగొండ, ఏప్రిల్ 17( మనం ప్రతినిధి):** కాంగ్రెస్ పార్టీ ఎదుగుదలను చూసి ఓర్వలేక కేంద్రంలోని మోదీ ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ అగ్ర నేతలపై అక్రమ కేసులు బనాయిస్తుందని ఎమ్మెల్సీ, డిసిసి అధ్యక్షులు కేతావత్ శంకర్ నాయక్ విమర్శించారు. నేషనల్ హెరాల్ కేసులో ఏఐసిసి అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీపై ఈడి అక్రమంగా చార్జ్ షీట్ నమోదు చేయడానికి నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం నల్గొండ లోని క్లాక్ టవర్ సెంటర్లో ప్రధాని మోదీ దిష్టిబొమ్మను దగ్ధం చేయడం జరిగింది.ఈడి, మోడీకి వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మాట్లాడుతూ నేషనల్ హెరాల్ పత్రికకు సంబంధించి ఈడి ఏఐసీసీ అగ్ర నేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీపై అక్రమ కేసులు బనయించారని ఆరోపించారు. కాంగ్రెస్, పార్టీ బడుగు బలహీన వర్గాల కోసం నిరంతరం పాటు



పడే పార్టీ అని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీని బలహీనపరచడానికి బిజెపి కుట్రలు చేస్తుందని విమర్శించారు. అందులో భాగంగానే కాంగ్రెస్ నేతలపై అక్రమ కేసులు పెడుతుందని ఆరోపించారు.కేంద్రంలో బిజెపి అరాచక పాలన సాగిస్తుందని ధ్వజమెత్తారు.బిజెపి ప్రభుత్వంలో దేశ సంపదలంతా సంపన్నులు దోచుకుంటున్నారని ఆరోపించారు.దేశం మొత్తం కులగణన చేసి వారికి రావలసిన వాటా కోసం రాహుల్ గాంధీ పోరాటం చేస్తున్నారని తెలిపారు. దీనిని జీర్ణించుకోలేక కేంద్రంలో మోడీ ప్రభుత్వం ఈడిని అడ్డం పెట్టుకుని అక్రమ కేసులు బనయిస్తుందని ఆరోపించారు. దేశ సంపదను దోచుకుంటున్న బిజెపి నాయకులు, సంపన్నులకు కొమ్ముకాస్తున్న వారిపై కేసులు పెట్టాలని డిమాండ్ చేశారు.ఎన్ని కుట్రలు పన్నిన రాహుల్ గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ ముందుకు పోతూ అన్ని వర్గాల పేద ప్రజల హక్కుల కోసం పోరాడుతుందని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధి ధ్యేయంగా ఎన్నో సంక్షేమ పథకాలతో ముందుకు పోతుందని తెలిపారు. ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు ఆరు గ్యారంటీలను అమలు చేస్తున్నామని చెప్పారు.ఈ ఐదు సంవత్సరాలే కాకుండా మళ్లీ వచ్చే ఐదు సంవత్సరాలు కూడా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటుందని స్పష్టం చేశారు.రాబోయే రోజుల్లో బిజెపికి ప్రజలు గుణపాఠం చెప్తారని, కేంద్రంలో ఆ ప్రభుత్వం పతనం అవుతుందన్నారు. దేశానికి రాహుల్ గాంధీ ప్రధాని కావడం ఖాయమని అన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం సోనియాగాంధీ, రాహుల్ గాంధీపై పెట్టిన అక్రమ కేసులను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నల్గొండ మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకురి రమేష్, నాయకులు కేసాని వేణుగోపాల్ రెడ్డి, జూలకంటి శ్రీనివాస్, సమద్, బొజ్జ శంకర్, ఇంతియాజ్ హుస్సేన్, అల్లి సుభాష్ యాదవ్, శ్రీనివాస్, గాలి నాగరాజు, మామిడి కార్తీక్, ఇటికాల శ్రీనివాస్, ఇంతియాజ్ అలీ, గురీజ వెంకన్న, ఆలకుంట్ల మోహన్ బాబు, అమేర్, కరుణాకర్ రెడ్డి, కత్తుల కోటి, వంగాల అనిల్ రెడ్డి,దుబ్బ రూప, కందిమల్ల నాగమణి రెడ్డి, బొడ్డుపల్లి జానకి, నాంపల్లి భాగ్య, దుబ్బ అశోక్ సుందర్, పెరిక వెంకటేశ్వర్లు, గుండగోని సాయి, కంచర్లకుంట్ల వెంకటరెడ్డి, గుండగోని సాయి, ఇబ్రహీం, పాదం అనిల్, బాబా, పూలే జయకుమార్, సూరెడ్డి సరస్వతి, సుజాత లక్ష్మి, లక్ష్మీ బాయ్, లింగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## రియల్ ఎస్టేట్ రంగాన్ని ప్రజా ప్రభుత్వం ఆదుకోవాలి

### రియల్ ఎస్టేట్ అసోసియేషన్ అధ్యక్షుడిగా బొడ్డు గోవిందరావు, ప్రధాన కార్యదర్శి వట్టికూటి శ్రీనివాస్



**హుజూర్ నగర్, ఏప్రిల్ 17 (మనం న్యూస్):** రియల్ ఎస్టేట్ రంగాన్ని ప్రజా ప్రభుత్వం ఆదుకోవాలని హుజూర్ నగర్ రియల్ ఎస్టేట్ అసోసియేషన్ అధ్యక్షుడు బొడ్డు గోవిందరావు, ప్రధాన కార్యదర్శి వట్టికూటి శ్రీనివాస్ అన్నారు.గురువారం పట్టణంలో రియల్ ఎస్టేట్ అసోసియేషన్ కార్యాలయంలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.హుజూర్ నగర్ రియల్ ఎస్టేట్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడు బొడ్డు గోవిందరావు,ప్రధాన కార్యదర్శి వట్టికూటి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడుగా ఎల్లబోయిన లింగరాజు, కోశాధికారి శెట్టి శ్రీనివాస్, కార్యదర్శులుగా నారబోయిన నరసింహారావు, ఓరుగంటి మధు, లక్ష్మణ్, ఎగ్జిక్యూటివ్ మెంబర్లు కర్నాటి నాగేందర్ రెడ్డి,కొత్తూరు బ్రహ్మచారి భీమిచెట్టి రవి, వెంకటరత్నం, గౌరవ సలహా దారులు కర్నే శ్రీనివాస్, సత్యనారాయణ,కంబాల శ్రీనివాస్, యోహాన,లీగల్ అడ్వైజర్ శ్రీనివాస్ లను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు బొడ్డు గోవిందరావు, ప్రధాన కార్యదర్శి వట్టికూటి శ్రీనివాస్ మాట్లాడుతూ రియల్ ఎస్టేట్ ఏజెంట్ల సమస్యల పరిష్కార ధ్యేయంగా పనిచేస్తామని,హుజూర్ నగర్ పట్టణం శరవేగంగా విస్తరిస్తు అన్ని వసతులకు అనుగుణంగా నూతన కల్చర్కు అనువైన నిర్మాణ రంగంలో అభివృద్ధి చెందుతు న్నట్లుగా స్పష్టం చేశారు. హుజూర్ నగర్ కేంద్రంగా రియల్ ఎస్టేట్ రంగాన్ని నూతన రీతిలో అభివృద్ధి చేసేందుకు తమ వంతు కృషి చేస్తామని నూతన కార్యవర్గం తెలిపింది.రెండేళ్ల పాటు కొనసాగేలా నూతన అధ్యక్షుడు బొడ్డు గోవిందరావు, ప్రధాన కార్యదర్శి వట్టికూటి శ్రీనివాస్ నాయకత్వంలో నూతన నాయకత్వం కొలువు దీరింది.దీంతో నూతన కార్యవర్గానికి పలువురు అభినందనలు తెలిపారు.

## గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలి



**గుండాల, ఏప్రిల్ 17 (మనం న్యూస్):** ప్రతి రైతు పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలని మండల పశు వైద్యాధికారి యాకూబ్ తెలిపారు. గురువారం రోజున మండల కేంద్రంలోని పశుసంవర్ధన శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన శిబిరంలో సుమారు 240 పశువులకు ఉచిత గాలికుంటు నివారణ టీకాలు వేయడం జరిగిందని తెలిపారు. రైతులు సీజన్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండి పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించి పశువుల ఆరోగ్యాన్ని సంరక్షించుకోవడం కోసం ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్ రాజు, గోపాలమిత్రలు గోవిందు, కృష్ణ, నరేష్, శేఖర్, సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులు నూతన వరి వంగడాల గురించి అవగాహన కలిగి ఉండాలి

- మారుతున్న కాలానికి అనుగుణంగా వ్యవసాయం చేయాలి
- రీజినల్ మేనేజర్ పురుషోత్తం రెడ్డి

**నల్లగొండ, ఏప్రిల్ 17 (మనం న్యూస్):** రైతులు నూతన వరి వంగడాల గురించి అవగాహన కలిగి ఉండాలని సేఫ్ జీన్ సీడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ రీజినల్ మేనేజర్ పురుషోత్తం రెడ్డి అన్నారు గురువారం తిప్పర్తి మండలం సోమొరిగుడం గ్రామంలో రైతు క్షేత్ర ప్రదర్శన సూదిరెడ్డి వెంకట్



రెడ్డి వ్యవసాయ పొలంలో లో సేఫ్ జిన్ సీడ్స్ ప్రైవేటు లిమిటెడ్ హైదరాబాద్ కంపెనీ వారి ఆధ్వర్యంలో రైతు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది . ఈ అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ కంపెనీ రాబోయే నూతన వరి వంగడాల గురించి అదేవిధంగా మారుతున్న కాలాలకు అనుగుణంగా వ్యవసాయాన్ని ఏ విధంగా చేయాలి వరి యాజమాన్య పద్ధతుల గురించి రైతులకు వివరించారు.కంపెనీ రీసెర్చ్ డెవలప్మెంట్ సెంటర్ గురించి వివరించడం తెలిపారు. అందులో నుంచి వచ్చిన దొడ్డు రకం వరి విత్తనాలు కిసాన్ సాబ్ హైబ్రిడ్ రకం ఇంప్రూవ్డ్ దొడ్డు రకం విత్తనాలు సర్కార్ , ఎస్ జి 117,ఏ స్ జీ 999 గురించి వివరించారు.అదే విధంగా సన్న రకాలైనటువంటి జయం, విజయ్, సంజయ్ ల గురించి రైతులకు తెలిపారు. అనంతరం రైతులు తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు.

ఈ కార్యక్రమంలో కంపెనీ ఏరియా సేల్స్ మేనేజర్ బంగారం ,మార్కెటింగ్ డెవలప్మెంట్ఆఫీసర్ చందు,రైతన్న సీడ్స్ అండ్ పెస్టిసైడ్స్ నల్గొండ ప్రొప్రైటర్ సన్నీ, ఆదర్శ రైతులైన మొరిసెట్టి సైదులు, ముత్తినేని రాములు, ఏనుగు సత్తిరెడ్డి, గజ్జి యాదయ్య, గుత్త మధుసూదన్ రెడ్డి, వెంకన్న, కోపాకుల అన్నయ్య ఇతర రైతులు హాజరైనారు.

## జిల్లా కోర్టు ఏజీపీగా శ్రీనివాసుల రేణుకాదేవి నియమకం

**హుజూర్ నగర్, ఏప్రిల్ 17,(మనం న్యూస్):** హుజూర్ నగర్ రెండవ అదనపు జిల్లా న్యాయస్థానానికి అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ గా పట్టణానికి చెందిన న్యాయవాది శ్రీనివాసుల రేణుకా దేవిని నియమిస్తూ జిల్లా కలెక్టర్ తేజస్ నందులాల్ పవర్ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం ఆమె సీనియర్ సివిల్ జడ్జి కోర్టు ఏజీపిగా కొనసాగుతున్నారు.ఇక నుండి రెండవ అదనపు జిల్లా న్యాయస్థానానికి కూడా ఆమె ఏజీపిగా వ్యవహరించి తదుపరి ఉత్తర్వులు జారీ చేసేంతవరకు తన విధులను నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ ఆ ఉత్తర్వులు పేర్కొన్నారు.ఆమె నియామకం పట్ల బార్ అసోసియేషన్ అధ్యక్షులు సాముల రాంరెడ్డి, న్యాయవాదులు నారపరాజు శ్రీనివాసరావు, కాల్వ శ్రీనివాస రావు, జక్కుల నాగేశ్వర రావు,నట్టే సత్య నారాయణ, అంబటి శ్రీనివాస్ రెడ్డి, కుక్కడపు బాలకృష్ణ, బుడిగ నరేష్, పసుపులేటి వీరు, మునగపాటి గోపీనాథ్, గొట్టే ప్రశాంత్, ప్రదీప్తి, శ్రీలక్ష్మి, రమాదేవి, దీపిక, సంధ్య,పట్టణవాసులు హర్షం వ్యక్తం చేశారు.



# రైతుల భూమి హక్కులు ఇక భద్రం

పెండింగ్ సమస్యలకు తక్షణ పరిష్కారం • అధికార వికేంద్రీకరణతో తీరనున్న రైతు భూ సమస్యలు • మోసపూరితంగా భూ రికార్డులు మార్చితే, భూభారతి తో రద్దు చేసే అధికారం • రైతుకు-భూమికి ఉన్న ఋణానుబంధం విడదీయలేనిది • భూభారతి అవగాహన సదస్సు కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్

**నేరేడుచర్ల, ఏప్రిల్ 17 (మనం న్యూస్):** భూభారతి చట్టం రైతులకు చుట్టం లాంటిదని ,రైతుల భూముల హక్కులు భద్రంగా ఉండటంతో పాటు భూ సమస్యలకు తక్షణమే పరిష్కారం లభిస్తుందని, గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణి లోని లోపాలను సవరించడం కోసమే భూభారతి చట్టం రూపొందిందని సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ నేరేడుచర్ల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన భూభారతి చట్టం అవగాహన సదస్సులో అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధరణి స్థానంలో కొత్త భూమి హక్కుల రికార్డు కోసం భూ భారతి ఏర్పాటు చేయబడిందని, హక్కుల రికార్డుల్లో తప్పుల సవరణకు భూమి హక్కులు ఉండి రికార్డులు లేని వారికి హక్కుల రికార్డులు నమోదు చేసుకోవడానికి కొత్త చట్టం ద్వారా వచ్చిన సంవత్సరంలోగా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. భూభారతి చట్టంలో నాలుగు అంశాల ద్వారా భూ సమస్యలు పరిష్కార లభిస్తుందని, వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్ మరియు ముటేషన్ ఒకేరోజు జరుగుతుందని, భూమి హక్కులు ఏ విధంగా సంక్రమించినా



ముటేషన్ చేసి రికార్డులు నమోదు చేస్తారని, పాసు పుస్తకాలలో రైతుల భూమి పటం ఉంటుందని, భూ సమస్యల పరిష్కారానికి రెండంచుల అప్పీలు వ్యవస్థ ఉందని, అధికార వికేంద్రీకరణతో ఎమ్మార్వో స్థాయి లో పరిష్కారం కాని సమస్యలు ఆర్డిఓ స్థాయిలో, ఆర్డీవో స్థాయిలో పరిష్కారంగాని సమస్యలు కలెక్టర్ స్థాయిలో, కలెక్టర్ స్థాయిలో కూడా పరిష్కారం గాని సమస్యలు సీసీఎల్ఏ ట్రిబ్యునల్ ద్వారా 100% సులభతరమైన పరిష్కారం లభిస్తుందన్నారు. భూమికి సంబంధించిన సమస్యలను రైతులే సులభతరంగా స్వయంగా భూభారతి పోర్టల్ ద్వారా నమోదు చేసుకోవచ్చని, సామాన్య రైతులు కూడా సులువుగా వినియోగించుకోనేలాగా భూభారతి చట్టం రూపొందిందన్నారు. 2014 జూన్ 2 కంటే ముందు సాదా బైనామాల ద్వారా జరిగిన కొనుగోలును ఆర్డీవో స్థాయిలో విచారణ చేసి అర్హతలు ఉన్నవారికి రిజిస్ట్రేషన్ స్టాంపు డ్యూటీలు రుసుముతో పట్టాదారు పాసుపుస్తకం ఇస్తారన్నారు. భూదార్ కార్డుల జారీ ఇంటి స్థలాలకు ఆబాది వ్యవసాయేతరా భూములకు హక్కుల రికార్డులు, గ్రామ రెవెన్యూ రికార్డుల నిర్వహణ, ఎవరికైనా బుహక్కుల రికార్డు సర్టిఫైడ్ కాఫీ కావాలంటే భూభారతి వారంలో పది రూపాయల ఫీజు చెల్లించి దరఖాస్తు చేసుకోవడం ద్వారా తాసిల్దార్లు కాఫీ జారీ చేస్తారన్నారు.భూ భారతి చట్టం అమలులో భాగంగా వారసత్వం /పౌతి అమలు చేసేటప్పుడు గ్రామం లో నోటీసులు ఇచ్చి వారం గడువు ఇస్తామని ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలపవచ్చు అని ఈ అవకాశం ధరణి లో లేదని తెలిపారు.ప్రతి సంవత్సరం డిసెంబర్ 31 న ప్రతి గ్రామంలో ప్రతి రైతు కి 1 బి అందజేస్తామని ఏమైనా తప్పులు ఉంటే సరి చేస్తామని తెలిపారు.భూములకు ఆధార్ లాగానే భూధార్ అనే యూనిక్ నెంబర్ ఇచ్చి ప్రతి భూమికి సరిహద్దులు నిర్ణయించి సర్వే మ్యాప్ ని భూ భారతి పోర్టల్ లో అప్డేట్ చేస్తామని తదుపరి ప్రజలు పోర్టల్ నుండి డౌన్లోడ్ చేసుకోవచ్చు అని తెలిపారు. రాబోయే రోజులలో భూ,సమస్యలు పరిష్కరించేందుకు రెవిన్యూ అధికారులు కృషి చేస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ రాంబాబు హుజూర్నగర్ ఆర్డీవో శ్రీనివాసులు,తాసిల్దార్ సైదులు గౌడ్, మండల వ్యవసాయ అధికారి ఎస్కె. జావిద్,మార్కెట్ చైర్పర్సన్ విజయలక్ష్మి వైస్ చైర్మన్ తాళ్ల సురేష్ రెడ్డి, నేరేడుచర్ల కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కోణతం చిన్న వెంకటరెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్, మాజీ కౌన్సిలర్ రణపంగ, నాగయ్య, రైతులు, వివిధ శాఖల అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ వరంగల్ సభకు భారీగా తరలిరావాలి



**చిలుకూరు, ఏప్రిల్ 17 (మనం న్యూస్):** ఈ నెల 27వ తేదీన వరంగల్ జరిగే బీఆర్ఎస్ పార్టీ 25వ ఆవిర్భావ బహిరంగ సభలో పార్టీ నాయకులు, పార్టీ సానుభూతిపరులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరుతూ గురువారం ఆ పార్టీ నాయకులు చిలుకూరు బస్టాండ్ సెంటర్లో సంబందింత పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ పార్టీ ఆవిర్భావ దినోత్సవంకు మండలం నుండి భారీగా తరలిరావాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో రాష్ట్రం అభివృద్ధి చెందిందని అన్నారు. నేడు కాంగ్రెస్ హాయంలో అభివృద్ధి కుంట పడిందని అన్నారు. ఈ కార్యక్రమంలో చిలుకూరు పీఏసీఎస్ చైర్మన్ అలసకాని జనార్ధన్, గ్రామ శాఖ కార్యదర్శి అల్లి ఉపేందర్, నాయకులు షేక్ పాషా, అమరగాని కాశయ్య, మాదారపు శ్రీను, అమరగాని లింగరాజు, సురగాని సైదులు, సిద్దెల పిచ్చయ్య, షాకీర్, దొడ్డా శ్రీను, ఉడుం కోటేశ్వరరావు, చేపూరి సైదులు, బెల్లంకొండ యాలాద్రి, కొండా శ్రీను; బండి కాశయ్య, నర్సయ్య. తిపపయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య ఆరోగ్య పరీక్షల శిబిరం



**సూర్యాపేట ఏప్రిల్ 17 (మనం ప్రతినిధి)** గండూరి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏప్రిల్ నెల 20 వ తేది ఆదివారం విద్యానగర్ 45 వ వార్డు లోని గండూరి జానకమ్మ - రామస్వామి వాటర్ ప్లాంట్ నందు, శ్రీధరీయం ఆయుర్వేద నేత్ర నిలయం, పంచకర్మ సెంటర్ ఆధ్వర్యంలో ఉచితంగా కంటి వైద్య, ఇతర ఆరోగ్య పరిక్షలు నిర్వహించబడుతుందని జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్షులు గండూరి కృపాకర్ తెలిపారు గురువారం పట్టణంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... ఆయుర్వేద వైద్యం నేడు అనేక ఆరోగ్య సమస్యలకు సరైన చికిత్స అందిస్తుందని అన్నారు. ఆదివారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటలకు వరకు ఎటువంటి ప్రవేశ రుసుము లేకుండా వైద్య పరిక్షలు ఉచితంగా అందిస్తారని తెలిపారు.సూర్యాపేట పట్టణ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు . ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్. కృష్ణ దాసు, బ్రాంచ్ ఇంచార్జ్ పవన్ కుమార్, మీలా వంశి, ముద్ద బిక్షపతి యాదవ్, జూలకంటి నాగరాజు పాల్గొన్నారు.

# వర్చువల్ గా అదనపు కోర్టును ప్రారంభించిన హైకోర్టు న్యాయమూర్తి

- పెండింగ్ కేసుల సత్వర పరిష్కారానికి నూతన కోర్టు ఎంతో ఉపయోగపడుతుంది
- హైకోర్టు న్యాయమూర్తి,సూర్యాపేట జిల్లా పోర్టు పోలియో జడ్జి రాధా రాణి

**హుజూర్ నగర్, ఏప్రిల్ 17 (మనం న్యూస్):** హుజూర్ నగర్ కు నూతనంగా మంజూరు అయిన అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టును గురువారం హైకోర్టు న్యాయమూర్తి, సూర్యాపేట జిల్లా పోర్టు పోలియో జడ్జి రాధా రాణి హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ వినోద్ కుమార్, జస్టిస్ లక్ష్మణ్, జస్టిస్ సుజనలతో కలిసి వర్చువల్ గా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హుజూర్ నగర్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు పరిధిలో పెండింగ్ కేసుల సంఖ్య అధికంగా ఉందని కేసుల పెండింగ్ భారాన్ని తగ్గించడానికి నూతన కోర్టులను మంజూరి చేయాలని బార్ అసోసియేషన్ అధ్యక్షులు సాముల రాంరెడ్డి పదే పదే విన్నవించగా ఆయన అభ్యర్థన మేరకు నూతన కోర్టును మంజూరు చేసామని



తెలిపారు. ఈ కోర్టును ప్రారంభించడం తన అదృష్టంగా భావిస్తున్నానన్నారు. పెండింగ్ కేసుల సత్వర పరిష్కారానికి నూతన కోర్టు ఎంతో ఉపయోగపడుతుందని ఆమె ఆకాంక్షించారు. నూతన కోర్టును ప్రారంభిస్తే తప్ప జడ్జిని కేటాయించడం సాధ్యం కాదని అందువల్ల ఈ కోర్టును ప్రారంభించడం జరిగిందని తెలిపారు. నూతన కోర్టుల సముదాయాన్ని అలాగే న్యాయమూర్తుల వసతి గృహాల నిర్మాణాల కొరకు బార్ అసోసియేషన్ సభ్యులు రాంరెడ్డి ఆధ్వర్యంలో నిరంతర కృషి చేసి ప్రభుత్వం నుండి నాలుగు ఎకరాల స్థలాన్ని కేటాయింపు చేసుకోవడం సంతోషదాయకమన్నారు. సూర్యాపేట జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ శ్యామ్ శ్రీ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో హైకోర్టు జస్టిస్ లక్ష్మణ్ మాట్లాడుతూ హుజూర్ నగర్ న్యాయవాదుల చిరకాల వాంఛ ఈ నూతన కోర్టు ప్రారంభోత్సవంతో నెరవేరినట్లుగా భావిస్తున్నానన్నారు. పాలకీడు, మఠంపల్లి, మేళ్లచెరువు, చింతలపాలెం పోలీస్ స్టేషన్ల పరిధిలోని క్రిమినల్ కేసులు ఆయా మండలాల లోని సివిల్ కేసులు మొత్తం 3067 కేసులను నూతన కోర్టుకు కేటాయించామని ఆ కేసులను నూతన కోర్టులో విచారించనున్నట్లు ఆయన తెలిపారు. న్యాయమూర్తుల ఎంపిక కొరకు పరీక్షలు రాసిన అభ్యర్థులలో అనుకున్న స్థాయిలో న్యాయమూర్తులుగా సెలెక్ట్ కాకపోవడం మూలంగా ఖాళీగా ఉన్న న్యాయమూర్తుల పోస్టులను భర్తీ చేయలేక పోతున్నామన్నారు. న్యాయవాదులు పోటీ పరీక్షలలో పాల్గొని కష్టపడి చదివి న్యాయమూర్తులుగా ఎంపిక అయినట్లయితే న్యాయమూర్తుల కొరత తీరుతుందని అందుకు హుజూర్ నగర్ న్యాయవాదులు కృషి చేయాలని ఆయన కోరారు. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సుజన మాట్లాడుతూ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా వ్యాప్తంగా 8000 కేసులు మాత్రమే పెండింగ్ లో ఉండగా ఒక్క హుజూర్ నగర్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో 8500 కేసులు పెండింగ్ లో ఉండటం ఆశ్చర్యపరిచిందన్నారు. పెండింగ్ కేసుల భారాన్ని పరిగణలోకి తీసుకొని బార్ అసోసియేషన్ విన్నపం మేరకు నూతన కోర్టును మంజూరు చేసామని తెలిపారు.ఈ న్యాయస్థానానికి న్యాయమూర్తిని త్వరలోనే కేటాయించడానికి ప్రయత్నిస్తామన్నారు. అంతకుముందు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సాముల రాంరెడ్డి మాట్లాడుతూ... ప్రభుత్వం నుండి 4 ఎకరాల స్థలాన్ని కేటాయింపు చేయించుకున్నామని ఆ స్థలంలో న్యాయస్థానాల సముదాయం తో పాటుగా 8 కోర్టులకు సరిపోను న్యాయస్థానాల సముదాయం, న్యాయమూర్తుల వసతి గృహాల నిర్మాణానికి హైకోర్టు న్యాయమూర్తులు అనుమతులు జారీ చేయాలని అలాగే నూతన కోర్టుకు సాధ్యమైనంత త్వరలో న్యాయమూర్తిని కేటాయించే విధంగా చర్యలు తీసుకోవాలని అభ్యర్థించారు. 8500 కేసులు పెండింగ్ లో ఉండటం, జూనియర్ సివిల్ జడ్జి ట్రైనింగ్ లో వెళ్లడంతో కోదాడ కోర్టుకు వెళ్ళవలసి వస్తుందని తద్వారా న్యాయవాదులు కక్షిదారులు అనేక రకాలుగా ఇబ్బంది పడుతున్నారని దానిని దృష్టిలో ఉంచుకొని నూతన కోర్టుకు న్యాయమూర్తిని కేటాయించినట్లయితే కక్షిదారులకు న్యాయవాదులకు సులభతరంగా ఉంటుందని అందువల్ల వెంటనే న్యాయమూర్తిని కేటాయించాలని అభ్యర్థించారు. అనంతరం జరిగిన సభా కార్యక్రమంలో హుజూర్ నగర్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ శ్యామ్ శ్రీ తో పాటు పలువురు న్యాయమూర్తు లను గజమాలలు, శాలువాలు, బొకేలతో ఘనంగా సత్కరించి వారికి మెమొంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తేజస్ నందన్ లాల్, జిల్లా ఎస్పీ నరసింహ,హుజూర్ నగర్, కోదాడ, సూర్యాపేట సీనియర్ సివిల్ జడ్జీలు జిట్టా శ్యాం కుమార్, సురేష్, పర్వీన్ కౌసర్, జూనియర్ సివిల్ జడ్జి భవ్య శ్రీ, అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, అదనపు గవర్నమెంట్ ప్లీడర్లు, పలువురు సీనియర్, జూనియర్ న్యాయవాదులు, న్యాయశాఖ, పోలీస్, రెవెన్యూ, ఎక్సైజ్, విద్యుత్ శాఖల అధికారులు, పాల్గొన్నారు.

# భూ సమస్యల సత్వర పరిష్కారానికి రూపొందించిన భూభారతి చట్టం చారిత్రాత్మకం

- **పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి**

**వరంగల్, ఏప్రిల్ 17 (మనం ప్రతినిధి):** రాష్ట్రంలో భూ సమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన భూభారతి చట్టం చారిత్రాత్మకమైన దని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. వరంగల్ జిల్లా గీసుగొండ మండలం కొనాయిమాకుల రైతు వేదిక, సంగెం మండలం కేంద్రంలోని రైతు వేదిక వద్ద గురువారం రైతులు, ప్రజలకు నిర్వహించిన భూ భారతి అవగాహన సదస్సు లో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదలు ముఖ్య అతిధులు గా పాల్గొన్నారు.ఈ సందర్భంగా భూభారతి- నూతన ఆర్వోఆర్ చట్టానికి సంబంధించిన పలు అంశాలు, మార్గదర్శకాలపై వీడియో సందేశాన్ని ప్రదర్శించారు.ఈ సందర్భంగా పరకాల శాసనసభ్యులు న్రేవూరి ప్రకాష్ రెడ్డిమాట్లాడుతూ భూ సమస్యలు లేని రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దాలన్న లక్ష్యంగా భూభారతి చట్టాన్ని తీసుకువచ్చామని అన్నారు. అత్యంత ప్రతిష్టాత్మకమైన భూభారతి చట్టం ప్రయోజనాలు సామాన్య ప్రజలకు చేరినప్పుడే దానికి సార్థకత ఏర్పడుతుందని అన్నారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వం తీసుకొచ్చిన భూ భారతి దేశానికే రోల్ మోడల్ అని అన్నారు. ప్రతి ఒక్కరికీ మంచి జరగాలనే సదుద్దేశంతో భూభారతి పోర్టల్ను తీసుకొచ్చామని తెలిపారు. రైతులు, ప్రజల అభిప్రాయాలను తీసుకునే భూ భారతి చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిందన్నారు. ధరణి పోర్టల్ తీసుకురావడంతో గ్రామాల్లో మనశ్శాంతి లేకుండా పోయిందన్నారు. రైతులు, ప్రజలు భూ సమస్యలు పరిష్కరించేందుకు ఈ చట్టం తీసుకువచ్చిందన్నారు. ఈ చట్టం ద్వారా సమస్యలు ఒక్క పైసా ఖర్చు లేకుండా నిజమైన రైతులకు, ప్రజలకు భూహక్కులు లభిస్తాయన్నారు. ఈ చట్టం ద్వారా ఏవైనా న్యాయపరమైన సమస్యలు తలెత్తినప్పుడు కమిషన్ ఏర్పాటు చేస్తారని, తద్వారా వాటి పరిష్కారానికి చర్యలు చేపడతారని అన్నారు. భూ భారతి చట్టంపై ప్రజల్లో అవగాహన కల్పించడంతోపాటు, పకడ్బందీగా అమలు చేయాలన్న లక్ష్యంతో నేటి నుండి అన్ని మండలాల్లో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రైతులు, ప్రజల మేలు కోసం ఈ చట్టాన్ని తీసుకువచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సదస్సులో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద₹ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ భూమి హక్కుల భద్రం భూ సమస్యల సత్వర పరిష్కారం, రైతుల మేలు కోసం రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టం తీసుకురావడం జరిగిందని అన్నారు.1971లో అమలు చేస్తున్న చట్టంలో ట్రాన్సాక్షన్స్, మ్యుటేషన్, సక్సెషన్ లో సమస్యలు, లోపాలు ఉండటంవల్ల వాటిని సవరిస్తూ 2020 సంవత్సరం ఆర్ ఓ ఆర్ చట్టంలో కొన్ని మార్పులు చేసినను ప్రజలు ఎన్నో సమస్యలు ఎదుర్కొన్నారని, అందులో ఆపిల్ వ్యవస్థ లేదని తెలిపారు. దీన్ని సులభతరం చేస్తూ భూభారతి చట్టం ఫిబ్రవరి లో తీసుకువస్తూ రెండు నెలల్లోనే రాష్ట్ర ప్రభుత్వం నియమ, నిబంధనలను రూపొందించిందని అన్నారు.ఈ పోర్టల్లో రిజిస్ట్రేషన్, మ్యుటేషన్, ఆర్ఓఆర్ కరెక్షన్, నాలా, అప్పీల్, భూముల వివరాలు, భూముల మార్కెట్ విలువ, నిషేధిత భూములు, ఈ చలాన్ అప్లికేషన్ స్టేటస్, రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్స్ వివరాలు, ఇతరాల పేరిట ప్రత్యేక మాడ్యూల్స్, సెక్షన్స్ గురించి కలెక్టర్ వివరించారు. భూ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన భూభారతి చట్టం మార్గదర్శకాలను రైతులు ప్రజలకు తెలియజేసేందుకు ఈరోజు నుండి 25వ తేదీ వరకు జిల్లాలో ప్రతిరోజు రెండు మండలాలలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రైతులు, ప్రతి ఒక్కరికీ నూతన చట్టం భూభారతి, దానిలోని అంశాల పట్ల సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఇంతకు ముందు ఉన్న ధరణిలో కోల్పోయిన హక్కులు, కొత్త చట్టంలో ఎలాంటి హక్కులపై అవగాహన కల్పించేందుకు ఈ సదస్సులు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. సదస్సుకు హాజరైన ప్రతి ఒక్కరు తమ తమ గ్రామాల్లో నూతనంగా తీసుకువచ్చిన భూభారతి చట్టం గురించి ప్రజలకు రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. జిల్లా స్థాయిలో రైతులకు, ప్రజలకు లీగల్ సర్వీస్ అథారిటీ ద్వారా న్యాయపరమైన సేవలు



అందిస్తామన్నారు. నూతన చట్టం ద్వారా తప్పులు సవరించుకోవడానికి అవకాశం ఉందన్నారు. ఎక్కడైనా సమస్యలు ఉన్నట్లయితే తహసీల్దార్ రిపోర్ట్ మొదలుకొని ఆర్డిఓ, కలెక్టర్, ఆపైన సిసిఎల్ఏ వరకు అప్లై చేసుకునే అవకాశం ఉందన్నారు. చట్టంలో ఉన్న ప్రకారం గ్రామ పాలన అధికారులను ప్రభుత్వం నియమించనుందన్నారు. ఈ సందర్భంగా నూతన చట్టం, తమ భూ సమస్యల గురించి ఆయా గ్రామాల రైతులు, ప్రజలు అభిప్రాయాలను వెల్లడించారు. సదస్సులో సంగేమ్, గీసుగొండ మండలాలలోని వివిధ గ్రామాలకు చెందిన భూ సమస్యలపై రైతులు, ప్రజల సందేహాలను రెవిన్యూ అధికారులు నివృత్తి చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి, ఎంపీడీవో కరుణాకర్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, ఆర్డీఓ సత్యపాల్ రెడ్డి, తహసీల్దార్ లు రియజోద్దీన్, రాజ్ కుమార్, స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, వివిధ గ్రామాల రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

# వీరన్న పై మాట్లాడే నైతిక హక్కు నీకు లేదు

- **ఖబర్దార్ మైల జయరాం రెడ్డి**

**ములుగు, ఏప్రిల్ 17( మనం ప్రతినిధి):** ములుగు జిల్లా అభ్యున్నతికి అత్యంత కృషి చేసిన వ్యక్తి సీనియర్ శాసనసభ్యుడిగా పనిచేసిన వీరన్న మా ఆదివాసీ జాతికే ఆదర్శం ఆదివాసి ప్రజాసంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ మంగపేట మండల ప్రధాన కార్యదర్శి తాటి నాగరాజు ములుగు, భద్రాద్రి కొత్తగూడెం రెండు జిల్లాలలో కాంగ్రెస్ పార్టీని బతికించింది మా ఆదివాసీ గిరిజన నాయకుడు పొదెం వీరన్న అనే విషయాన్ని మరిచిపోయావా ఒక ఆదివాసి బిడ్డ మరణిస్తే కనీసం పరామర్శ కూడా వెళ్లలేని నువ్వు ఒక ఆదివాసీ నాయకుడు మరణం పట్ల సంతాపం వ్యక్తం చేయడానికి వచ్చిన వ్యక్తిపై ఇలాంటి దుష్ప్రచారం చేయడాన్ని తీవ్రంగా కందిస్తున్నాం, నీ విజ్ఞతకే వదిలేస్తున్నాం మండలంలో కాంగ్రెస్ పార్టీ లీడర్లు నాయకులు నీకు కనబడలేదా అని అడిగిన వాడివి ఎంతమంది కాంగ్రెస్ పార్టీ లీడర్లు



ఆయనతోపాటు వచ్చారని తెలుసుకోలేక పోయావా అసలు నిన్ను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గా నియమించింది ఎవరు అనేది మర్చిపోయావా సీనియర్ సీనియర్ అని చెప్పుకోవాల్సిన అవసరం వీరన్నకి మీకు లాగా లేదుఆయన కాంగ్రెస్ పార్టీని బతికిచ్చాడు అన్న విషయం రాష్ట్రం మొత్తం తెలుసు గుర్తుంచుకో ఒక పరామర్శకు వెళ్ళినప్పుడు ఇతర పార్టీ నాయకులు కూడా అదే పరామర్శకు వస్తే దాన్ని కూడా విమర్శించే నీకు సంస్కారం ఈ మండల ప్రజలకు అర్థం అయిపోతుంది తన తోపాటు ప్రయాణం చేసిన వారిని వదిలేసే గుణం వున్న స్వార్థ నాయకులతో మీరు తిరుగుతున్నారు వీరన్న కాదు అది మా జాతి సంస్కారం కాదు భద్రాచలంలో కాంగ్రెస్ పార్టీ ములుగు లో బిఆర్ఎస్ పార్టీ అని మాట్లాడే ముందు నీ స్థాయి ఏంటో నువ్వు ఆలోచించుకో జయరాం రెడ్డి ములుగు జిల్లాలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అని ఎగరేసుకొని తిరిగే నాయకులు ఎవరు, పుట్టిన కాడి నుంచి కాంగ్రెస్ పార్టీలో ఉన్నారనేది మీ ఆత్మ విమర్శ చేసుకోండి వందల కోట్ల రూపాయలు డబ్బులు ఆశ చూపిన నీతి గల నిజాయితీ గల నాయకుడు కాబట్టే మా వీరన్న పార్టీ మారలేదు పార్టీ మారిన నాయకుల్ని ఎనకేసుకొని మీలాంటి వాళ్లు తిరగబట్టే కాంగ్రెస్ పార్టీ ఆదివాసీ నాయకులు మరణించిన పరామర్శించలేని ఈ పరిస్థితి ములుగు నియోజకవర్గంలో దాపరించింది. కన్నతల్లి లాంటి కాంగ్రెస్ పార్టీకి వెన్నుపోటు పొడిచే రాజకీయం అని మాట్లాడడానికి ఒక ఆదివాసి నాయకుడిని కించపరచడానికి నీకు ఎంత ధైర్యం ఇదే ప్రవర్తన గనక కొనసాగితే మంగపేట మండలంలో నిన్ను నీ కోటరీని తిరగనివ్వబోం ఖబడ్దార్ చూసు ఇలాంటి పిచ్చి మాటలు చిల్లర రాజకీయాలు మా మంగపేట మండలంలో చేస్తే ఊరుకోమ్ సహించబోమని ఇవాళ విరన్న ను అన్నోలు రేపు మా ఆదివాసి బిడ్డ సీతక్కను అనరా అని ఆదివాసి సంఘాలు వాపోయారు, ఆదివాసి నాయకులపై ఇలాంటి చిల్లర రాజకీయాలు మాట్లాడకుండా మానుకోవాలని వెంటనే పోదెం వీరన్న కు క్షమాపణ చెప్పాలని హెచ్చరిస్తూ డిమాండ్ చేస్తున్నాం ఆదివాసి ప్రజా సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ మంగపేట మండలం ప్రధాన కార్యదర్శి తాటి నాగరాజు, అన్నెబోయిన సమ్మయ్య, తోలేం నరసింహారావు, తోలేం సుధాకర్, జబ్బ నరేష్, కొమరం రవి, తదితరులు పాల్గొన్నారు.

# మంత్రుల పర్యటన ఏర్పాట్లను పర్యవేక్షించిన జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్

**వెంకటాపురం, ఏప్రిల్ 17(మనం ప్రతినిధి):** భూభారతి పోర్టల్ పై ప్రజలకు అవగాహన కల్పించేందుకు పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపికైన వెంకటాపూర్ మండల కేంద్రం లో శుక్రవారం నిర్వహించే భూ భారతి రెవెన్యూ సదస్సు కు రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ముఖ్య అతిథిలుగా హాజరవుతున్నందున నేపథ్యంలో వెంకటాపూర్ లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆవరణం లో జరుగుతున్న ఏర్పాట్లను గురువారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. పర్యవేక్షించారు. రాష్ట్ర ప్రభుత్వం ధరణి స్థానంలో భూ భారతి పోర్టల్ ను అందుబాటులోకి తీసుకువచ్చిన సందర్భంగా రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క ప్రాతినిధ్యం వహిస్తున్న ములుగు నియోజకవర్గంలోని వెంకటాపూర్



మండలాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేయగా శుక్రవారం రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి భూ భారతి రెవిన్యూ సదస్సును మండల కేంద్రం లో ప్రారంభించనున్నారు. ఈ సందర్భంగా వెంకటాపూర్ లో ఏర్పాట్ల ను కలెక్టర్ దగ్గరుండి పరిశీలించారు. మంత్రులు పాల్గొనే భూభారతి సదస్సుకు అన్ని ఏర్పాట్లను పూర్తిచేయాలని కలెక్టర్ అధికారులను పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ సదస్సుల ఇంచార్జీ ఆఫీసర్ ఎస్. కిరణ్ ప్రకాష్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, ఆర్డిఓ వెంకటేష్, ఎం పి డి ఓ రాజు, రెవెన్యూ అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## గేదెలకు,ఆవులకు, పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించుకోవాలి



- **జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ రోహిత్ రెడ్డి వెల్లడి**

**మోర్తాడు, ఏప్రిల్ 17(మనం న్యూస్):** బాల్కొండ నియోజకవర్గం లోని మోర్తాడ్ మండలంలో గల దొనకల్ గ్రామంలో గురువారం రోజున మోర్తాడ్ మండల పశుసంవర్ధక శాఖ అధికారుల ఆధ్వర్యంలో పశువులకు, గేదెలకు, ఆవులకు, ఇతరత్రా పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. ఈ గాలికుంటు వ్యాధి టీకాలు వేస్తున్న కార్యక్రమానికి జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ రోహిత్ రెడ్డి ఆకస్మికంగా విచ్చేసి సందర్శించి పరిశీలించారు. జిల్లా సమాంతర శాఖ అధికారి డాక్టర్ రోహిత్ రెడ్డి పశువులను సంరక్షించే రైతులకు ఉద్దేశించి, గాలికుంటు నివారణ వ్యాధిపట్ల తగు సూచనలు సలహాలు, అనుమానాలను నివృత్తి చేశారు. పశువులలో గాలికుంటు వ్యాధి బారిన పశువులు గురికావడంతో పశువుల నోటిలో నుండి పుండ్లు తో చొంగ జారుతూ కార డం, పశువుల కాళ్ళ డొక్కలలో పగుళ్లు ఏర్పడి నడవలేకపోవడం, ఆవులకు, గేదెలకు పాల ఉత్పత్తి తగ్గిపోవడం, చూడి పశువుల్లో అబార్షన్లు అవడం అంటే లక్షణాలు ఏర్పడతాయని జిల్లా అధికారి రోహిత్ రైతులకు వివరించారు. కాగా పాడి రైతులు ముందు జాగ్రత్త చర్యలలో భాగంగా ఆవులకు, గేదెలకు, పాడి రైతులు ముందు జాగ్రత్త చర్యలలో భాగంగా గాలికుంటు వ్యాధి టీకాలు తప్పనిసరిగా తమ పశువులకు ఇప్పించాలని రైతులకు వివరించారు. గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమంలో, పాడి పశువుల సంరక్షణ రైతులు టి అనిల్, ఏలేటి రాజేశ్వర్, టి. అశోక్, బి. అనిల్, మోర్తాడ్ మండల పశు వైద్య అధికారి గౌతమ్ రాజ్, పశు వైద్య సిబ్బంది ధైసం, వెటర్నరీ అసిస్టెంట్ జ్యోతి, పాలెం ప్రభాకర్, జమాల్, పాల్గొన్నారు.

# జీజీహెచ్ ను సందర్శించిన డీ.ఎం.ఈ

- **ఆసుపత్రిని క్షేత్రస్థాయిలో సందర్శించాలని ఆదేశించిన వైద్యారోగ్య శాఖ మంత్రి, ప్రభుత్వ సలహాదారు**

**నిజామాబాద్, ఏప్రిల్ 17(మనం ప్రతినిధి):** నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని డీ.ఎం.ఈ ప్రొఫెసర్ డాక్టర్ నరేంద్ర కుమార్ నేతృత్వంలోని ఉన్నతాధికారుల బృందం గురువారం సందర్శించింది. డీఎంఈతో పాటు రాష్ట్ర ఎంఎస్ఐడీసీ చీఫ్ ఇంజినీర్ దేవేందర్ ఇతర అధికారులు ఆసుపత్రికి చేరుకుని నిర్వహణ తీరుతెన్నులను నిశితంగా పరిశీలించారు. ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న సదుపాయాలను, రోగులకు అందిస్తున్న వైద్య సేవలను పరిశీలించి, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస్, ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శివకుమార్



లను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో చేపట్టాల్సిన మరమ్మతు పనుల గురించి క్షేత్ర పర్యటనలో ఉన్న కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు తో గూగుల్ మీట్ ద్వారా సంప్రదించి చర్చించారు. నిజామాబాద్ జీజీహెచ్ పనితీరుపై రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీలు హైదరాబాద్ లో ఉన్నత స్థాయి సమీక్ష జరిపిన సందర్భంగా వారి ఆదేశాల మేరకు డీ.ఎం.ఈ నేతృత్వంలోని బృందం జీజీహెచ్ ను సందర్శించిందని అధికారులు వెల్లడించారు.సాధారణ ప్రసవాల సంఖ్య తగ్గిపోవడం, మెడికల్ కళాశాలకు అనుబంధంగా కొనసాగుతూ ఆయా విభాగాలకు ప్రత్యేక వైద్య నిపుణులు ఉన్నప్పటికీ పలు అత్యవసర కేసులను హైదరాబాద్ లోని నిమ్స్, ఉస్మానియా, గాంధీ ఆసుపత్రులకు పంపిస్తుండడం వంటి లోటుపాట్లను ఉన్నత స్థాయి సమీక్ష సందర్భంగా ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ డీ.ఎం.ఈ ఇతర అధికారుల దృష్టికి తెచ్చారు. ఆసుపత్రిలో వైద్య సేవలను మరింతగా మెరుగుపర్చేందుకు, అత్యవసరంగా మరమ్మతు పనులు చేపట్టాల్సిన ఆవశ్యకత గురించి ప్రభుత్వ సలహాదారు సమీక్షలో ప్రస్తావిస్తూ ప్రత్యేక చొరవ చూపారు. మరమ్మతు పనుల కోసం మంజూరైన నిధులు, వాటిని వెచ్చిస్తూ చేపట్టిన పనుల పురోగతి, పెండింగ్ పనుల గురించి కూడా వివరాలు సేకరించారు. ఇంకనూ ఆయా విభాగాలలో ఆధునికీకరణ పనులు చేపట్టాల్సి ఉన్న వాటి గురించి, ఆసుపత్రి నిర్వహణను మరింతగా మెరుగుపర్చేందుకు చేపట్టాల్సిన చర్యల గురించి కలెక్టర్ తో చర్చించారు.

## తాగునీటి ఎద్దడి లేకుండా చూడాలి



**భీంగల్, ఏప్రిల్ 17 (మనం న్యూస్):** భీమ్ గల్ మండలం మెండోరా గ్రామంలోని లాక్య నాయక్ తండా,బాబానగర్ గ్రామంలోని తాళ్లకుంట తండా,పురాణిపేట గ్రామంలోని అన్నపూర్ణ కాలనీ లను త్రాగునీటి సమస్యలపై సందర్శించడం జరిగింది..త్రాగునీటి ఎద్దడి నివారణకు గ్రామంలో అవసరమైన పనులు చేపట్టుటకు వెంటనే చర్యలు తీసుకోవాలని పిఎస్ లను ఆదేశించడం జరిగింది..ఈ హాబిటేషన్ లలో కావలసిన త్రాగునీటి ఏర్పాట్ల పనుల కొరకు జిల్లా కలెక్టర్ కి నివేదిక పంపడం జరిగింది. ఈ కార్యక్రమంలోఎంపిడిఓ సంతోష్ కుమార్ ఏఈ ఆర్ బ్ల్యూఎస్అమూల్య, పిఎస్ లు మిషన్ భగీరథ సహాయకులు పాల్గొన్నారు.

# బీఏస్ఏన్ఏల్ సలహా సంఘం సమావేశానికి హాజరైన ఎంపీ

**వరంగల్, ఏప్రిల్ 17 (మనం బ్యూరో):** బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ (బీఎస్ఎన్ఎల్) నల్లగొండ బిజినెస్ ఏరియా సమావేశానికి ముఖ్య అతిథిగా




హాజరయ్యారు.ఎంపీ రవిచంద్ర నల్లగొండ పానగల్ రోడ్డులో ఉన్న బీఎస్ఎన్ఎల్ ప్రిన్సిపల్ జనరల్ మేనేజర్ కార్యాలయంలో గురువారం మధ్యాహ్నం జరిగిన టెలికాం సలహా సంఘం సమావేశానికి హాజరై సంస్థ పురోభివృద్ధికి పలు సూచనలు చేశారు,సలహాలిచ్చారు.ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర మాట్లాడుతూ,బీఎస్ఎన్ఎల్ వినియోగదారులకు విశేష సేవలందిస్తున్నదన్నారు. అయితే,ఈ రంగంలో ఎప్పటికప్పుడు చోటు చేసుకుంటున్న మార్పులను నిశితంగా గమనిస్తూ, పరిశోధనలకు ప్రాధాన్యతనిస్తూ పోటీ ప్రపంచాన్ని తట్టుకుని ముమ్మందుకు సాగాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.మారుమూల ఏజెన్సీ,కొండ ప్రాంతాలకు వారికి కూడా సేవలను విస్తరించాల్సి ఉందని, మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యతనివ్వాలని ఎంపీ రవిచంద్ర సూచించారు. వినియోగదారులకు సత్వరమే ఎటువంటి అంతరాయం లేని మెరుగైన సేవలందించేందుకు అధికారులు,ఉద్యోగులు,క్షేత్ర స్థాయి సిబ్బంది మరింత కృషి చేయాల్సిందిగా ఎంపీ వద్దిరాజు సలహానిచ్చారు.ఈ సమావేశానికి హాజరయ్యేందుకు విచ్చేసిన ఎంపీ రవిచంద్రకు బీఎస్ఎన్ఎల్ ప్రిన్సిపల్ జనరల్ మేనేజర్ పాశ్యం వెంకటేశ్వర్లు, డిప్యూటీ జనరల్ మేనేజర్ గురువయ్య, అధికారులు రవి ప్రసాద్, మురళీ కుమార్ తదితరులు పుష్పగుచ్ఛమిచ్చి హృదయపూర్వక స్వాగతం పలికారు.ఈ సమావేశం అనంతరం అధికారులు ఎంపీ వద్దిరాజుకు మొక్కను అందజేసి శాలువాతో సత్కరించారు, జ్ఞాపికను బహుకరించారు.

# భూ సమస్యల పూర్తి పరిష్కారమే లక్ష్యంగా భూ భారతి చట్టం

- **పెండింగ్ లో ఉన్నసాదా బైనమా దరఖాస్తులకు మోక్షం**
- **భూమికి భూదార్ సంఖ్య కేటాయింపునకు ప్రణాళిక**
- **భూ భారతి చట్టంలో రెండంచెల అప్పీల్ వ్యవస్థ ఏర్పాటు**
- **భూ భారతి చట్టం అవగాహన కార్యక్రమము లో జిల్లా కలెక్టర్ దివాకర**

**తాడ్వాయి, ఏప్రిల్17(మనం ప్రతినిధి):** భూ సమస్యల పూర్తి పరిష్కారమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం నూతన ఆర్వోఆర్ భూ భారతి చట్టం రూపకల్పన చేసిందని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. గురువారం తాడ్వాయి మండలం కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన భూభారతి చట్టం అవగాహన కార్యక్రమము లో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. పాల్గొన్నారు.భూ భారతి చట్టంలోని వివిధ అంశాలను కలెక్టర్ రైతులకు, ప్రజలకు ఒక్కొక్క సెక్షన్, అంశం వారీగా ద్వారా వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూ సమస్యలు పరిష్కరించడమే లక్ష్యంగా ప్రభుత్వం



రూపొందించిన భూ భారతి (రికార్డు ఆఫ్ రైట్స్ ఇన్ ల్యాండ్) చట్టం 2025 అమల్లోకి వచ్చిందని అన్నారు. భూ భారతితో ఏళ్ల తరబడి పెండింగ్ లో ఉన్న భూసమస్యలు పరిష్కారం కానున్నాయని అన్నారు.ఈ చట్టంపై రైతులకు అవగాహన కల్పించేందుకు జిల్లాలో ఏప్రిల్ 17 నుంచి ప్రతి మండల కేంద్రంలో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని అన్నారు. భూ భారతి చట్టం ప్రకారం ఏ సమస్యను ఏ అధికారి... ఎన్ని రోజులలో పరిష్కరించాలి.... అది పరిష్కారం కాకుంటే ఎవరికి అప్పీల్ చేయాలనే దానిపై ప్రభుత్వం స్పష్టమైన మార్గదర్శకాలు విడుదల చేసిందని తెలిపారు. సీసీఎల్ఏ కు వెళ్లే అవసరం లేకుండా జిల్లా స్థాయిలోనే భూ సమస్యలను పరిష్కరించుకునేందుకు రెవెన్యూ డివిజన్ అధికారికి, కలెక్టర్ కు అధికారాలు కల్పించారని తెలిపారు. భూ సమస్యలు పరిష్కరిస్తూ అధికారులు జారీ చేసిన ఉత్తర్వులపై అభ్యంతరాలు ఉంటే భూ భారతి చట్టం ప్రకారం అప్పీల్ చేసుకునే అవకాశం కూడా ఉందని తెలిపారు. రెవెన్యూ డివిజన్ అధికారి నిర్ణయం సరైంది కాదని భావిస్తే కలెక్టర్ వద్ద, కలెక్టర్ నిర్ణయంపై అభ్యంతరం ఉంటే భూమి ట్రిబ్యునల్ వద్ద అపీల్ చేసుకోవచ్చని అన్నారు. గతంలో ధరణి వ్యవస్థ ఉన్నప్పుడు ఏదైనా అభ్యంతరాలు ఉంటే సివిల్ కోర్టుకు మాత్రమే వెళ్లాల్సి ఉండేదని, నేడు ఆ అవసరం లేకుండా అప్పీల్ వ్యవస్థకు అవకాశం కల్పించిందని అన్నారు. గతంలో తహసిల్దార్ స్థాయిలో పరిష్కారం అయ్యే చిన్న సమస్యలు కూడా కలెక్టర్ దగ్గరికి వచ్చేవని అన్నారు. వేల సంఖ్యలో దరఖాస్తులు ఉండడంవల్ల పరిష్కరించడంలో జాప్యం జరిగేదని తెలిపారు. భూభారతి ద్వారా కిందిస్థాయి అధికారులకు కూడా బాధ్యతలు అప్పగించారని, దీనివల్ల చిన్న సమస్యలు మండల స్థాయిలోనే త్వరితగతిన పరిష్కారం అవుతాయని తెలిపారు. ప్రతి గ్రామంలో రెవెన్యూ రికార్డులు తయారు చేసి, ప్రతి సంవత్సరం గ్రామాలలో రికార్డు డిస్ ప్లే చేయడం జరుగుతుందని అన్నారు. రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రతి గ్రామంలో గ్రామ పరిపాలన అధికారులను నియమించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. మనిషికి ఆధార్ కార్డు లాగా భూమికి భూదార్ సంఖ్య కేటాయింపు ప్రణాళిక చేస్తుందని, దీని ద్వారా భూ ఆక్రమణలకు చెక్ పెట్టవచ్చని అన్నారు. ప్రస్తుతం ధరణి లో ఉన్న భూ రికార్డులు భూ భారతి చట్టంలో కొనసాగుతాయని తెలిపారు. భూ హక్కుల రికార్డుల్లో తప్పుల సవరణకు అర్హులైన వారు జిల్లాలో నూతన చట్టం అమల్లోకి వచ్చిన ఏడాదిలోగా దరఖాస్తు చేసుకోవాలని, ఆ దరఖాస్తులను పరిశీలించి రెవెన్యూ డివిజన్ అధికారి, జిల్లా కలెక్టర్ ఒక నిర్ణయం తీసుకుంటారని అన్నారు. దరఖాస్తుదారునికి ఏమైనా అభ్యంతరాలు ఉంటే కలెక్టర్, భూమి ట్రిబ్యూనల్ లో అప్పీల్ చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు. భూ భారతి పోర్టల్ లో ఎకరం భూమి మ్యూటేషన్ దరఖాస్తు తో పాటు వారసత్వ ఒప్పంద పత్రం లేదా వీలునామా కాపీ, నిర్దేశించిన తేదీ నుంచి భూమి సర్వే పటం జత చేయాలని, ఈ దరఖాస్తుల పై తహసిల్దార్ 30 రోజుల్లోగా విచారణ చేపట్టి నిర్ణయం తీసుకుంటారని అన్నారు.కొనుగోలు, దానం, తనఖా, బదిలీ, భాగం పంపకాల ద్వారా భూమిపై హక్కులు సంక్రమిస్తే తహసిల్దార్ రిజిస్ట్రేషన్ చేసి హక్కుల రికార్డులు మార్పులు చేసి పట్టాదార్ పాస్ పుస్తకం జారీ చేస్తారని తెలిపారు. భూ భారతి చట్టం పై ఏమైనా సందేహాలు ఉంటే తీర్చడానికి అధికారులు ఎప్పుడూ సిద్ధంగా ఉంటారని అన్నారు. దరఖాస్తుదారులకు అవసరమైన ఉచిత న్యాయ సలహాను ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఇంచార్జీ సురేష్, , ఎంపిడిఓ సుమన వాణి, వివిధ వర్గాల ప్రజలు, రైతులు, పాల్గొన్నారు.

## సింగిల్ విండో సహకార బ్యాంకు ప్రారంభోత్సవం చేసిన కలెక్టర్



**ఆత్మకూర్(ఎం), ఏప్రిల్ 17 (మనం న్యూస్):** ఆత్మకూర్ ఎం మండల కేంద్రంలో మెయిన్ రోడ్డు దగ్గర సింగిల్ విండో సహకార బ్యాంకును గురువారం నాడు జిల్లా కలెక్టర్ హనుమంతరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తీసుకున్న రుణాలు సకాలంలో కట్టాలని రైతులను సూచించారు బ్యాంకుని అభివృద్ధి దశలో తీసుకురావడానికి రైతులే ప్రధాన కారణమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్పు, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి, డిసిసిబి మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్రెడ్డి, జాయింట్ కలెక్టర్ వీరారెడ్డి, ఆర్డిఓ కృష్ణారెడ్డి, ఎమ్మార్వో లావణ్య, ఎండిఓ రాములు నాయక్, సింగిల్ విండో చైర్మన్ జిల్లాల శేఖర్ రెడ్డి, డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.



## అభిషేక్ శర్మ, నితీశ్ కుమార్‌కు
# జాక్ పాట్..?

టీమిండియా విధ్వంసకర ఓపెనర్ అభిషేక్ శర్మ జాక్ పాట్ కొట్టనున్నాడని తెలుస్తుంది. త్వరలో బీసీసీఐ ప్రకటించబోయే సెంట్రల్ కాంట్రాక్ట్ జాబితాలో చోటు దక్కించుకోనున్నాడని సమాచారం. అభిషేక్తో పాటు టీమిండియా యువ ఆటగాళ్లు నితీశ్ కుమార్ రెడ్డి, హర్షిత్ రాణా, మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి కూడా బీసీసీఐ సెంట్రల్ కాంట్రాక్ట్ దక్కించుకోనున్నారని తెలుస్తుంది. పై నలుగురికి బీసీసీఐ సెంట్రల్ కాంట్రాక్ట్లో గ్రేడ్-సి హోదా దక్కవచ్చు. ఈ నలుగురికి గ్రేడ్-సి దక్కితే అనేక వెసలుబాటులతో పాటు ఏడాదికి రూ. కోటి వార్షిక వేతనం లభిస్తుంది. బీసీసీఐ స్టాండర్డ్ పాలసీ ప్రకారం.. ఓ ఆటగాడు నిర్దిష్ట వ్యవధిలో (కాంట్రాక్ట్ ప్రకటించే ముందు ఏడాదిలో అక్టోబర్ నుండి సెప్టెంబర్ వరకు) కనీసం మూడు టెస్టులు లేదా ఎనిమిది వన్డేలు లేదా పది టీ20లు ఆడి ఉంటే సెంట్రల్ కాంట్రాక్ట్ గ్రేడ్-సిలో చేర్చబడతారు. అభిషేక్ నిర్దిష్ట వ్యవధిలో టీమిండియా తరఫున 12 టీ20లు ఆడాడు. మొత్తంగా అతను భారత్ తరఫున 17 టీ20లు ఆడాడు.

నితీశ్ విషయానికొస్తే.. 21 ఏళ్ల ఈ ఆంధ్ర ఆల్ రౌండర్ భారత్ తరఫున ఐదు టెస్టులు, నాలుగు టీ20లు ఆడాడు. నిర్దిష్ట వ్యవధిలోనే నితీశ్ ఈ మ్యాచ్ లను ఆడాడు. నితీశ్ గతేడాది చివర్లో జరిగిన బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో ఐదు టెస్ట్ ల్లో పాల్గొన్నాడు. ఆ సిరీస్ లో సత్తా చాటడంతోనే నితీశ్ రాత్రికిరాత్రి హీరో అయిపోయాడు. హర్షిత్ రాణా విషయానికొస్తే.. ఇతడు సెంట్రల్ కాంట్రాక్ట్ దక్కించుకునేందుకు ఆడాల్సిన మ్యాచ్ లను ఆడనప్పటికీ, బీసీసీఐ ఇతని విషయంలో ఉదారంగా వ్యవహరించే అవకాశం ఉందని తెలుస్తుంది. రాణా టీమిండియా తరఫున కేవలం రెండు టెస్టులు, ఐదు వన్డేలు, ఓ టీ20 మాత్రమే ఆడాడు. రాణా.. మూడు ఫార్మాట్లలో దేనిలోనూ విడిగా ప్రమాణాలను నెరవేర్చలేదు. కానీ అతనికి బీసీసీఐ సెంట్రల్ కాంట్రాక్ట్ దక్కే అవకాశం ఉందని ప్రచారం జరుగుతుంది. వరుణ్ చక్రవర్తి విషయానికొస్తే.. ఇతడు భారత్ తరఫున నాలుగు వన్డేలు, 18 టీ20లు ఆడి బీసీసీఐ కాంట్రాక్ట్ పొందేందుకు అర్హుడిగా ఉన్నాడు.

పై నలుగురితో సహా బీసీసీఐ సెంట్రల్ కాంట్రాక్ట్ దక్కించుకునే వారిలో మరో పెద్ద పేరు ఉండనుంది. ఇటీవల ముగిసిన ఛాంపియన్స్ ట్రోఫీలో రఫ్ఫాడించిన శ్రేయస్ అయ్యర్ బీసీసీఐ సెంట్రల్ కాంట్రాక్ట్ జాబితాలోకి తిరిగి వచ్చే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి. శ్రేయస్కు ఏ-గ్రేడ్ దక్కే అవకాశం ఉంది. మరో రెండు రోజుల్లో బీసీసీఐ సెంట్రల్ కాంట్రాక్ట్ ఆటగాళ్ల జాబితాలను ప్రకటించవచ్చు.

**ప్రస్తుతం బీసీసీఐ కాంట్రాక్ట్ లు కలిగిన ఆటగాళ్లు..**

గ్రేడ్-ఏ ప్లస్: రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, జస్ప్రీత్ బుమ్రా, రవీంద్ర జడేజా.

గ్రేడ్-ఏ: అశ్విన్, మొహమ్మద్ షమీ, మహ్మద్ సిరాజ్, కేఎల్ రాహుల్, శుభ్ మన్ గిల్, హార్దిక్ పాండ్యా.

గ్రేడ్-బి: సూర్య కుమార్ యాదవ్, రిషబ్ పంత్, కుల్దీప్ యాదవ్, అక్షర్ పటేల్, యశస్వి జైస్వాల్.

గ్రేడ్-సి: రింకూ సింగ్, తిలక్ వర్మ, రుతురాజ్ గైక్వాడ్, శార్దూల్ ఠాకూర్, శివమ్ దూబే, రవి బిష్ణోయ్, జితేష్ శర్మ, వాషింగ్టన్ సుందర్, ముఖేష్ కుమార్, సంజు శాంసన్, అర్ష్దీప్ సింగ్, కేఎస్ భరత్, ప్రసిద్ధ్ కృష్ణ, అవేష్ ఖాన్, రజత్ పాటీదార్.


అభిషేక్ శర్మ

## 'ఉమ్ము' గేమ్ ఛేంజరా? నేనైతే వాడను

రాజస్థాన్ పై 'సూపర్' విక్టరీ సాధించడంలో ఢిల్లీ పేసర్ మిచెల్ స్టార్క్ కీలక పాత్ర పోషించాడు. తొలుత నాలుగు ఓవర్ల కోటాలో వికెట్ తీసి 36 పరుగులు ఇచ్చాడు. ఆఖరి ఓవర్ లో రాజస్థాన్ విజయానికి కేవలం 9 పరుగులే అవసరం. స్టార్క్ అద్భుతంగా బంతులేసి ఒక్క బౌండరీ ఇవ్వలేదు. ఈ ఓవర్ లో 8 పరుగులే రావడంతో మ్యాచ్ 'సూపర్' ఓవర్ కు చేరింది. అక్కడా సత్తా చాటిన స్టార్క్ 10 పరుగులే ఇచ్చాడు. దీంతో ఢిల్లీ నాలుగు బంతుల్లోనే విజయం సాధించింది. ఈ క్రమంలో 'ఉమ్ము' కీలక పాత్ర పోషించిందనే వాదనను మిచెల్ స్టార్క్ కొట్టిపడేశాడు. తాను అసలు సెలీవాను (లాలాజలం) వాడేది ఉండదని.. చెమటను ఎక్కువగా బంతికి పూసేందుకు ప్రయత్నిస్తానని వెల్లడించాడు. కరోనా కారణంగా ఐదేళ్ల కిందట బీసీసీఐ ఐపీఎల్ లో నిషేధం విధించింది. ఇప్పుడు మళ్లీ ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే.

''నేను ఉమ్మి వాడను. దీనివల్ల ఏదో ప్రయోజనం ఉంటుందని అనుకోవడం లేదు. అసలు ఉమ్మికి, చెమటకు పెద్ద తేడా ఏముండదు. అది ఎర్ర బంతిపై ప్రభావం చూపిస్తుందేమో కానీ.. తెల్ల బంతిపై కాదు. కీలకమైన మ్యాచ్ లో విజయం సాధించడం ఆనందంగా ఉంది. పక్కా ప్రణాళికతోనే బరిలోకి దిగా. నేను ఎలా అమలుచేయాలని అనుకుంటానో అదే చేస్తా. ఇప్పటివరకు నేను ఏం చేశాననేది అందరికీ తెలుసు. సూపర్ ఓవర్ కు వెళ్లడం భలేగా ఉంది. అయితే, నో బాల్ వేసినా వెంటనే పుంజుకొన్నాం. రనౌట్ల రూపంలో రెండు వికెట్లు దక్కాయి. మా బ్యాటర్లు అలవోకగా బాదేశారు'' అని స్టార్క్ తెలిపాడు.








## సొంతగడ్డపై సత్తాచాటిన ముంబయి

ఐపీఎల్ 18లో సన్స్ రైజర్స్ హైదరాబాద్ ఐదో ఓటమి చవిచూసింది. వాంఖడే వేదికగా జరిగిన మ్యాచ్ లో ఎస్ఆర్హెచ్ పై ముంబయి ఇండియన్స్ 4 వికెట్ల తేడాతో నెగ్గింది. తొలుత హైదరాబాద్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 162 పరుగులు చేసింది. అభిషేక్ శర్మ (40), క్లాసెన్ (37) రాణించారు. అనంతరం బ్యాటింగ్ కు దిగిన ముంబయి 18.1 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. ఆ జట్టులో ర్యాన్ రికెల్టన్ (31), విల్ జాక్స్ (36), రోహిత్ శర్మ (26), సుర్యకుమార్ యాదవ్ (26), హార్దిక్ పాండ్య (21) రాణించారు. ఎస్ఆర్హెచ్ బౌలర్లలో కమిన్స్ 2, ఎషాన్ మలింగ 2, హర్షల్ పటేల్ ఒక వికెట్ తీశారు. ముంబయికి ఇది వరుసగా రెండో విజయం.



## డబ్బులు అవసరం అంటే డైరెక్ట్‌గా అడుగుతా

టాలీవుడ్ నటి, మోహన్ బాబు కూతురు మంచు లక్ష్మీ సోషల్ మీడియా ఖాతా హ్యాకింగ్ గురైంది. ఆమె ఇన్ స్టాగ్రామ్ స్టోరీస్ లో పోస్ట్ వాటిని ఎవరూ నమ్మవద్దని అభిమానులను, సన్నిహితులను కోరింది. తనకు డబ్బులు అవసరమైతే డైరెక్ట్ గా అడుగుతానని తెలిపింది. సోషల్ మీడియాలో ఎవరినీ నేను డబ్బులు అడగనని ట్వీట్ చేసింది. ఇలాంటి వాటి పట్ల దయచేసి అందరూ జాగ్రత్తగా ఉండాలని కోరింది. ఈ విషయాన్ని ట్విటర్ ద్వారా వెల్లడించింది. కాగా.. మంచు లక్ష్మీ ఇన్ స్టాగ్రామ్ స్టోరీస్ లో బిట్కాయిన్స్, క్రిప్టోకరెన్సీకి సంబంధించిన పోస్టులు ప్రత్యక్షమయ్యాయి. దీంతో అప్రమత్తమైన మంచు లక్ష్మీ వెంటనే ట్విటర్ ద్వారా అభిమానులను, సన్నిహితులను అలర్ట్ చేస్తూ ట్వీట్ చేసింది. చివరికీ నా మొబైల్ నంబర్ కూడా హ్యాకర్స్ గుర్తించారని ట్విటర్ ద్వారా వెల్లడించింది. ఆఫ్రికా దేశం నైజీరియాకు చెందిన సైబర్ కేటుగాళ్లు ఈ హ్యాకింగ్ కు పాల్పడినట్లు తెలుస్తోంది.కాగా.. మంచు లక్ష్మీ ఇటీవలే హైదరాబాద్ లో గ్రాండ్ ఫ్యాషన్ షో నిర్వహించింది. టీచ్ ఫర్ ఛేంజ్ పేరిట నిర్వహించిన ఈ ఈవెంట్ లో పలువురు టాలీవుడ్ సినీతారలు హాజరైన సందడి చేశారు. ఆమె తమ్ముడు మంచు మనోజ్ సైతం ఈవెంట్ కు సర్ ప్రైజ్ ఇచ్చారు. దీనికి సంబంధించిన వీడియో నెట్టింట వైరలైన సంగతి తెలిసిందే. ఇక సినిమాల విషయానికొస్తే మంచు లక్ష్మీ చివరిసారిగా మలయాళ యాక్షన్ థ్రిల్లర్ మాన్ స్టర్ లో కనిపించింది. ఇందులో మోహన్ లాల్, హనీ రోజ్, జానీ ఆంటోనీ, జగపతి బాబు కూడా అతిథి పాత్రలో కనిపించారు. ప్రస్తుతం ఆమె మెడికల్ సైకలాజికల్ థ్రిల్లర్ దక్ష - ది డెడ్లీ కాన్సిరసీలో కనిపించనుంది. వంశీ కృష్ణ మళ్ల దర్శకత్వం వహిస్తోన్న ఈ చిత్రంలో సముద్రఖని, విశ్వంత్, చిత్ర శుక్లా, మహేశ్, వీరేన్ తంబిదొరై కూడా నటించారు.



## స్పిరిట్ పూర్తి చేశాకే?

ప్రభాస్ కథానాయకుడిగా నటిస్తున్న రెండు సినిమాలు ప్రస్తుతం చిత్రీకరణ దశలో ఉన్నాయి. ఒకటి 'ది రాజాసాబ్' కాగా, మరొకటి హను రాఘవపూడి దర్శకత్వంలో రూపొందుతున్న సినిమా. మరో సినిమా 'స్పిరిట్'తోపాటు, ప్రశాంత్ వర్మ దర్శకత్వంలో రూపొందనున్న సినిమా కూడా ప్రారంభానికి సిద్ధం అవుతున్నాయి. ఆయా సినిమాల చిత్రీకరణలు, నిర్మాణానంతర పనుల్లో ఆలస్యం కారణంగా... కథానాయకులు, దర్శకుల ప్రాధాన్యాలు మారుతుంటాయి. ఈ క్రమంలో అనూహ్యంగా కొత్త ప్రాజెక్టులు తెరపైకొస్తుంటాయి. అలా టాలీవుడ్ లో ప్రస్తుతం పలు కలయికలు ప్రచారంలో ఉన్నాయి. 'స్పిరిట్' ఆలస్యం అవుతుండడంతో కథానాయకుడు ప్రభాస్ కి సంబంధించి, దర్శకుడు సందీప్ రెడ్డి వంగా చేయనున్న సినిమాల గురించి పలు ఊహాగానాలు ప్రచారంలోకి వస్తున్నాయి. 'స్పిరిట్' స్థానంలో వీళ్లిద్దరూ వేరే ప్రాజెక్టుల్ని పట్టాలెక్కిస్తారనేది వాటి సారాంశం. అయితే ప్రభాస్, సందీప్ రెడ్డి వంగా ఇద్దరూ కూడా 'స్పిరిట్' పూర్తి చేశాకే ఇతర ప్రాజెక్టులపైన దృష్టిపెట్టనున్నట్టు తెలిసింది. ఇటీవలే ఈ సినిమా కోసం లొకేషన్ల ఎంపికపై కసరత్తులు కూడా పూర్తయ్యాయి. త్వరలోనే ఈ సినిమా పట్టాలెక్కనుందని తెలిసింది. ఇందులో ప్రభాస్ పోలీస్ అధికారిగా నటించనున్నారు.



## అలా చెప్పడం నాకు నచ్చదు
# తమన్నా

'ఓదెల2'లో శివ శక్తిగా నటించి అందరి ప్రశంసలు అందుకుంటున్నారు నటి తమన్నా. అశోక్ తేజ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా నేడు ప్రేక్షకుల ముందుకువచ్చింది. ఈసందర్భంగా ఓ ఆంగ్ల మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో తమన్నా మాట్లాడుతూ 'మిల్కీ బ్యూటీ' ట్యాగ్ పై మరోసారి స్పందించారు. ''నేను ఎప్పుడూ ఒకేతరహా పాత్రలకు పరిమితం కావాలని అనుకోవడం లేదు. అందంగా ఉన్నాను కాబట్టి నాకు అవకాశాలు వస్తున్నాయి అని చెప్పడం నాకు నచ్చదు. అలా చెబితే వింతగా ఉంటుంది. మేము సినీ రంగంలో ఉంటున్నాం. ఈ పరిశ్రమలో ఉన్నవాళ్లకు అందం మీద శ్రద్ధ ఉండాలి.. కానీ, కథను ఎంచుకునేటప్పుడు పాత్ర గ్లామరస్ గా ఉందా, లేదా అనేదానితో పాటు ఎన్నో విషయాలు చూసి ఎంపిక చేసుకుంటాం. 'మిల్కీ బ్యూటీ' అనే ట్యాగ్ నాకు అభిమానులు ఇచ్చారు. క్రమంగా అది వాడుకలోకి వచ్చింది. మీడియా దాన్ని మరింత ప్రచారం చేసింది. ఈ ట్యాగ్ నా సినిమాల ఎంపికలపై ప్రభావం చూపలేదు'' అని చెప్పారు. ఇటీవల కూడా తమన్నా దీనిపై మాట్లాడిన విషయం తెలిసిందే. అలా పిలవడం వల్ల తనకేం ఇబ్బందిగా లేదని.. అయితే తన అందం వల్ల కాకుండా పాత్రలతో నటనా సామర్థ్యాన్ని, వైవిధ్యాన్ని చూపించడం తన లక్ష్యమని చెప్పారు. తన పనితనాన్ని చూడాలని కోరారు.



## క్షమాపణలు చెప్పిన నజ్రియా

గతేడాది చివర్లో 'సూక్ష్మ దర్శిని'తో ప్రేక్షకులను పలకరించారు నటి నజ్రియా. దీని షూటింగ్ పూర్తయిన నాటినుంచి ఆమె సోషల్ మీడియాకు పూర్తిగా దూరంగా ఉన్నారు. దీంతో రకరకాల కామెంట్స్ మొదలయ్యాయి. తాజాగా నజ్రియా ఒక ఎమోషనల్ నోట్ విడుదల చేశారు. తాను మానసికంగా ఇబ్బందులు పడుతున్నట్లు, త్వరలోనే కోలుకుంటానని చెప్పారు. తనను సంప్రదించాలనుకున్న వారికి అందుబాటులో లేనందుకు క్షమించమని కోరుతూ నోట్ విడుదల చేశారు. ''నేను కొంతకాలంగా అందరికీ దూరంగా ఉంటున్నాను. కొన్ని వ్యక్తిగత కారణాల వల్ల సోషల్ మీడియాలో యాక్టివ్ గా లేను. నా 30వ పుట్టినరోజు, నూతన సంవత్సర వేడుకలు, నా చిత్రం సక్సెస్ మీట్ లు.. ఇలా దేనికీ నేను హాజరుకాలేదు. ఎన్నో ముఖ్యమైన క్షణాలను మిస్ అయ్యాను. నా గురించి వివరాలు తెలుసుకోవడం కోసం ప్రయత్నించిన అందరికీ ధన్యవాదాలు. వాళ్ల ఫోన్ లకు నేను సమాధానం ఇవ్వలేదు. నాకు వారి సినిమాల్లో పాత్రలు ఇవ్వడం కోసం ఎంతోమంది ఫోన్ లు చేశారు. వారి ఫోన్లు నేను తీయలేదు. ఈ విషయంలో అందరినీ క్షమించమని కోరుతున్నాను. ఇది నాకు చాలా కఠినమైన సమయం. నేను త్వరలోనే కోలుకుని మీ ముందుకువస్తాను'' అని చెప్పారు. తాజాగా తాను ఉత్తమ నటిగా కేరళ రాష్ట్ర చలనచిత్ర అవార్డును అందుకున్నట్లు చెప్పారు. ఇక ఈ పోస్ట్ ను సమంత లైక్ చేశారు. రాజా రాణి సినిమాతో తెలుగు ప్రేక్షకులకు దగ్గరయ్యారు నజ్రియా. తర్వాత ఫహద్ ఫాజిల్ ను ప్రేమించి పెళ్లి చేసుకున్నారు. కొన్ని రోజులుగా నజ్రియా అందరికీ దూరంగా ఉండడంతో వీరిద్దరూ విడిపోతున్నట్లు వార్తలు వచ్చాయి. అయితే తాజాగా ఆమె పోస్ట్ పై నజ్రియా నజీం ఫహద్ అని రాయడంతో వీటికి చెక్ పడింది.

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Sree Seshasai Enterprises Plot No: 98/1, CIE Phase II, Gandhinagar, Quthabullapur Mandal, Medchal-Malkajgiri, Hyderabad-500037.Telangana state and Published From : Samrat Complex, Block A , Flat No : 8A, Saifabad, OPP : A G Office, Beside: Aranya Bhavan, Hyderabad, Pin : 500004, Telangana State, EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.TELTEL/2016/72952.